అందరికీ ఉచితం! యువమిత్ర
.....పిల్లల్ మరియు పత్రిక.....
బాపు బొమ్మలతో, ఎజర్ యార్డన్ ముఖచిత్రంతో ప్రచురితమవుతున్న, పిల్లలు చదువుకోదగిన, ఆసక్తికరమైన సమాచారం. ఎన్నో సరికొత్త లక్ష్యాలతో మొదలయ్యే యువమిత్ర పత్రిక. వీటన్నీ పిల్లలకోసం మీ అడ్రసులో తీసుకోండి. అందాలమీద అందరికీ ఉచితం. మీ అడ్రసుతో 25 పైసలకవరు పంపండి.
గాంధీనగరం : : విజయవాడ-3

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★ Regd No H/VJ 47

విశాలాంధ్ర

సంపుటి 27 సంచిక 215 | విజయవాడ 11—12—1977 ఆదివారం | 8 పేజీలు 35 పైసలు

క్రిష్టమస్ ధర తగ్గింపులు
సరికొత్త డెరిన్ డెరికాట్ పోలియూర్ వస్త్రంగులు సూటింగులు 10% దాపున నగదు అమ్మకములపై ధర తగ్గింపు యివ్వబడును
1-12-77 నుండి 25-12-77 వరకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు
బీసెంటురోడ్ — గవర్నరుపేట — విజయవాడ-2

తుపాన్‌వల్ల దెబ్బతిన్న ప్రజల పునరావాసానికి దీర్ఘకాల చర్యలు

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, డిసెంబరు 10

కోస్తా జిల్లాలలో ఇటీవల సంభవించిన తుఫాన్ వల్ల దెబ్బతిన్న లక్షలాది మంది ప్రజల పునరావాసానికి దీర్ఘకాల చర్యలు చేపట్టబోతున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ ప్రకటించారు.

వివిధ రూపాలలో దాపులు యివ్వటమే కాకుండా ప్రకటించిన సహాయంలో దాదాపు తీసుకునే సహాయ చర్యలవల్ల ప్రభుత్వానికి సు. 25 కోట్లు వ్యయమవుతుంది. ఇందులో యివ్వటికే సు. 10 కోట్లు పంపిణీ చేసినట్లు ముఖ్యమంత్రి అన్నారు.

కృష్ణా, గుంటూరుజిల్లాలలో కోస్తాప్రాంతాలలో వున్న మత్స్యకారులు ఉపాధికోసం ఉప్పెన వెళ్లటం కూడా గమనార్హం అని నష్టపోయారని శ్రీ వెంగళరావు అన్నారు. దాదాపు 45 వేల మంది నష్టానికి గురయినట్లు అంచనా వేయడం జరిగిందన్నారు. దాదాపు 4 వేల పడవలు, 16 వేల వలలు కొట్టుకు పోయాయని చెప్పారు. చెడిపోయిన తెప్పల మరమ్మత్తుకు అవసరమైన కలప సరఫరా చేయాలని, కొత్తవాటిని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అలాగే నైలాన్ వలలు తయారు చేసేందుకు నైలాన్ దారాన్ని సరఫరా చేయడం జరుగుతుందన్నారు.

ఉప్పెనవల్ల దెబ్బతిన్న బందరు, దివి తాలూకాలలో దెబ్బతిన్న ప్రాంతాలలో 75 శాతం సహాయాన్ని సబ్సిడీగాను, 25 శాతాన్ని రుణాలుగాను యివ్వటం జరుగుతుందని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇందులోనే ఇళ్లు పడిపోయిన వారికి గ్రామ సర్వంట్ శ్రీ టి.పి. సుబ్బారావు ద్వారా పంపారు.

ఉప్పెనవల్ల దెబ్బతిన్న బందరు, దివి తాలూకాలలో దెబ్బతిన్న ప్రాంతాలలో 75 శాతం సహాయాన్ని సబ్సిడీగాను, 25 శాతాన్ని రుణాలుగాను యివ్వటం జరుగుతుందని, తిరిపల్లి ప్రభుత్వానికి సు. 2 కోట్లు వ్యయమవుతుందని శ్రీ వెంగళరావు పేర్కొన్నారు.

చేనేత కార్మికులు

ఇటీవల తుఫాన్‌వల్ల దారా దెబ్బతిన్న వారిలో చేనేత కార్మికులు వున్నారు. దెబ్బతిన్న ప్రతి మగ్గానికి సు. 200 చొప్పున సహాయం చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇందులో సు. 100లను సగ్గాం మరమ్మత్తుకు సగదుగా యిస్తారు మిగతా సు. 100 లను నూలు రూపంలో అందచేస్తారు.

తుఫానువల్ల దాదాపు 65 వేల మగ్గాలు దెబ్బతిన్నాయి. ప్రభుత్వం భావించిన రీతిలో సహాయంచేస్తే మొత్తం సు. 1.3 కోట్ల వ్యయమవుతుంది.

ఈ సహాయంలో ఉప్పెనవల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో 75శాతం సహాయం సబ్సిడీగాను, 25 శాతం రుణంగాను, తుఫాను దెబ్బతిన్న ప్రాంతాలలో 50 శాతం సబ్సిడీగాను, 50 శాతం రుణంగాను అందచేస్తారు.

వ్యవసాయదారులు

ఉజ్జాయింపు అంచనాల ప్రకారం 23 లక్షల కొబ్బరి, అరటి, ఎడ్లు చనిపోయాయి. మరో 4లక్షల కొబ్బరిపోయాయి. వీటికిరోగు మరో 10 వేల పందులు కూడా తుడిచిపెట్టుకు పోవడంతో అనేకమంది రైతులు ఇబ్బందులు లేకుండా పోయిందని శ్రీ వెంగళరావు అన్నారు.

దెబ్బతిన్న జిల్లాలలో కౌలుదారులు, పాలి సభ్యులను స్థానికంగా సేకరించి వారి చేత యితర రాష్ట్రాల నుండి తెప్పించిగాని యివ్వడం జరుగుతుందన్నారు. ఇందులోనూ ప్రభుత్వం సు. 2 కోట్లు ఖర్చు చేస్తుందని ఆర్థిక సంస్థల నుండి బాగా ఉపయోగం

(మిగతా 3 వ పేజీలో)

విద్యార్థుల ఫీజుల మినహాయింపు

తుపాను దెబ్బతిన్న ప్రాంతాలలో

హైదరాబాద్, డిసెంబరు 10

ఉప్పెన, తుపానువల్ల నష్టపోయిన బందరు, దివి, తెనాలి, రేపల్లె, పామర్రు, చీరాల తాలూకాలలో విద్యార్థులకు స్కూలు ఫీజులు మినహాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తెలిపు చేశారు.

ఈ తాలూకాలలోని విద్యార్థులు నెలవారి జీతాలు, పరీక్ష ఫీజులు, స్పెషల్ ఫీజులు చెల్లించ నవసరం లేదని ఆయన చెప్పారు.

ఎటువంటి జీతాలను విద్యార్థులు చెల్లించ నవసరంలేదు. విద్యార్థులకు బదులుగా ప్రభుత్వమే కలెక్టర్ల సహాయంనుండి మొత్తాలను చెల్లిస్తుందని ఆయన చెప్పారు.

విద్యాశాఖ కార్యదర్శి శ్రీ యస్. యస్. ఖత్రీ, పునరావాస శాఖ ప్రత్యేక అధికారి శ్రీ బి. కె. రాజ్‌లో సంప్రదించి ప్రభుత్వంపై నిర్ణయం తీసుకుంది.

ఒకటవ తరగతి నుండి 10 వ తరగతి వరకు 5 వేల పాఠ్య పుస్తకాలను విజయవాడ యిప్పటికే పంపబడినవి. పిల్లలందరికీ ఉచితంగా ఈ పుస్తకాలు ఇవ్వబడతాయని ఆయన తెలిపారు.

అర్హులయిన విద్యార్థులకే ఫీజు మినహాయింపు వర్తింపచేయబడుతుందని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

భూటాన్‌లో ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్‌కి స్వాగతం చెబుతున్న నేపాల్ ప్రధాని శ్రీ కీర్తినిధి బిస్తా

భారత్ - నేపాల్ మధ్య మూడవ ఒప్పందం అవకాశం

థింపూ, డిసెంబరు 10

భారత్ - నేపాల్ మధ్య జరుగుతున్న చర్చలు ఫలితంగా వాణిజ్య, రవాణా ఒప్పందాలతోపాటు మూడవ ఒప్పందం కూడా జరుగుతుందని భావిస్తున్నారు.

భారత ప్రధానమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ యీరోజు థింపూలో నేపాల్ రాజు బీరేంద్రను కలుసుకోబోతున్నారు.

వీరద్దరిమధ్య సమావేశం అనుసరించి దానికన్నా ప్రాముఖ్యమైన ఆరు గుర్తుంచుకుంటుంది ఒకటి సనేదు వర్గాలు తెలిపాయి. రెండవ ముందు వీరిద్దరి మధ్య చర్చలు జరుగుతాయి.

నిన్న ఇక్కడకు వచ్చిన శ్రీ మొరార్జీ దేశాయ్ నేపాల్ ప్రధాని శ్రీ కీర్తినిధిబిస్తాతో చర్చలు జరిపారు. కూడా చర్చలు జరిపారు. శ్రీ మొరార్జీ నిన్న కూడ బీరేంద్రను కలుసుకున్నారు.

ఈరోజు సాయంత్రం శ్రీ మొరార్జీ దేశాయ్ పత్రికా గోష్ఠిలో పాల్గొన వలసి వున్నది.

అయితే దానిని రేపటికి వాయిదా వేశారు.

మూడవ ఒప్పందం వాణిజ్యంలో జరగగలదు, యితర అపరిష్కృత సమస్యలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ఉద్దేశించినది. ఈ సమస్య పరిష్కారానికి భారత మైత్రీ సంబంధాలకు అనుగుణంగా పరిష్కారం చేయవలసి వున్నది.

వాణిజ్యంలో లోటు లోటుగుంటేందుకు రెండు దేశాల అధికారులు తమకు సహకారం జరుగుతుంది మూడవ ఒప్పందం అవకాశం కల్పిస్తుంది.

1970లో వాణిజ్యం రవాణాకు సంబంధించిన ఒక ఒప్పందం వున్నప్పటికి అవి సరి పడ్డంలేదు కొనసాగడంవల్ల రెండుదేశాలు అంచనాలు చెందుతున్నాయి. ఈ అవసరాలు పడ్డంలేదు పటిష్టవంతంగా మూడవ ఒప్పందం అవకాశముందని భావిస్తున్నారు.

కాంగ్రెస్ కార్యవర్గంలో చీలిక

నిరవధికంగా కార్యవర్గ సమావేశం వాయిదా అనంతరం శ్రీమతి గాంధీ అనుయాయులచే పోటి సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 10 దాదా.

రెండు ముక్కలుగా కాంగ్రెస్‌పార్టీ కార్యవర్గం నేడు చీలిపోయింది.

కర్నాటక సంక్షోభంపై ఎడతెగని చర్చలు జరుపుకోవడానికి కార్యవర్గ సమావేశం నిరవధికంగా యీరోజు వాయిదా పడిన అనంతరం శ్రీమతి గాంధీ అనుయాయులైన కార్యవర్గ సభ్యులు భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందించడం కనేందుకు మరో ప్రధాన ఇంటిపక్క సమావేశమయ్యారు. ఈ సమావేశంలో దాదాపు 21 మంది కార్యవర్గ సభ్యులు గాను 10 మంది పాల్గొన్నట్లు విశ్వసనీయులు చెబుతున్నారు.

శ్రీమతి గాంధీ అనుయాయులుగా పరిగణింపబడే శ్రీ కె.సి. పంత్ ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శిగా దీపాల్ ఉపన్యాసాలలో కాంగ్రెస్ అధ్యక్షుడు బ్రహ్మానంద్ పాల్గొంటూ వున్నారు.

సంక్షోభ పరిష్కారానికి మధ్యవర్తులుగా నియమితులైన అధిష్టానవర్గ నాయకులు శ్రీ వై. బి. చవాన్ శ్రీ కమలాపతి త్రిపాఠీలను కలుసుకునేందుకు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ నిరాకరించిన పరిస్థితిలో నిన్నటి తాజా రాజకీయ పరిస్థితి, వరణాపాలు కార్యవర్గం చర్చించింది.

శ్రీ అర్స్ నిరాకరణవల్ల ఏర్పడిన పరిణామంపట్ల కాంగ్రెస్ కార్యవర్గం సంతోషంగా లేదని ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ వి. బి. రాజు అన్నారు.

ఈరోజు కార్యవర్గ సమావేశానంతరం వెంటనే కొంతమంది శ్రీమతి గాంధీ అనుయాయులు ఐదు అంశాల రాజీసూత్రాన్ని కార్యవర్గ నిర్ణయమనటాన్ని సవాల్ చేశారు. ఈ నిర్ణయాన్ని లాంఛనప్రాయంగా ఆమోదించనేటట్లు చేసేందుకు ఓటింగ్ జరగాలని వారు డిమాండ్ చేయగా కాంగ్రెస్ అధ్యక్షులు బ్రహ్మానందరెడ్డి అర్థంతరంగా కార్యవర్గ సమావేశాన్ని వాయిదా వేశారని వీరు అంటున్నారు.

పైగా రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ బ్రహ్మానంద రెడ్డి ఓటింగ్ తీసుకోలేదని శ్రీమతి గాంధీ అనుయాయులంటున్నారు.

కార్యవర్గ సమావేశం అనంతరం శ్రీమతి గాంధీ ఇంటిపక్క సమావేశమైన కార్యవర్గ సభ్యులలో శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీ కమలాపతి త్రిపాఠీ, శ్రీ సయ్యద్ మీర్‌ఖాశిం, శ్రీ వి. సి. నాయక్ దాదాపు శంకరదయాళ్ శర్మ, శ్రీ ఎ. పి. శర్మ వీరేంద్రపట్నం, శ్రీమతి పురగేశం చంద్రశేఖర్, శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ శ్రీ భూపాసింగ్ లున్నారు.

మూడు గంటలపాటు జరిగిన యీ సమావేశానంతరం ప్రకటన చేసేందుకు శ్రీమతి గాంధీ అనుయాయులు తిరస్కరించారు.

మరో వైపున శ్రీ బ్రహ్మానంద రెడ్డి పక్షాన బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థశంకర్ రే ప్రభృతులతో సమావేశమై సాయంత్రం జరిగిన పరిణామాలను సమీక్షించేందుకు మూడవ ఒప్పందం అవకాశం కల్పిస్తుంది.

1970లో వాణిజ్యం రవాణాకు సంబంధించిన ఒక ఒప్పందం వున్నప్పటికి అవి సరి పడ్డంలేదు కొనసాగడంవల్ల రెండుదేశాలు అంచనాలు చెందుతున్నాయి. ఈ అవసరాలు పడ్డంలేదు పటిష్టవంతంగా మూడవ ఒప్పందం అవకాశముందని భావిస్తున్నారు.

సోయుజ్ - 26 ప్రయోగం

మాస్కో, డిసెంబరు 10

ఇద్దరు వ్యోమగాములతో సోవియట్ నేడు అంతరిక్షంలోని సోయుజ్-26 వ్యోమనౌకను ప్రయోగించింది. బైకోనూర్ కాలమాన ప్రకారము నేటి ఉదయం 6-49 గంటలప్రయోగించిన ఈ నౌక కొద్దినిముషాల తరువాత భూమికక్ష్యలో ప్రవేశించింది. దీని రకం తరువాత 37 సంవత్సరాల వయసుగల యూరి రొమానెంకో రొటిసారిగా అంతరిక్ష యాత్రలో పాల్గొంటున్నారు. ఆయనతోపాటు సివిల్ ఇంజనీరు జార్జిగ్రెచికో వున్నారు. 1975లో ఒకసారి ఈయన అంతరిక్ష యాత్రచేసి వచ్చారు.

(మిగతా 3 వ పేజీలో)

గుండె పోటువల్ల పాక్ రాయబారి మృతి

న్యూఢిల్లీ, డిసెంబరు 10

భారత దేశంలోని పాక్ రాయబారి పీరా హుసేన్ నేడు తీవ్రమైన గుండెపోటుతో అకస్మికంగా మరణించారు. 79 సంవత్సరాల వయసుగల పీరా హుసేన్ తన కార్యాలయంలోనే మరణించారు.

గుండెపోటు రాగానే బేగంజీనత్ హుసేన్ కోసం, డాక్టర్లకోసం కబురు పంపారు. అయితే వారెవరూ రాకముందే పీరాహుసేన్ మరణించారు.

1976 జూలైలో భారత, పాకిస్తాన్‌ల దౌత్య సంబంధాలను పునరుద్ధరించుకొన్న తరువాత భారత దేశంలో ఆయన ప్రథమ రాయబారిగా నియమింపబడ్డారు. పీరాహుసేన్ పదవీ విరమణ చేసిన ఐ. ఎ. యస్. అధికారి.

ఆయనకు భార్య, యిద్దరు కుమార్తెలు, కొడుకు వున్నారు. ఐ. ఆర్. ఎ. లో పాక్ ప్రతినిధి వర్గం కార్యదర్శిగా ఆయన కుమారులో ఒకరు పనిచేస్తున్నారు.

మార్షల్ అయూబ్‌ఖాన్ పాక్ అధ్యక్షులుగా వున్నప్పుడు ఆయన స్పెషల్ అసిస్టెంటుగా పీరాహుసేన్ పని చేశారు. రక్షణశాఖ కార్యదర్శి పదవిలో సహా ఆయన అనేక పదవులను నిర్వహించారు.

లాహోర్‌కు మృతదేహం తరలింపు

ఢిల్లీలో యీ రోజు చనిపోయిన పాకిస్తాన్ రాయబారి సయ్యద్ పీరాహుసేన్‌మృతదేహాన్ని రోడ్డు మార్గం ద్వారా యీ రోజు లాహోర్‌కు తీసుకువెళ్ళారు.

మృతదేహం వెంట మరో కారులో ఆయన భార్య బేగం జనాబ్ హుసేన్, యితర కుటుంబాల సభ్యులు వెళ్ళారు.

ఢిల్లీ పౌరులు రాజధానిలో మృతదేహంవెంట విదేశాంగ శాఖ స్టేట్ మంత్రి శ్రీ సమరేంద్రకుండు, యితర విదేశాంగ శాఖ అధికారులు వెళ్ళారు.

రాష్ట్రపతి సంతాపం

హుసేన్ మృతిపట్ల రాష్ట్రపతి శ్రీ సంజీవ రెడ్డి తీవ్ర విచారాన్ని వ్యక్తంచేశారు.

పలీఖాన్‌పై కేసుల ఉపసంహరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 10

నేషనల్ అవామిపార్టీ నాయకులు ఖాన్ అబ్దుల్ వలీఖాన్, మరో ఐదుగురు నాయకులపై పాకిస్తాన్ రక్షణ నిబంధనల క్రింద మోపిన కేసులన్నింటినీ వాయువ్య సరిహద్దు ప్రభుత్వం నిన్న ఉపసంహరించినట్లు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

ప్రస్తుతకాలం డిటెన్షన్ తదుపరి నిన్న ఉదయం వారిని విడుదలచేసిన తరువాత పై ప్రకటన వెలువడింది.

దేశరాజకీయ పరిస్థితిపై వ్యాఖ్యానించడానికిగాని, తన భవిష్యత్ కార్యక్రమము గూర్చి వెల్లడించడానికిగాని వలీఖాన్ నిరాకరించారని రేడియో తెలిపింది. డిటెన్షన్‌లో వున్నప్పుడు రాజకీయ పరిణామాలతో తనకు సంబంధం లేకుండా పోయిందని, రాజకీయ పరిస్థితిని తెలుసుకొనేందుకు తనకు కొంత కాలం పడుతుందని వలీఖాన్ అన్నారని రేడియో ప్రకటించింది.

బాధితులకు సహాయంకై సమన్వయ పథకాలు

గవర్నర్ శ్రీమతి శారదాముఖర్జీ సూచన

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, డిసెంబరు 10

తుఫాన్ బాధితులకు సహాయం చేయడం సమన్వయపూర్వకమైన సమగ్ర పథకాలు అవసరమని గుంటూరుజిల్లాలో నేడు పర్యటించిన గవర్నర్ శ్రీమతి శారదా ముఖర్జీ సూచించారు.

శ్రీమతి శారదా ముఖర్జీ ఈరోజుతుపాను జిల్లాలోని తుఫాను బాధితులకు సహాయం అందించేందుకు ఏర్పాటు చేసిన శిబిరాలను సందర్శించారు.

శ్రీమతి శారదా ముఖర్జీ రేపల్లె, పి. డబ్లు. డి. బంగళాలో తుఫాను బాధితులను ఉద్దేశించి మాట్లాడుతూ తుఫాను బాధితులతో సానుభూతి వ్యక్తం చేశారు.

ప్రభుత్వ చర్యలు వ్యవస్థీకరణ, అణచివేతలు వ్యవస్థీకరణగా పోరాడే సమస్యలు కాకుండా సమగ్రంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందని శ్రీమతి ముఖర్జీ అన్నారు.

ప్రజలు కేవలం సహాయం మాత్రమే ఆశించకుండా పునర్నిర్మాణానికి పూనుకోవాలని ఆమె సూచించారు. తమ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా వున్నదని ఆమె తెలిపారు.

తుఫాను సంభవించిన తరువాత ఆరోగ్యపరిస్థితి మెరుగుపడిందని, ఇప్పుడు అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకున్నామని ఆమె తెలిపారు.

ఆమె వెంట రాష్ట్ర ఆరోగ్యశాఖ డైరెక్టర్ డా. యస్. యస్. రావు, కలెక్టర్ శ్రీ యస్. ఎ. రెడ్డి, ఆర్డీవో శ్రీ ఎ. సత్యనారాయణ, ఎ.ఎస్.పి.

విశాలాంధ్ర
1977 డిసెంబరు 11 ఆదివారం

ఆగర్భ శత్రువులు

ప్రపంచంలో ఈనాటికీ మిగిలివున్న వలసదేశాలకు స్వాతంత్ర్యం ఇవ్వాలని కోరే తీర్మానాన్ని ఐక్యరాజ్య సమితి జనరల్ ఎసెంబ్లీ 134-0 ఓట్లతో ఆమోదించింది "సకల సాధనాల ద్వారా" ఈ విముక్తి పోరాటాల విజయానికి ఈ దేశాలు యత్నించవచ్చునని ఈ తీర్మానం నిర్దేశించుతూంది. "సకల సాధనాల" ద్వారా అంటే అందులో సాయుధ పోరాటం కూడా ఉంటుందని అందుకు తమకు అభ్యంతరం ఉన్నదని చెబుతూ ఈ తీర్మానంపై ఓటింగ్ సందర్భంలో తొమ్మిది దేశాలు గైరుహాజరయ్యాయి.

ఆ తొమ్మిది దేశాల నామాక్షరాలు ఇవి: అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీ, ఇజ్రాయిల్, బెల్జియమ్, గౌతమాలా, నికరాగువా, మలావీ.

ఈ దేశాల పేర్లు చూసేవాళ్లు ఈ దేశాలు ఐ. రా. స. తీర్మానం ఓటింగులో ఎందుకు గైరు హాజరయినవో సాయుధ పోరాటంతో సహా సకల సాధనాల ద్వారా వలస విముక్తి పోరాటం వీటికి ఎందుకు అభ్యంతరకరంగా ఉన్నదో ప్రతి వారికీ అర్థం అవుతుంది.

రవి అస్తమించని సామ్రాజ్యానికి మొన్న మొన్నటిదాకా ఆధిపత్యం వహించింది బ్రిటన్. అదే విధంగా అనేక ఆసియా ఆఫ్రికా దేశాలను చాలా కాలంగా వలస బానిసత్వాలలో ఉంచి దోచుకున్న దేశాలు ఫ్రాన్స్, జర్మనీ (ఎఫ్.ఆర్.జి) బెల్జియమ్ తదితర పశ్చిమ దేశాలు అరబ్ ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు పక్కలో బల్లెంగా సామ్రాజ్యవాదులు సృష్టించి పాలు పోసి పెంచుతున్న దేశం ఇజ్రాయిల్.

ఇక అమెరికా గురించి చెప్పవలసివస్తే ఇది ప్రపంచ సామ్రాజ్యవాదానికి వలసవిధాన అవశేషాలకు మొనగాడుగా, ప్రపంచ ప్రజా విముక్తి పోరాటాలకు ప్రథమ శత్రువుగా ఉంది ప్రపంచంలో ఎక్కడ స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం, సామాజిక విముక్తి కోసం పోరాటాలు జరుగుతున్నాయో ఆ పోరాటాలన్నింటిని నాశనం చేయడం, ఆ దేశాలకు విప్లవ ప్రతీఘాత పోరాటాలను, విద్రోహకర తిరుగుబాటులను ఎగుమతి చేయడమే అమెరికా పని.

అందుకు అమెరికా సాగించిన వియత్నామ్ ఘోర మారణ యుద్ధం కంటే వేరే ఉదాహరణ అక్కరలేదు దక్షిణాఫ్రికా రొడీషియా జాత్యహంకార మైనారిటీ శ్వేతజాతి ప్రభుత్వాల్ని ఈనాటికీ నిలబెట్టి ఆఫ్రికా ప్రజల స్వాతంత్ర్య పోరాటాలను రక్తిపుటేరులో ముంచుతూ తొలి ముద్దాయిగా నిలబడివుంది అమెరికా నాటోకూటమి వంటి సైనిక కూటముల ద్వారా దిగోగార్షియా వంటి యుద్ధ స్థావరాల ద్వారా విముక్త ఆసియా ఆఫ్రికా దేశాలను అనుక్షణం బెదిరిస్తూ, ఆయా దేశాలలో ప్రజాతంత్ర ప్రభుత్వాలను కూలదోస్తూ రాజకీయ హత్యలు కుట్రల ద్వారా ప్రజానాయకులను హతమారుస్తూ రక్తసిక్త హస్తాలను కల్గివున్నది అమెరికా కాంగోలో లుముంబా చిలీలో అలెండీ బాంగ్లాదేశ్‌లో ముజిబుర్ రహమాన్ హత్యలు అమెరికా సి ఐ ఎ భయంకర రాజకీయ హత్యలలో కొన్ని మాత్రమే.

వందల సంవత్సరాలు వలస బానిస పరిపాలన సాగించి ఈనాటికీ కొత్తరూపంలో వలసదోపిడీని నయావలస విధానం ద్వారా అందుకు పనిముట్లు అయిన బహుళజాతి కంపెనీల ద్వారా సాగించుతున్న పశ్చిమ రాజ్యాలు - వలస విముక్తి పోరాటాల పరిపూర్తికి ఐక్యరాజ్యసమితి తీర్మానాన్ని వ్యతిరేకించటంలో ఆశ్చర్యం ఏముంది?

పోషలిస్టు దేశాలు నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు ఐక్యరాజ్యసమితిలో ఎప్పుడైతే మెజారిటీ పొందాయో అప్పుడే పశ్చిమ సామ్రాజ్యవాద దేశాల నిజరంగు బైటపడింది. "చతుర్విధ స్వాతంత్ర్యాలకు అమెరికా పుట్టిల్లు. ప్రజాతంత్ర విధానాలకు పార్లమెంటరీ వ్యవస్థకు బ్రిటన్ జన్మస్థానం," వగైరా వగైరా బిరుదుల బూటకత్వం బయటపడింది మానవహక్కుల పేరిట ఈ ప్రబుద్ధులు చెప్పేమాటలు వియత్నామ్‌లో దక్షిణాఫ్రికాలో జింబాబ్వేలో ఇంకా అనేక దేశాలలో అతినగ్నంగా బయట పడింది అర్థమానదేశాలు, ఆర్థిక స్వాతంత్ర్యం సమానత్వంతో కూడిన నూతన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కోసం జరుపుతున్న "అకాడి" సభల్లో బయట పడింది

అమెరికా బ్రిటన్ పశ్చిమ జర్మనీ ఫ్రాన్స్ ఇజ్రాయిల్ తదితర దేశాలు వలస విముక్తి పోరాటాలకు ఆగర్భ శత్రువులనీ శాంతి స్వేచ్ఛా, స్వాతంత్ర్యం, సమానత్వాలకు ప్రథమ శత్రువులనీ నిన్నటిదాకా ఐక్యరాజ్య సమితి నెలువుల నెలడయింది ఈనాడు ఐక్యరాజ్య సమితి వేదికపై నుండే వెల్లడవుతూంది

ప్రపంచ ప్రజా విముక్తి పోరాటం తుదిఘట్టంలో ప్రవేశిస్తూంది ఈ చారిత్రక సామ్రాజ్యవాదులు ఇకనైనా చేయకపోతే కమ్యూనిస్టు పిసుభూతాన్ని చూపి నిన్నటిదాకా సామ్రాజ్యవాదం పెంచబడడానికి విధానం ప్రపంచ ప్రజాతంత్ర విముక్తి పోరాటాలను నాశనం చేయాలనుకుంటే ప్రపంచ సోషలిస్టు శిబిరం జాతీయ విముక్తి పోరాటాలు కలిసి సామ్రాజ్యవాదులను కాటు నుటి కిరపిస్తున్నాయి రేపు శాశ్వతంగా భూస్థాపితం చేస్తాయి

"జమీందారీ విధాన" అనుసరించే కోట భారత దేశ వలస వ్యతిరేక విధానాన్ని దిగుమార్చడానికి ప్రయత్నించే అమెరికా భక్తులకు ఈ నూతన తీర్మానం ఒక కనువిప్పు ఒక చెలుకోలుపు, ఒక హెచ్చరికా కూడా!

తోటపల్లి రిజర్వాయర్ స్కీమ్ పరిశీలన

విశాఖపట్నం, డిసెంబరు 10

విశాఖపట్నానికి నీటి సప్లయిని మెరుగుపరచేందుకు తోటపల్లి రిజర్వాయర్ స్కీమ్‌ను పరిశీలించి త్వరగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు చేసిందని మంగళవారం నీటి పారుదల శాఖామంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు నిన్న ఇక్కడ పత్రికల వారికి చెప్పారు.

శ్రీ కాకినాడ, విశాఖ జిల్లాలలోని కొన్ని తీర ప్రదేశ ప్రాంతాలకు ఈ స్కీమువల్ల నీటి పారుదల సౌకర్యాలు లభిస్తాయని ఆయన అన్నారు.

ప్రాథమిక నివేదిక ప్రకారం ఈ పథకానికి రు.50 కోట్లు ఖర్చు అవుతుంది. అది సుమారు 96,000 ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం లభిస్తుంది.

సమాచార్ సిబ్బందికి రిట్రెంచ్‌మెంటు వుండదు

అద్వాని వెల్లడి

కలకత్తా, డిసెంబరు 10

సమాచార్‌ను విడగొట్టాలని ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయంవలన సిబ్బంది రిట్రెంచ్‌మెంటు వుండబోదని కేంద్ర సమాచార, బ్రాడ్ కాస్టింగ్ శాఖ మంత్రి శ్రీ ఎల్. కె. అద్వాని నేడిక్కడ తెలిపారు.

సమాచార్ సిబ్బందిఅందరికీ రక్షణ కల్పించబడుతుందని ప్రభుత్వం ఇప్పటికే హామీ ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు.

శ్రీ అద్వాని నాగాలాండ్ వెళుతూ ఇక్కడ పత్రికావిలేకరులతో మాట్లాడుతూ పై విషయం తెలిపారు.

ప్రభుత్వం యథాతథ స్థితి కొనసాగేటట్లు చూస్తుందని, అన్ని వార్తాసంస్థలు తామంతట తామే పురోగతిని సాధించగలవని ఆశిస్తున్నట్లు తెలియచేశారు.

"ఎవరు ఏ స్థానంలో వున్నారో(సిబ్బంది) అక్కడే వుంటారు. ఈ పరిస్థితిని ఎవరూ అసరాగా తీసుకోలేరు." అనిఆయనఅన్నారు.

నాగార్జున అనుబంధ కాలేజీలకు రు. 15 లక్షల నష్టం

తెనాలి, డిసెంబరు 10

ఇటీవల వచ్చిన తుపాను, ఉప్పెనల వల్ల నాగార్జున యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న 27 కాలేజీలకు రు. 15లక్షల మేరకు నష్టం కలిగిందని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీ వి.దాలయ్య ఇటీవలయిక్కడ చెప్పారు.

ఈ కాలేజీల పని పునరుద్ధరణకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు, యూనివర్సిటీగ్రాంట్స్ కమిషన్లు సహాయాన్ని అందచేస్తాయని భావిస్తున్నామన్నారు. ఈ నష్టం ఒక్కొక్క కాలేజికి రు. 50 వేలు మొదలుకొని లక్ష రూపాయల వరకు వుంటుందన్నారు.

తమిళనాడుకు కేంద్ర సహాయం చాలా స్వల్పం

రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ మనోహరన్ నిరసన

మద్రాసు, డిసెంబరు 10

వరద సహాయక పర్యాల నిమిత్తం తమిళనాడుకు కేంద్రం అందచేసిందని రు. 33 94 కోట్ల సహాయం చాలా స్వల్పమని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కె. మనోహరన్ నేడు తెలిపారు.

హిందూస్థాన్ వాణిజ్య మండలి ఏర్పాటు చేసిన దక్షిణ ప్రాంతం టాస్క్ ఎగ్జిక్యూటివ్ అయిదవ సదస్సుకు అధ్యక్షత వహిస్తూ శ్రీ మనోహరన్ పై విధంగా అన్నారు. తుపాను బాధితులు నిధికి సంపన్న వర్గాలనుండి ప్రోత్సాహం లభించడం లేదని ఆయన అన్నారు.

తుపాను, వరదలవల్ల రు. 150 నుండి రు. 200 కోట్ల వరకు నష్టం వుంటుందని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసిందని, రు. 100 కోట్ల వ్యయంగల సహాయక కార్యక్రమాలను చేపట్టామని అన్నారు.

కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపుల దిగాలి కాము భావించడంలేదని, అయితే నిధుల పంపిణీ విషయంలో కేంద్రరాష్ట్రప్రభుత్వాల మధ్య కొంత సమతూకం వుండటం అవసరమన్నారు. సంవత్సరానికి రు. 3500 ల కార్పొరేట్ టాక్స్‌ను కేంద్రం వసూలు చేస్తున్నదని, ఇందులో ఒక్కదాన్నైనా రాష్ట్రానికి రావటం లేదన్నారు.

సూర్యాపేటలో 6 వేల మంది మౌన ప్రదర్శన

తుపాన్ బాధితులకు

హైదరాబాదు, డిసెంబరు 10

పట్టణ అఖిలపక్షకమిటీ యిచ్చినపిలుపుపై సోమవారం దాదాపు ఆరువేలమంది సూర్యాపేటలో ప్రధాన వీధులలో తుపాన్ బాధితులకు సానుభూతిగా మౌన ప్రదర్శన జరిగింది. ప్రదర్శనలో విద్యార్థులు, ఉద్యోగస్తులు, స్త్రీలు, పిల్లలు నల్లబ్యాడ్జీలు ధరించి, ప్రదర్శనలో పాల్గొన్నారు.

ప్రదర్శనముందు శ్రీ బి. ధర్మభిక్షం (కమ్యూనిస్టు), శ్రీయుతులు ఎర్ల గోవయ్య, ఎం.ఎల్.ఎ., ఉప్పుల రంగారెడ్డి (కాం॥) శ్రీ రాజేశ్వర ప్రసాద్ (జనతా) యస్. ప్రభాకర్, మిత్తర్, వెంకటయ్య తదితరులు నడిచారు.

అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యాన తుపాన్ బాధితుల సహాయార్థం పట్టణంలో ధన, వస్తు రూపంలో విరాళాలు సేకరిస్తున్నారు. ఎ.పి.టి యు.సి. అనుబంధ సంస్థలూ, ఇతర యూనియన్‌లు ముందుకువచ్చి, విరాళాలు యిస్తున్నాయి.

అనంతపురంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య మహాసభ

జనవరి 8, 9 తేదీల్లో

హైదరాబాద్, డిసెంబర్ 10

ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య 5 వ మహాసభ జనవరి 8, 9 తేదీల్లో అనంతపురంలో జరుపుటకు నిశ్చయించి సన్నాహాలు జరుగుతున్నాయి. ఈమహాసభలో పాల్గొనేటందుకు సభ్యులు శ్రీమతి పార్వతీకృష్ణన్, అఖిల భారత మహిళా సమాఖ్య కార్యదర్శి శ్రీమతి విమలాపరూకీ పాల్గొంటారు.

జిల్లా, జిల్లా స్థాయి మహిళాసంఘాలు పెద్దఎత్తున కదిలి అధిక సంఖ్యలో మహిళా ప్రతినిధులను ఈమహాసభకు సమీకరించాలని అన్ని ప్రజా సంఘాలు ఈ మహాసభను విజయవంతం చేయడానికి అన్ని విధాల సహకరించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీమతి గుజ్జల నరసాయమ్మ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

రు. 15 వేలు విరాళాలు వసూలు

నెల్లూరు, డిసెంబరు 10

తుపాను బాధితుల సహాయనిధికి రు. 15074 సేకరించబడిందని ఈ నెల 8వ తేదీన జరిగిన జిల్లా తుపాను బాధితుల సహాయక కమిటీ సమావేశంలో కమిటీ కార్యదర్శి శ్రీ వి. అనంతరామయ్య తెలియచేశారు.

సహాయ కార్యక్రమాల్లో పాల్గొనడానికి డా॥ ఎ. వి. సుబ్రమణ్యం, డా॥ పట్టాభి రామిరెడ్డి జిల్లా కలెక్టరుతో పాటు కృష్ణా జిల్లా బయలుదేరి వెళ్ళారు.

మానవ హక్కులు, సంక్షేమం వృద్ధికి స్వచ్ఛంద సంస్థల సమీకరణ

రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 10

మానవహక్కులు, మానవ సంక్షేమాన్ని పెంపొందించడానికై దేశంలోని వేలాది స్వచ్ఛంద సేవాసంస్థలను సమీకరించాలని రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు సూచించారు.

మానవ హక్కుల సాధన, అభివృద్ధిలో వారి సహకారాన్ని తీసుకోవాలని "మానవ హక్కుల దినోత్సవం" సందర్భంగా ఒక సందేశంలో రాష్ట్రపతి చెప్పారు.

మానవ హక్కులపై 1948 డిసెంబరు 10వ తేదీన జరిగిన జనరల్ అసెంబ్లీ ఆమోదించిన విశ్వజనీన ప్రకటన పారదర్శక లక్ష్యాలకు అనుగుణంగా వుందన్నారు.

మానవహక్కులను పరిరక్షించే సమయంలోనే, ప్రతిపౌరుడూ సమాజంపట్ల తన విధులను, బాధ్యతలను తెలుసుకుని నడుచుకోవాలని నేను ఆశిస్తాను. అప్పుడు మాత్రమే మనం నిర్దేశించుకున్న గమ్యానికి శీఘ్రంగా, కృతనిశ్చయంతో పురోగమించగలుగుతాం అని రాష్ట్రపతి అన్నారు.

సాంఘిక, ఆర్థిక న్యాయాన్ని సాధించుకోవడంలో దేశం ఇటీవల గతంలో తిరుగులేని కృతనిశ్చయాన్ని ప్రదర్శించింది. కట్టుబానిస విధానం, గ్రామీణ రుణభారం, అస్పృశ్యతల రద్దుకు, భూసంస్కరణల అమలుకు, కనీస వేతనాల పునఃపరిశీలనకు, పౌర హక్కుల రక్షణకు, అస్పృశ్యతా నేరాలను విదారించడంలో రాష్ట్రాలకు ఇతోధిక అధికారాలు ఇవ్వడం, స్త్రీ, పురుషులకు సమాన వేతనం వంటి చర్యలు ఐ. రా. స. ప్రకటనను ముందుకు తీసుకుపోయే ప్రయత్నంలో మన దేశంలో తీసుకోబడిన చర్యల్లో కొన్ని అని ఆయన వివరించారు.

పై చర్యలరోపాళు సమాజంలోని అన్ని తరగతులకు మానవ హక్కుల అమలుకు పరిపాలనా సంబంధమైన చర్యలనేకంతీసుకోబడినాయని శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో మహిళల కమిటీ ఏర్పాటు మహిళల నిమిత్తం కార్యాచరణకు జాతీయ పథకం, యువతీ యువకుల వివాహ వయోపరిమితి పెంపు ప్రతిపాదన, అంటులు, మూగజీవులు, అంగవికలురకు కేంద్ర సర్వీసులు, ప్రభుత్వరంగ పరిశ్రమల్లోని వివిధ రకాల ఉద్యోగాలలో 1 శాతం రిజర్వేషన్, ఈ దిశలో తీసుకున్న చర్యలని రాష్ట్రపతి వివరించారు.

మానవ హక్కులకు గట్టి గుర్తింపు అమలుకు విశ్వజనీన గౌరవం సంపాదించడానికై చర్యలు రూపొందించేందుకు ప్రభుత్వానికి, ప్రజలకు యింకా ఎంతో అవకాశం వుందని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

సూళ్ళూరుపేట లాడ్జిలో స్త్రీ శవం

సూళ్ళూరుపేట, డిసెంబరు 10

నెల్లూరుజిల్లా సూళ్ళూరు పేటలోని వెంకటేశ్వర లాడ్జిలో ఈ నెల 7వ తేదీన ఒక స్త్రీ శవం కనుగొనబడింది.

6వ తేదీన బెంగుళూరు నుండి వచ్చామని, భార్యాభర్తలమని చెప్పి రూమ్ తీసుకున్నాడు. మరునాడు తలుపులు తెరవకపోవడంతో మధ్యాహ్నం 2 గంటలకు రూమ్‌బాయ్ తలుపులుతీసి చూడగా మంచంపై స్త్రీ మృతదేహం కన్పించింది.

వెంటనే లాడ్జి మేనేజర్ (శ్రీ వి. ఎన్. పాండురంగన్) పోలీసులకు రిపోర్టు చేశారు. సూళ్ళూరుపేటసర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎన్. సత్యనారాయణ శవపంచనామా జరిపి పోస్టుమార్టమ్‌కు పంపారు.

మరణించిన స్త్రీ వయస్సు సుమారు 30 సంవత్సరాలు వుంటాయి. మెడం ప్రక్కన నీరు, విస్కీసీసాలున్నాయి. వంటిపైఎలాంటి గాయాలు లేవు. భర్తనని చెప్పినవ్యక్తి కనిపించడంలేదు. పోలీసులుదర్యాప్తు చేస్తున్నారు. (వి.వి.)

నిరశన దీక్షలో వున్న లంగర్ చుట్టల కార్మికుని అరెస్టు

నెల్లూరు, డిసెంబరు 10

లంగర్‌చుట్టల కార్మికుల న్యాయమైన కోర్కెల సాధనకై 8 రోజుల నుండి నిరాహారదీక్ష చేస్తున్న శ్రీ సయ్యద్ సందాని అనే కార్మికుణ్ణి నిన్న పోలీసులు అరెస్టుచేసి, హాస్పిటల్లో చేర్పించారు.

న్యాయమైన కోర్కెల సాధనకై గత 54 రోజుల నుండి శాంతియుతంగా ఆందోళన చేస్తున్న కార్మికులను, వారి నాయకులను అరెస్టు చేయడం, ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించని మేనేజిమెంటు వైఖరిని పట్టణ ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

మార్క్సిస్టు పార్టీ, సి. ఐ. టి. యు. అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక వైఖరిని వారు మేనేజిమెంటుకు వత్తాసుగా నింబడగా టాన్ని కూడా చూచి ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు.

వినుకొండ తాలూకాకు రెండవ పంటకు నీరు, ఇతర సహాయం

కమ్యూనిస్టుపార్టీ, రైతుసంఘ నాయకుల విజ్ఞప్తి

వినుకొండ, డిసెంబరు 10

అనావృష్టి, అతివృష్టి వల్ల తీవ్రంగా నష్టపోతున్న వినుకొండ తాలూకా రైతాంగాన్ని ఆదుకునేందుకు 2 వ పంటకు ఏప్రిల్ వరకు కాల్వలకు నీరు ఇవ్వాలని వినుకొండ తాలూకా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ బోడపాటి వెంకటేశ్వరరావు, తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ వి. శేషప్రసాద్ ఎదుట్వానికి విజ్ఞప్తి చేశారు

నాగార్జునసాగర్ కాల్వ 13 వ బ్రాంచుకు మొత్తంగా కొద్దిరోజుల క్రితం నీటిసరఫరాను కట్టివేయడాన్ని వారు ఖండించారు పొగాకు పంట, మిర్చి రోజులు తుపానువల్లో గా మిగిలి పున్నవిహారాతావర్యవల్లదెబ్బతింటున్నదని వారు తెలిపారు. నీరుఇవ్వాలని కోరారు.

తుపానువల్ల వినుకొండ తాలూకాకు మొత్తం రు. 3 కోట్లు నష్టం జరిగిందని వారు తెలిపారు.

2వ పంటకు ఏప్రిల్ వరకు నీరు ఇవ్వాలని రైతులకు హామీ, విత్తనాలు క్రిమిసంహారకాలు ఉచితంగా సరఫరా చేయాలని కిస్తు రెమిషన్ ఇచ్చి, అప్పుల వసూళ్ళు వాయిదా చేయాలని, ఎఱగ్రాసం సరఫరా చేయాలని, పశులు కలిగివుండాలని వారొక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ తుపానుబాధితుల సహాయనిధి

డిసెంబరు 10 వ తేదీ పత్రికలో ప్రకటించింది.

రు. 3,,181-97

విజయవాడ పట్టణ కమ్యూనిస్టుసమితి నుండి శ్రీ తమ్మిన పోతరాజుగారి ద్వారా

రు. 6901-00

వివరము

జనాబ్ సయ్యిద్ గారీబ్, ఫైలర్ పేట, విజయవాడ 1	రు. 1116-00
శ్రీ దీప్తి మహంతి సుబ్బారావు, బ్రాహ్మణవీధి, విజయవాడ 1	500-00
శ్రీ సిటీ డ్రైఫిష్ కంపెనీ, చినమార్కెట్, విజయవాడ-1	500 00
" వామ్కూరి అతిశేషులు, మార్కెట్‌పేట, విజయవాడ-1	3 0-00
జనాబ్ షేక్ మస్తాన్, చిన్నమార్కెట్, విజయవాడ -1	300-00
శ్రీ నూతులు నూమిడి రామశాస్త్రిలు, గ్రంథి సుబ్రహ్మణ్యం, విజయవాడ-1	300-00
శ్రీ శిగిరిశెట్టి రాములు, మార్కెట్‌పేట, విజయవాడ-1	250-00
" వెంకటేశ్వర సుదర్శన్ సిగార్ కంపెనీ, విజయవాడ-1	250 00
" సంపర నరసింహారావు, మల్లిఖార్జునపేట, విజయవాడ-1	250-00
కోళ్ళ పత్రికసంఘము, చిన్నమార్కెట్, విజయవాడ-1	216-00
శ్రీ గూంట్రు నారాయణ, చిట్టినగర్, విజయవాడ-1	200-00
" హనుమంతరాయ మార్కెట్ వచ్చిచేపల మహిళాసంఘం, విజయవాడ-1	200-00
" విజయవాడ డ్రైఫిష్ కంపెనీ, చిన్నమార్కెట్, విజయవాడ-1	200-00
జనాబ్ జలీర్‌ఖాన్, మస్కిషాన్, తారాపేట, విజయవాడ-1	200-00
శ్రీమతి గంధం సావిత్రమ్మ, ఆంజనేయపేట, "	150-00
జనాబ్ బాషుబేగ్, చిన్నమార్కెట్, "	150-00
శ్రీ కె. మల్లారెడ్డి, ఫ్రేజర్‌పేట "	150-00
" మారులీనినిమా, కాన్వెంట్‌వీధి, తారాపేట, "	125-00
" శ్రీనివాసమహల్, కొత్తపేట, "	125-00
" గుజ్జారి సింహాచలం, మార్కెట్‌పేట, "	116-00
" గుజ్జారి వాగేశ్వరరావు, చిట్టినగర్, "	116-00
" పణ్ణుల లారీట్రాన్సుపోర్టు, (క్రిష్ణ) "	116-00
" తమ్మిన పోతరాజు, చిట్టినగర్, "	116-00
" కొండేటి రత్తయ్య, ఇస్లాంపేట, "	116-00
జనాబ్ కరీంసాహెబ్, చిన్నమార్కెట్ "	101-00
శ్రీ రేకపల్లి పాండు, చిన్నమార్కెట్ "	100 00
శ్రీ శ్రీనివాస స్క్రాప్ డీలర్సు, యిస్లాంపేట "	116-00
శ్రీ రాజుపేట్టు అయిస్‌క్రీడర్సు, తారాపేట "	116-00
శ్రీ ఉప్పలపాటి రామచంద్రరాజు, చేనరుపేట "	116-00
" గుజ్జారి యెల్లారావు, చిట్టినగర్ "	58-00
" కాకా యిశ్వరరావు " "	58-00
" పొట్టూరి రామారావు " "	58-00
శ్రీ విజయలక్ష్మి కటింగ్ పేపర్ మర్చంట్స్, బ్రా॥ యం. వెంకటేశ్వరరెడ్డిగారు, గవర్నరుపేట, విజయవాడ	116-00
తాడేపల్లిగూడెం పట్టణ మునిసిపల్ వర్కర్సు యూనియన్ అధ్యక్షులు శ్రీ కాళ్ళ చంద్రరావుగారి ద్వారా 120 మంది ఇచ్చిన విరాళం	600-00
అనంతపురం విద్యార్థి, యువజన కార్యకర్తలు రిక్షాతొక్కి వసులైనవి విరాళంగా	161 00
ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి అధ్యక్షులు శ్రీ సి. నాగభూషణం సినీ ఆర్టిస్టు) ద్వారా రక్తకన్నీరు నాటకదళ సభ్యుల విరాళం	340 00
శ్రీ హకీముద్దీన్, హాకర్‌యూనైటెడ్ కమిటీ జనరల్ సెక్రటరీ, ఢిల్లీ ద్వారా	200 00
శ్రీ ఎన్ నాగిరెడ్డి ద్వారా(కడప)	
శ్రీ పట్టుపోగుల ఓబులేసు	10-00
" " వెంకటేసు	10-00
" వలమరు పెదనాగేసు	10-00
" మోకుకూరి చౌదయ్య	5-00
" పట్టుపోగుల రిమణయ్య	5 00
" ఎమ్. చంచయ్య, కోవూరు	20-00
బొమ్మిడాల బ్రదర్స్ కంపెనీ గుంటూరువారి ద్వారా	
శ్రీ జె. కృష్ణారావు	7-00
" వి. కోటిరెడ్డి	10-00
" డి. ఎస్. పద్మనాభం	10 00
మునిసిపల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, చిలకలూరిపేట	8-37
శ్రీ కొంకి వీర్రాజు, సెక్రటరీ సిగార్ మజ్దూర్ యూనియన్ మండపేట ద్వారా	58-00
" సెక్రటరీ కాకా కమిటీ వీరినగర్, నల్గొండద్వారా	120-00
శ్రీమతి ఆర్ సామిత్రీదేవి, హైదరాబాద్	50-00
మొత్తం	45,707-34
బట్టలు : 10 వ తేదీ ప్రకటించినవి	29,726
విజయవాడ సౌత్ సెంట్రల్ రైల్వే వర్కర్స్ యూనియన్	26
మొత్తం	29,752
బియ్యం : 10 వ తేదీ ప్రకటించినవి	4,813 కిలోలు
మొత్తం	4,813 కిలోలు

మీ విరాళాన్ని వెంటనే పంపించండి!

అభివందనాలతో
కన్వీనర్

25 ఏళ్ళ క్రితం నేడు

విశాలాంధ్ర

గురువారం డిసెం 11 1952

నెహ్రూ ప్రకటనను బలపరచాలి

మద్రాస్, డిసెంబరు 10

విశాలాంధ్ర ప్రాంతాలలో ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి సంసిద్ధతను వెలిబుచ్చుతూ ప్రధాని కౌన్సిలర్‌లో ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనను ఆంధ్ర ప్రజలంతా ఐక్య కంఠంతో బలపరచాలని పిలుపిస్తూ ఆంధ్ర కమ్యూనిస్టు కమిటీ నేడొక ప్రకటన చేసింది.

"ఆంధ్ర ప్రజలారా! ఆంధ్రరాష్ట్ర నిర్మాణం మీ చేతుల్లోనే ఉంది. అలసిందక ముందంజ వేయండి" అని ఈ ప్రకటన వివర పిలుపు యిచ్చింది

గుంటూరు నగరంలో 1942 నాటి దృశ్యాలు

గుంటూరు, డిసెంబరు 10

నేడు గుంటూరు నగరమంతటా బ్రహ్మాండమైన హర్తాల్, పర్యాయిల కార్మికుల సమ్మె జరిగింది. పొట్టి శ్రీరాములుగారి నిరశన దీక్షకు సానుభూతిగా వేలాది పట్టణ పౌరులు, రోడులలో ప్రదర్శనలు నిర్వహించుతూ తమ రాష్ట్ర దీక్షను చాటారు. 1942 నాటి దృశ్యాలు జ్ఞప్తికి తెచ్చేలా ఉంది ఊరేగింపు

ఆదాయ వనరులనుండి గరిష్ట వాటాకై కేరళప్రభుత్వ ప్రయత్నం

తిరువనంతపురం సమావేశంలో ఏకాభిప్రాయం

తిరువనంతపురం, డిసెంబరు 10

కేంద్రం నుండి వనరులలో గరిష్టవాటాను రాబట్టడానికి ఏడవ ఆర్థిక కమిషన్ ముందు బలమైన ప్రతిపాదనలు చేయాలని నిన్న యిక్కడ జరిగిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, అనధికారుల సమావేశం ఏకాభిప్రాయం వ్యక్తం చేసింది.

ఈ సమావేశాన్ని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఎ. కె. ఆంటోనీ ఏర్పాటు చేశారు.

సమావేశంలో ఈ సూచనలు వచ్చాయి. ఎక్కువ గ్రాంట్లు, ఎక్సైజుసుంకంలో రాష్ట్ర వాటా రెట్టింపు, సామాజిక సర్వీసుల రంగంలో పురోగతిపైన ఎక్కువ మొగ్గు, అమ్మకపు పన్ను రద్దుకు, మద్యపాన నిషేధానికి వ్యతిరేకత, అన్ని అప్పుల రద్దు, విదేశీమారక సంపాదనలో రాష్ట్రానికి వాటా.

రాష్ట్రానికి ఎక్సైజు సుంకం కేటాయింపులను పెంచాలని, ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు సహాయ గ్రాంట్లను పెంచాలని, రాష్ట్రప్రభుత్వం బలమైన ప్రతిపాదనలు పెడుతుందని ముఖ్యమంత్రి శ్రీఆంటోనీ చర్చను ముగింపజేస్తూ అన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల పునర్వ్యవస్థీకరణను సంబంధించి మరింత సహాయం కోరుతూ కనబరచాలని ఆర్థిక కమిషన్ ముందు వాదిస్తామని ఆయన అన్నారు.

రాష్ట్రం వచ్చే ఐదు సంవత్సరాలలో ఎదుర్కొనవలసిన సమస్యలకు పరిష్కారం ఆర్థిక కమిషన్ అవార్డులో వుంటుందనీ, గత ఆర్థిక కమిషన్ అవార్డు, కొన్ని సందర్భాల్లో రాష్ట్రానికి ప్రయోజన కరముగానూ, కొన్ని సంవత్సరాల్లో అశించిన దాని కన్నా తక్కువ వుందనీ ముఖ్యమంత్రి అన్నారు.

ప్రకృతి వైపరీత్యాల ధాటిని రాష్ట్ర ప్రభుత్వమే భరించవలసి వస్తూందనీ, వీనిని భారీయ విపత్తుగా పరిగణించి తగిన సహాయం అందచేయాలని ఆయన అన్నారు. ఇందు నిమిత్తం చేసినహామీలను ప్రణాళికేతర సహాయంగా వుండాలని ఈ అంశాన్ని తిరిగి పరిశీలించటం అవసరమని శ్రీ ఆంటోనీఅన్నారు.

540 కిలోమీటర్ల సముద్ర తీరం కోతను నివారించేందుకు కూడా రాష్ట్రానిసహాయాన్ని పొంది తీరాల

కృష్ణా, గుంటూరుజిల్లాల్లో 1½ లక్షల ఎకరాల్లో ఉప్పునీరు : మంత్రి శ్రీ మండలి వెల్లడి

రేపల్లె, డిసెంబరు 10

ఉప్పెన వల్ల కృష్ణాజిల్లాలో బంటుమిల్లి, గుంటూరుజిల్లాలో రేపల్లె తాలూకాలో 1 లక్ష 50 వేల ఎకరాలు ఉప్పు నీటితో నిండిపోయాయని మంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు వెల్లడించారు.

రేపల్లె తాలూకాలోని మూళ్ళగుంట, కొత్తపాలెం, నిజాంపట్నం, రేపల్లెలలో హెలికాప్టర్‌లో ఎగ్జిబిచిన అనంతరం ఆయన పై విషయం తెలిపిరు.

ఉప్పునీటితో నిండిన పొలములు, 2 సంవత్సరాల వరకు పనికిరావని, అయితే ఎకరానికి 2 టన్నులు జిప్సం పోతిని వేయడం ద్వారా వాటిని పనికివచ్చేట్టు చేయవచ్చని ఆయన పేర్కొన్నారు.

పాడిపశువులు కొనుగోలుకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని, పశువులు దెబ్బతిన్నవారికి పరిహారం చేయడం జరగుతుందని ఆయన తెలిపారు.

పోలీసులచే మృతదేహాల తొలగింపు

రేపల్లె తాలూకా నిజాంపట్నం, ముత్తేపల్లి తదితర ప్రాంతాలలో కాల్వల ద్వారా కొట్టుకొచ్చిన మానవ, జంతు కళేబరాలను రేపల్లె సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. వి. సుబ్బయ్య, ఎస్.ఐ. దొడ్డా, నాలాయి అప్పారావు పోలీసులు వాటిని ఖననం చేస్తున్నారు.

లంకల రైతాంగం చేయవలసిన కార్యక్రమాలు

రేపల్లె తాలూకా లంకల గ్రామాలలో ఇంటర్నల్ పునరుద్ధరించనందువల్ల రైతాంగమే ముందుకువచ్చి తమ పొలాలకు నీరు రాకుండా కొనడం, విద్యుత్‌లైనులు మరమ్మత్తు చేయడం తదితర కార్యక్రమాల్లో పెద్దయెత్తున పాల్గొన్నారు.

లంకలకు విద్యుత్ సరఫరా వెంటనే పునరుద్ధరించకపోతే పంటకొస్తున్న తొటలు, మిగిలిన పనుపుతోటలు దెబ్బతింటాయి ప్రమాదం వుంది. ఇక్కడ ఇంతవరకు విద్యుత్ పునరుద్ధరించలేదు.

మిగిలిన గ్రామాలకన్నా కరెంటుమోటార్ల ఆధారంగా వ్యవసాయం చేసే లంక గ్రామాలు పెనర్లంక, పెనుమంక, చింతపెంట, తక్కెలపూడి, కిష్కింధపాలెం, జువ్వలపాలెం, తిప్పలకట్ట, పొత్తాడ్లంక, వెల్లటూరు, పెదపులిపర్రు, గొరికపూడి, తదితర గ్రామాలు విద్యుత్ సరఫరాను త్వరగా పునరుద్ధరించక పోయినట్లయితే యింకా ఎక్కువ నష్టం సంభవించే ప్రమాదముందని రైతులు భయపడుతున్నారు.

అడవులదీవి ప్రజల దీనావస్థ

రేపల్లె తాలూకాలో మారుమూల నున్న అడవులదీవి, దానిక్రింద వున్న చిన్న పల్లెలలో తాలూకా సహాయ కార్యక్రమాల స్పెషల్ ఆఫీసర్ శ్రీ పి. అబ్బన్న, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మేకా రామకోటేశ్వరరావు, తాలూకా కాంగ్రెసు నాయకులు శ్రీ పాలుగుమ్మి సుబ్బారావు పర్యటించి అక్కడి ప్రజల పరిస్థితిని తెలుసుకున్నారు.

ఈ ప్రాంతం ఉప్పెన తాకిడికి గురయి నందున భూములన్నీ ఉప్పునీటితో నిండిపోయాయని అక్కడి ప్రజలు తెలిపారు. ఇళ్ళు నిర్మించుకొనేందుకు తక్షణ వెంటనే సహాయం అందజేయవలసిందిగా వారు కోరారు.

పాప్యులర్ సూపర్‌మార్కెట్ గ్రూపు విరాళం

విజయవాడ, డిసెంబరు 9

పాప్యులర్ సూపర్‌మార్కెట్ గ్రూపు సంస్థల అధ్యక్షులు శ్రీ చుక్కపల్లి పిచ్చయ్య తుపాను బీభత్సానికి గురయిన ప్రాంతాలలో జనతా హాస్పిటల్ నిర్వాహకులు చేస్తున్న అత్యుత్తమ కృషికి తోడ్పాటుగా మందులు యింకా వైద్య ఖర్చుల నిమిత్తం రు 1000 విరాళంగా ఇచ్చారు.

జనతా హాస్పిటల్ అభివృద్ధిని కాంక్షిస్తూ మరో రు 500 విరాళం కూడా ఇచ్చారు.

(వి. వి.)

యు. జి. సి. వేతనాల అమలుకై మంగళగిరి లెక్చరర్ల సమ్మె

మంగళగిరి, డిసెంబరు 10

యు. జి. సి. వేతనాలు అమలు జరపాలని కోరుతూ మంగళగిరి డిగ్రీ కళాశాల లెక్చరర్లు శ్రీ వెనిగళ్ల పాపయ్య, శ్రీ జంజనం మంగయగారి, సి. కె. జూనియర్ కాలేజీ లెక్చరర్లు మొన్నటి నుండి సమ్మె చేస్తున్నారు.

విద్యార్థులకు పరీక్షలు త్వరలో జరగనున్నందున యిటీవల తుపాన్ మూలంగాను తిరిగి ఈ సమ్మె వల్లను కాలేజీల్లో సమస్యలు జరగటంలేదని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. యు. జి. సి. వేతనాలు అమలు జరపవలసిందిగా విద్యార్థులు కూడా కోరుతున్నారు.

రీలోకలైజేషన్ దరఖాస్తులు పంపాలని శ్రీ ఎం. నాగిరెడ్డి విజ్ఞప్తి

గుంటూరు, డిశంబరు 10

నాగార్జున సాగర్ కుడికాల్వ రీలోకలైజేషన్ పర్యవేక్షణ కమిటీ ద్వితీయ సమావేశం రేపు 14వ తేదీ ఉదయం 9 గంటలకు నాగార్జున సాగర్ హిల్ కాలనీలో జరుగుతుంది. రీలోకలైజేషన్‌కు యింతవరకు సేజర్ కాల్వ ప్రాంతపరిధిపై వివిధ గ్రామాల నుండి వచ్చిన దరఖాస్తుల వివరాలను తెలుపుతూ, ఇంకా రావలసివున్న దరఖాస్తులను రైతు సంఘ కార్యకర్తలు కదిలి దరఖాస్తులను సేకరించి వెంటనే పంపవలసిందిగా నాగార్జున సాగర్ కుడికాల్వ రీలోకలైజేషన్ పర్యవేక్షణ కమిటీ సభ్యులు శ్రీ మందవాటి నాగిరెడ్డి (ఎం. ఎల్. ఎ.) ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఇంతవరకు 1461 ఎకరాలకు సంబంధించి అనుమానాస్పదమైన మేజర్ 118, తంగెడమేజర్ 116, రామాపురం 90, రైతు మేజర్ 74, గొట్టిముక్కల 34, తేనాపల్లి 2, అమరావతి 51, గోరంట్ల మేజర్ 231 ఎల్ 6, యు ప్రకాశం 26, గార్లపాడు 5, గుండ్లపాడు 8 మొత్తం 532 దరఖాస్తులు కమిటీకి చేరాయని ఇనిగళ మరికొన్ని తనకు కొన్ని నేరుగా చేరాయని శ్రీ మందపాటి నాగిరెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

దరఖాస్తులు క్రమంగా సర్వే నెం, విస్తీర్ణం: మేజర్, మైనర్, పూర్తి నెంబర్లు వివరాలతో పంపాలనీ విజ్ఞప్తి చేసినందున 14వ తేదీ వరకు పంపవలసిందిగా శ్రీ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

వెంగళరావు

(1 వ పేజీ తరువాయి)

సహాయాన్ని పొందవచ్చునని కూడా ఆశిస్తున్నామని శ్రీ వెంగళరావు తెలిపారు.

కోళ్ళు, పందులు పంపకానికి సంబంధించి రైతులకు సహాయాన్నిచ్చిన రైతులఅభివృద్ధి ఏజెన్సీ తరఫాలో అందచేయటం జరుగుతుందన్నారు. కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో చిన్న రైతుల అభివృద్ధి ఏజెన్సీ కార్యకలాపాలను పొడిగించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. ఈకార్యకలాపాలను కేంద్ర ప్రభుత్వం అవసరంగాకోటిహాపాయలుంటుందనుకుంటే పెట్టుబడిపెట్టుతుందని భావిస్తున్నారు.

కలెక్టర్లకు ఆదేశాలు

పైన పేర్కొన్న తీరులో సహాయాన్ని అందజేసే కార్యక్రమం ప్రారంభించేందుకు శ్రీ వెంగళరావు పేర్కొన్నారు.

కలెక్టర్, అధికార యంత్రాంగం తమ పరిధులు వుంచేయాలని అన్నిమంత్రిత్వ శాఖల కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేయటం జరిగిందన్నారు. పైన పేర్కొన్న కార్యక్రమాలు అమలు కార్యరూపం పూర్తిగా కలెక్టర్లే పైననే ఉంటుందని, వారికి అయా శాఖల అధికారులు సహాయాన్ని అందచేస్తారని తెలిపారు.

ప్రభుత్వం ప్రకటించిన సహాయ చర్యలను పూర్తిగా వినియోగించుకుని సాధ్యమైనంత త్వరలో పునరావాస పొందవలసిందిగా దెబ్బతిన్న ప్రాంతాల ప్రజలను శ్రీ వెంగళరావు [illegible] చేశారు.

ముఖ్యమంత్రి రోజు ఏర్పాటుచేసిన ఉన్నతాధికారుల సమావేశంలోపాల్గొన్నట్లు అయన తెలిపారు.

ఇంతవరకు పారిశ్రామిక, వాణిజ్య ప్రతినిధులతో జరిపిన బహిరంగ చర్చల ద్వారా కమిటీ నిర్దిష్ట మయిన సిఫారసులు రాలేదు. త్వరితగతిన పారిశ్రామికాభివృద్ధికి, లైసెన్సింగ్ పద్ధతికి సడలింపు చెప్పవలసిందిగా పరిశ్రమలతో ఒక వ్యవస్థను సూచించినట్లు అయన చెప్పారు.

విద్యుదుత్పత్తి పై యీ సంవత్సరానికి 10 వేల టన్నులు, వచ్చే సంవత్సరానికి 3 వేల టన్నులు, మూడవ సంవత్సరానికి 2 వేల టన్నులు కోటా నిర్ణయించి, మూడు సంవత్సరాల వరకు విద్యుదుత్పత్తి పనులు ఎగుమతిపై నిషేధాన్ని తొలగించినట్లు చెప్పారు. ఆ గడువు తర్వాత ఎగుమతి అనుమతించబడదని తెలిపారు. వివిధ కేంద్రాల్లో ఎత్తైనజాలియిరెన్సు నిమిత్తం విమానం ద్వారా సమయం రవాణా సముదాయాలను నెలకొల్పేందుకై పథకం రూపొందించినట్లు చెప్పారు.

దినసరి కూలీలు, ఎగుమతుల చీఫ్ కంట్రోలర్ అధికారాన్ని, విశేషాధికారిని రాష్ట్ర స్థాయి అధికారులతో అధిక సంఖ్యకేసులు పరిష్కరించేట్లు చూడబడుతుందని అన్నారు.

ఒకే పనికోసం వివిధ సంస్థల ద్వారా కృషి చేయవలసిన ప్రస్తుతం వున్న క్లిష్టమైన లైసెన్సింగ్ విధానం సులభతరం చేయబడుతుంది.

ప్రస్తుత ఎగుమతి - దిగుమతి విధానం దళారీ క్రింద రూపొందించబడిందనీ, అప్పుడు విదేశీ మారకం పరిస్థితి చాలా క్లిష్టంగాఉండేదనీ, మొదటిదశలో విదేశీమారకం పరిస్థితిపై ప్రతిఅనుమానాలకు ఒకసారి, తర్వాత సంవత్సరానికి ఒకసారి సమీక్షించే వారని తెలిపారు.

పరిస్థితి యిప్పుడు బాగా అభివృద్ధి చెందిందనీ సులభతరంగా వుందని అన్నారు.

కప్పలకాళ్ళ ఎగుమతిని నిషేధిస్తారని పత్రికలలో వచ్చిన వార్తపై వ్యాఖ్యానించేందుకు ఆయన నిరాకరించారు. రబ్బరు ఫ్లోర్ ధరలను పునర్వ్యవస్థీకరిస్తారా అని ప్రశ్నించగా, వచ్చే సంవత్సరం మార్చి నెలాఖరుకు రబ్బరు ధరల పరిస్థితిపై సమీక్షించాలని నిర్ణయించినట్లు అయన తెలిపారు.

ముడిసరుకులు, యంత్ర పరికరాలు విడిభాగాల దిగుమతి అవకాశాలు

ఎగుమతి, దిగుమతి విధానం పునర్వ్యవస్థీకరణలో కల్పించ డతాయని డాక్టర్ అలెగ్జాండర్ వెల్లడి

కొచ్చిన్, డిసెంబరు 10

ప్రస్తుత దిగుమతి ఎగుమతి విధానం పునర్వ్యవస్థీకరించినప్పుడు పరిశ్రమం అవసరాలకు వారిగ్రాయిక ముడి సరుకులు, యంత్రసామగ్రి, విడిభాగాల దిగుమతికి దారి వంతం చెయ్యబడుతుందని కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి ఎగుమతి, దిగుమతి విధానంలో తగిన మార్పులనిపిస్తున్నారై కేంద్రప్రభుత్వం నియమించిన కమిటీ చైర్మన్ డాక్టర్ పి. సి. అలెగ్జాండర్ నేడు సూచన ప్రాయంగా తెలియ జేశారు.

చిన్న తరహా పరిశ్రమల రక్షణకు విఘాతం కలిగించే యంత్ర పరికరాల దిగుమతిని అనుమతించేది లేదని యిక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో అలెగ్జాండర్ చెప్పారు.

ప్రస్తుతం ఏడేళ్ల మారకద్రవ్యం నిలవలు సుమారు 40 కోట్ల వరకు వున్నవి పరిస్థితి ఎగుమతి, దిగుమతి విధానాలను పునర్వ్యవస్థీకరించాలని ప్రభుత్వం భావిస్తోంది.

1976-77 లో భారతదేశ ఎగుమతులు రు. 5,134 కోట్లు వున్నాయనీ, ప్రస్తుత సంవత్సరం తొలి అర మాసాల్లో ప్రపంచ వాణిజ్య నిరాకరణ రేటు పెరుగుదల 7 శాతమే వుండగా, మనదేశం నిరాకరణ ఎగుమతి రేటు పెరుగుదల 11 శాతం వుందనీ తెలిపారు.

అదుపులో సత్యంతో కూడిక కమిటీ [illegible], అహమ్మదాబాదు, మద్రాసు, బెంగుళూరు, కొచ్చిన్‌లలో సమావేశాలు జరిపింది. కమిటీ కలకత్తా, కాన్పూరు, బొంబాయిలలో మరో మూడు సమావేశాలు జరిపి, అనంతరం వచ్చే జనవరి నెల మధ్యలో ప్రభుత్వానికి సిఫార్సులను అందచేస్తుంది.

ఇంతవరకు పారిశ్రామిక, వాణిజ్య ప్రతినిధులతో జరిపిన బహిరంగ చర్చల ద్వారా కమిటీ నిర్దిష్ట మయిన సిఫారసులు రాలేదు. త్వరితగతిన పారిశ్రామికాభివృద్ధికి, లైసెన్సింగ్ పద్ధతికి సడలింపు చెప్పవలసిందిగా పరిశ్రమలతో ఒక వ్యవస్థను సూచించినట్లు అయన చెప్పారు.

ఎగుమతి చెల్లింపుపై యీ సంవత్సరానికి 10 వేల టన్నులు, వచ్చే సంవత్సరానికి 3 వేల టన్నులు, మూడవ సంవత్సరానికి 2 వేల టన్నులు కోటా నిర్ణయించి, మూడు సంవత్సరాల వరకు విడుగుడు చొవకర్ర ఎగుమతిపై నిషేధాన్ని తొలగించినట్లు చెప్పారు. ఆ గడువు తర్వాత ఎగుమతి అనుమతించబడదని తెలిపారు. వివిధ కేంద్రాల్లో ఎత్తైనజాలియిరెన్సు నిమిత్తం విమానం ద్వారా సమయం రవాణా సముదాయాలను నెలకొల్పేందుకై పథకం రూపొందించినట్లు చెప్పారు.

దినసరి కూలీలు, ఎగుమతుల చీఫ్ కంట్రోలర్ అధికారాన్ని, విశేషాధికారిని రాష్ట్ర స్థాయి అధికారులతో అధిక సంఖ్య కేసులు పరిష్కరించేట్లు చూడబడుతుందని అన్నారు.

ఒకే పనికోసం వివిధ సంస్థల ద్వారా కృషి చేయవలసిన ప్రస్తుతం వున్న క్లిష్టమైన లైసెన్సింగ్ విధానం సులభతరం చేయబడుతుంది.

ప్రస్తుత ఎగుమతి - దిగుమతి విధానం దళారీ క్రింద రూపొందించబడిందనీ, అప్పుడు విదేశీ మారకం పరిస్థితి చాలా క్లిష్టంగాఉండేదనీ, మొదటిదశలో విదేశీమారకం పరిస్థితిపై ప్రతిఅనుమానాలకు ఒకసారి, తర్వాత సంవత్సరానికి ఒకసారి సమీక్షించే వారని తెలిపారు.

పరిస్థితి యిప్పుడు బాగా అభివృద్ధి చెందిందనీ సులభతరంగా వుందని అన్నారు.

కప్పలకాళ్ళ ఎగుమతిని నిషేధిస్తారని పత్రికలలో వచ్చిన వార్తపై వ్యాఖ్యానించేందుకు ఆయన నిరాకరించారు. రబ్బరు ఫ్లోర్ ధరలను పునర్వ్యవస్థీకరిస్తారా అని ప్రశ్నించగా, వచ్చే సంవత్సరం మార్చి నెలాఖరుకు రబ్బరు ధరల పరిస్థితిపై సమీక్షించాలని నిర్ణయించినట్లు అయన తెలిపారు.

పక్కా భవనాల నిర్మాణానికి నిర్ణయం

హైదరాబాద్, డిసెంబరు 10

ఇటీవల సంభవించిన తుపాను, ఉప్పెనల వల్ల తీవ్ర నష్టం సంభవించిన పునర్వ్యవస్థీకరణ కల్పించే పక్కా భవనాలను నిర్మించాలని భావిస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు కడ్డ ప్రకటించారు.

పాఠశాలలు, కమ్యూనిటీ హాళ్ళగానూ, అత్యవసర పరిస్థితులలో తుపానుసంభవించిన ప్రజలకు రక్షణ కల్పించేందుకు ఈ భవనాలను వినియోగించవచ్చునని అయన అన్నారు.

ఇందుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి దాదాపు కోటి రూపాయలను కేటాయించి నున్నట్లు అయన తెలిపారు.

క్లిష్ట తరమైన తమనిని పూర్తి చేయటంలో సేవాసంస్థల భాగస్వామ్యాన్ని ముఖ్యమంత్రి అహ్వానించారు. ఉప్పెనకు గురైన గ్రామాలలో ఇందుకు సంబంధించి నిర్దిష్ట ప్రతిపాదనలతో ఏ సంస్థ అయినా ముందుకు వస్తే అందుకయ్యే ఖర్చులో సగ భాగాన్ని తాను విడుదల చేయగలనని అయన చెప్పారు.

అభ్యర్థుల రాజకీయ నడవడిక పరిశీలనపై జ్యోతిబాసు వివరణ

కలకత్తా, డిసెంబరు 10

కేంద్ర ప్రభుత్వ సర్వీసులకు సంబంధించిన అభ్యర్థుల రాజకీయ నడవడిక, యితర విషయాలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించటం సాధ్యం కాదని గతంలో తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర మంత్రి వర్గం పునరుద్ఘాటించిందని ఆ విషయాన్ని త్వరలో కేంద్ర హోం మంత్రికి తెలియచేస్తానని వామపక్ష బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు నిన్న తెలియ జేశారు.

ఈ విషయంపై ఢిల్లీలో ఇటీవల కేంద్ర హోంమంత్రి శ్రీచరణ్‌సింగ్‌తో జరిపినచర్చల వివరాలను మంత్రి వర్గానికి తెలియజేశానని అయన అన్నారు.

పోలీసు బలగాలలో, సైన్యంలో జోక్యం జరగటానికి అక్కడి పార్టీ యూనిట్‌ను ఏర్పాటు చేయటానికి మార్క్సిస్టు పార్టీ ప్రయత్నిస్తున్నదని ఇటీవల కేంద్రం జారీ చేసిన సర్క్యులర్‌ను హోంమంత్రి దృష్టికి తీసుకువచ్చానని శ్రీ బాసు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తొలుత సర్క్యులర్ జారీ అయిందేనని తెలిపానని, ప్రస్తుతం ఈ సర్క్యులర్‌ను జారీ చేయవలసిన అవసరం ఏమి వచ్చిందని అడిగానని అన్నారు.

బంగ్లాదేశ్ డిప్యూటీ సైనిక శాసన అధికారి పదవి రద్దు

ఢాకా, డిసెంబరు 10

బంగ్లాదేశ్ డిప్యూటీ సైనిక శాసనాధికారి పదవిని రద్దుచేస్తూ అధ్యక్షులు జియాపూర్ రహమాన్ నిన్న ఉత్తర్వు జారీచేశారు.

సలహామండలి 8 మంది సభ్యులను యిద్దరు డిప్యూటీ సలహాదారులను నియమిస్తూ తన సలహా మండలిని విస్తృత పరిచారు.

డిప్యూటీ సైనిక శాసనాధికారి పదవిలో వున్న రిటైర్ అడ్మిరల్ మొషర్‌ఫ్ హుసేన్ ఖాన్ మునుపటి హుదిరిగానే సైనికాధికార ప్రధానాధికారిగా కొనసాగుతారు. సలహామండలికి 8 మందిని నియమించి, దర్శించి లొంగించి [illegible] 23 [illegible] కొన్నారు. [illegible] మేజర్ [illegible] ఇమామ్, లెఫ్టినెంట్ కర్నల్ ఎం. ఎ. [illegible] తీసుకున్నారు.

మల్బరీ తోటలు

కర్నూల్, డిసెంబరు 10

పట్టు పరిశ్రమను అభివృద్ధి చేయటానికి గాను 1979 మార్చి చివరికల్లా కర్నూల్ జిల్లా అళ్ళగడ్డ, ఆత్మకూరు, నందికొట్కూరులలో 220 హెక్టార్లలో మల్బరీ తోటలను పెంచాలని సంకల్పించారు. కడపు దాటిన ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమం క్రింద ఈ తోటలను పెంచనున్నారు.

మంగళగిరిలో గవర్నర్

మంగళగిరి, డిసెంబరు 10

గవర్నర్ శ్రీమతి శారదాముఖర్జీ గుంటూరుజిల్లాలోని తుపాను దాడికి గురైన ప్రాంతాల పర్యటనలో భాగంగా నేడిక్కడకు మంగళగిరి వచ్చారు. ట్రావెలర్స్ బంగళాలో అగి ప్రజల్ని కలుసుకుని యోగక్షేమాలు విచారించారు.

తుపానువల్ల సంభవించిన నష్టం, పునరావాస కార్యక్రమానికై తీసుకోవలసిన చర్యలగురించి వివిధ రాజకీయపార్టీలు, ప్రజా సంఘాలు గవర్నర్‌కు మెమొరాండాలు సమర్పించాలని పట్టుబట్టారు.

తాలూకా తుపాను బాధితుల సహాయక అఖిలపక్ష కమిటీ కన్వీనర్ శ్రీ నాగళ్ళ రాదుకృష్ణయ్య గవర్నర్‌కు మెమొరాండం ఇచ్చారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్టుపార్టీ, జనతా పార్టీ సభ్యులు కూడా మెమొరాండాలు ఇచ్చిన వారిలో వున్నారు.

గవర్నర్ వెంట జిల్లా కలెక్టరు శ్రీ కమల నాథన్, ఐ ఎ ఎస్. అధికారి శ్రీ మోహన్ కందా, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ శ్రీకాంతరెడ్డి వున్నారు.

ట్రావెలర్స్ బంగళాలో ఏర్పాటు చేసిన తుపాను బాధిత ప్రాంతాల మ్యాపును గవర్నర్ పరిశీలించారు.

గవర్నర్‌కు పొన్నూరు తా॥ రైతుల ఫిర్యాదు

నిడుబ్రోలు, డిసెంబరు 10

వ్యవసాయ కార్యకలాపాలకు తమకు ఏ విధమైన సహాయం యివ్వలేదని ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీమతి శారదాముఖర్జీకి గుంటూరుజిల్లా పొన్నూరు తాలూకా వ్యవసాయదారులు సంయుక్తంగా ఫిర్యాదు చేశారు.

తుపాన్ బీభత్సానికి గురైన ప్రాంతాలకు పర్యటిస్తూ సహాయ కార్యక్రమాల తీరుపై విచారణ జరుపుతూ పొన్నూరు వచ్చిన గవర్నరును చుట్టుపట్ల 40 గ్రామాల నుండి వచ్చిన రైతాంగం కలుసుకుని, తమకు వెంటనే ఉపశమనం సరఫరా చెయ్యవలసిందిగాను, ఎకరానికి రు. 500 సబ్సిడీ, రు. 1000లు 3 శాతం వడ్డీపై మూడు సంవత్సరాలలో తీర్చుకొనే వర్తకాపై రుణం యివ్వవలసిందిగాను విజ్ఞప్తి చేశారు.

నాగార్జునసాగర్ నుండి అదనంగా వచ్చే నీటిని, తుంగభద్ర డైరెక్టు కాలవతో కలపడం, ప్రత్యేక డైరెక్టు ఏర్పాటు చెయ్యవలసిందిగా ఆంధ్రప్రదేశ్ రూరల్ ఏరియర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. నాగేశ్వరరావు అందచేసిన మెమొరాండంలో కోరారు.

తుపానుకు నాశనం అయిపోయిన తమల పాకుల తోటలకు ఎకరానికి రు. 5 వేలు సబ్సిడీ, మరో రు. 5 వేలు రుణం యివ్వవలసిందిగాను, చెరకు ఉత్పత్తి దారులకు ఎకరానికి రు. 600 సబ్సిడీ, రు. 1000 రుణంగాను యివ్వవలసిందిగాను, ఎరువులు సరఫరా చెయ్యవలసిందిగాను, జనతా పార్టీ నాయకులు శ్రీ ఆర్. వి. చౌదరి విజ్ఞప్తి చేశారు.

ఇళ్లు పోయినవారికి రు. 3.4 కోట్లు సాయం

కృష్ణాజిల్లాలో ప్రభుత్వంచే

విజయవాడ, డిసెంబరు 10

రాష్ట్రంలో నవంబరు 19 వ తేదీన సంభవించిన తుపానులో తీవ్రనష్టానికి గురైన కృష్ణాజిల్లాలో ఇళ్ళు వెల్కోల్పోయిన వారికి రు. 3.4 కోట్లు ఎక్స్‌గ్రేషియాగా చెల్లించబడింది.

జిల్లాలో ఏర్పాటు చెయ్యబడిన సహాయ శిబిరాలలో వుండున్న 47,370 మంది ప్రజలలో 34,944 మందికి తాలూకాకు చెందిన వారు. వీరిలో అత్యధిక సంఖ్యాకులు తమ గ్రామాలకు తిరిగి వెళ్ళిపోయారు.

కలకత్తా ఈ స్టగ్స్ జోన్‌కు చెందిన రిలీఫ్ సొసైటీ దివి తాలూకా గ్రాండ్ మాడ గ్రామాన్ని ఎంపిక చేసుకొని, అక్కడ సహాయ కార్యకలాపాలు నిర్వహిస్తుంది.

ఆ సొసైటికి చెందిన 10 మంది బృందం తమ వెంట దుస్తుల్లు, వంటలు, చీరలు, బనీన్లు తుపాను బాధితులకు పంపిణీకై తెచ్చారు. వీరు ఆ గ్రామంలో నెలరోజులు వుండి, ఇళ్ళు, కమ్యూనిటీ హాలు నిర్మాణానికై వారు లక్షరూపాయలు ఖర్చు పెడతారు.

జూద గృహాలపై పోలీసుల దాడులు

విజయవాడ, డిసెంబరు 10

కర్నూల్, రిక్రియేషన్ క్లబ్ పేరిట జూదం నిర్వహించే గృహాలపై విజయవాడ పట్టణ పోలీసులు గత రెండు రోజులుగా దాడిచేసి 130 మంది వ్యక్తులను అరెస్టు చేశారు.

వీరిలో మొదలైన వారి రోజు రు. 2,565.25 లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఇప్పటికే 28 మంది పైకేసులనుకోర్టులో విచారించి జరిమానాలు విధించారు. మిగిలిన వారిపై కేసులు పెండింగ్‌లో వున్నాయి.

పోలీసులు దాడి చేసిన క్లబ్‌లలో కర్నూల్ అండ్ రిక్రియేషన్ క్లబ్, జనతా రీడింగ్ అండ్ రిక్రియేషన్ సెంటర్, కర్నూల్ అండ్ రిక్రియేషన్ సొసైటీ, లక్ష్మీ కల్చరల్ అండ్ లిటరీ సొసైటీ, [illegible] అండ్ కల్చరల్ అండ్ రిక్రియేషన్ సొసైటీ, [illegible] కల్చరల్ అండ్ రిక్రియేషన్ సొసైటీలు [illegible].

వింత శిశువు జననం

సూర్యాపేట, డిసెంబరు 10

నెల్లూరు జిల్లా, సూర్యాపేట తాలూకా [illegible] గ్రామంలో ఈ నెల 7వ తేదీన [illegible] అనే హరిజన [illegible] శిశువు జన్మించింది.

ఆ శిశువుకు తల, చేతులు మామూలుగానే వున్నాయి. అయితే కాళ్ళు లేకుండా పొట్ట క్రింద నుండి ఏడుగు రెండేసి [illegible] వుంది.

కాంగ్రెస్ పార్టీ చీలిక

(1 వ పేజీ తరువాయి)

శ్రీ త్రిపాఠీలను కార్యవర్గం రద్దుచేయమంటోంది.

అంటే వారిని కలుపుకోమంటు శ్రీ అర్, నిరాకరించి, కర్నాటక పద్ధతిలోనే దాటు ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలలో పార్టీ సభ్యులను శ్రీమతి ఇందిరాగాంధీతో సూచించి అదే పద్ధతి పేరిట ఎరిక్కూరించాలని పట్టుబట్టారు.

శ్రీ అర్స్ వైఖరిపట్ల సదరం వ్యక్తం చేయటంలో కార్యవర్గం ఏకాభిప్రాయంతో వున్నదా అన్న ప్రశ్నకు శ్రీ రాజు సమాధానమిస్తూ అది నా "అంచనా" అని పేర్కొంటూ తర్వాత సంతోషంగా లేరనటం కార్యవర్గ ఏకాభిప్రాయమే నని చెప్పారు.

కార్యవర్గ రిజర్వేషన్ యింకా చెల్లుబడి అయినప్పటికీ దీనిని ఏకోదంగా పరిష్కరించేందుకు శ్రీ చవన్ గాని శ్రీ త్రిపాఠీగాని పూర్ చేయకోరని శ్రీ రాజు తెలిపారు. అయితే శ్రీ అర్స్ కాబినెటులుంటే వారిని కలుపుకోవచ్చునని చెప్పారు.

మరో ప్రశ్నకు సమాధానమిస్తూన్న శ్రీ అర్స్ వైఖరిపట్ల శ్రీ చవన్, శ్రీ త్రిపాఠీలు యిద్దరూ కూడా సంతోషంగాలేరని అన్నారు.

ఈ రోజు సమావేశానికి శ్రీ కె. సి. పంత్ మినహా సభ్యులుగా వున్న వారు మాత్రమే హాజరయ్యారు. మొత్తం 20 మంది సభ్యులు పాల్గొన్నారు.

కర్నాటక సమస్యపై పరిష్కారానికి కాంగ్రెసు అధ్యక్షులు తీసుకున్న చర్యల పోరణి పట్ల శ్రీమతి గాంధీ అనుయాయులు యీరోజు సమావేశంలో తమ తీవ్ర అసమ్మతిని తెలియచేసినట్లు తెలియవచ్చిందన్నారు. సమస్య పరిష్కారానికి కార్యవర్గం నిర్మయానికి రాలేక పోవటానికి ఇదే ప్రధాన కారణమని అంటున్నారు.

విలేకరుల ప్రశ్నలకు శ్రీ వి. వి. రాజు సమాధానమిస్తూ భవిష్యత్తు కార్యవర్గ సమావేశానికి తేదీ ఏదీ నిర్ణయించలేదని చెప్పారు. ఏప్పుడే పరిణామాలు అధారంగా కాంగ్రెసు అధ్యక్షులు పరిస్థితిని పరిశీలిస్తారని అయన అన్నారు.

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు జరిపిన శ్రీ అర్స్‌పై క్రమశిక్షణ చర్యలకు సంబంధించి ప్రస్తుతం కొనసాగుతున్న చర్యల దృష్ట్యా శ్రీ అర్స్‌పై క్రమశిక్షణ కమిటీ చర్యను నిలుపు చేయటం జరిగిందని శ్రీరాజు తెలిపారు. పరిస్థితినిబట్టి యీ విషయాన్ని కాంగ్రెసు అధ్యక్షులు పరిశీలిస్తారని అయన అన్నారు.

కర్నాటక కాంగ్రెసు నాయకులను కలుసుకునేందుకు శ్రీ చవన్, శ్రీ త్రిపాఠీలు గాక యితరులను పంపించాలని సమావేశంలో శ్రీమతిగాంధీ అనుయాయులు కోరారని, అయితే దానిని ఆమోదించటం జరగలేదని శ్రీ రెడ్డి అనుయాయులోకు తెలియచేశారు.

పరిస్థితి ప్రతిష్టంభనగా వున్నదని అయన పేర్కొన్నారు.

గవర్నరు

(1 వ పేజీ తరువాయి)

యువకులు పునరావాసం సహాయ కార్యక్రమాలను అమలుపర్చటంలో నిర్వహించుచున్నారని ఆ కార్యక్రమాలు సంతృప్తికరంగానే నిర్వహించబడుతున్నవని చెప్పారు.

వాణిజ్య వ్యాపారం అప్పులు వాయిదాలు తెల్లించాలని ఇస్తున్న నోటీసులు ఆలస్యం రేపుతుంటున్న చర్య రేమిటి అని అడగగా శ్రీమతి ముఖర్జీ ఈ విషయం తమ దృష్టికి ఇప్పుడే వచ్చినదని హైద్రాబాద్ వెళ్ళిన తర్వాత ముఖ్యమంత్రితో చర్చించగలనని అన్నారు.

దాదాపుందు సహాయ మందించుటలో అనికాక్లు దాగా పనిచేస్తున్నారని గవర్నరు అంటూ ప్రభుత్వము ప్రజలమధ్య సమన్వయం వుండి ఈ కార్యక్రమం కొనసాగాలని సూచించారు.

ఢిల్లీలో ఒక విదేశీ స్మగ్లర్ అరెస్ట్

న్యూఢిల్లీ, డిసెంబరు 10

దేశంలోకి రు. 8.5 లక్షలు విలువగల గడియారాలను, బంగారాన్ని దొంగ రవాణా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడన్న అరోపణపై ఇటలీకి చెందిన స్టంయిట్ స్టెవర్డ్ ఒకరిని నేడుదయం ఢిల్లీ విమానాశ్రయంలో అరెస్టు చేశారు.

ఆస్ట్రేలియా ఎయిర్ వేస్‌కు చెందిన గోవన్ని మర్కెట్ట



విజయవాడ
సర్కారిపాంతాలలో...
ప్రప్రథమంగా నిర్మించిన
భారీ హాయివర్ణ చిత్రం!
జితేంద్ర-శోభన్
సురేష్ ప్రొడక్షన్స్.....

దిల్‌దార్

నిర్మాత: డి.రామానాయుడు
దర్శకత్వం: కె.బాపయ్య
సంగీతం: లక్ష్మీకాంత్-ప్యారేలాల్
nvkr

నాగార్జున విశ్వవిద్యాలయం

పత్రికాప్రకటన

ఎం. ఏ; ఎం. కామ్; ఎం. ఎస్‌సి; ప్రివియస్ మరియు ఫైనల్ పైభాగాలుగా చదవటానికి ఈ విశ్వవిద్యాలయంచే మినహాయింపుపొందిన అభ్యర్థులనుండి 1-5-1978 నుండి ప్రారంభంకానున్న పరీక్షలకుదరఖాస్తులు కోరబడుతున్నవి. ఫైనులు లేకుండా దరఖాస్తులు స్వీకరించడానికి తుదితేదీ; 31-1-1978.

రిజిస్ట్రారు.



నేడే కొనండి! రు.11టు మాత్రమే!

ఎ.పి.యస్.యస్. ఇన్వెస్ట్‌మెంటు సర్టిఫికెట్లు-
26,254 బహుమతులు.
బహుమతుల విలువ రు.9,72,950టు

ఆంధ్రప్రదేశ్ సేవింగ్ & ఫైనాన్సు
బ్రాంచీలలో సంప్రదించండి!

రు 10,000/-విలువైన బహుమతులు గెలవండి. (ఉచిత ఎంట్రీ)

ఉచిత కంటెస్టుద్వారా రు. 10,000 విలువైన టెలివిజన్, స్కూటర్. ఫ్రాన్సిస్టర్, ఫాషనబుల్ చీరలు, వాచి, కెమేరా, మొదలగునవి పొందండి. ఇది కేవలం పాప్యులారిటీ.

ప్రశ్న: ఖాళీ గడులు 12 (పన్నెండు) నుండి 20(ఇరువది) వరకుగల అంకెలతో పూర్తిచేయండి. అన్నివైపులకూడినమొత్తం 48 (నలుబదినిమిది) రావాలి. ఒక అంకె ఒకసారి మాత్రం వాడాలి
ముగింపు తేదీ: 31-12-1977. సమాధానం: మీ సమాధానం సాదాకాగితంపై పూర్తిచిరునామాతో ఇంగ్లీషులేకహిందీలోపంపండి. ఒక కుటుంబంనుండి ఒక సమాధానం అంగీకరించబడును. నియమనిబంధనలనుసరించి ఒక్కొక్కపోటీదారు బహుమతి పొందుతారు. ప్రమోటర్ల నిర్ణయమే చివరిది మరియు చట్టబద్ధమైనది. లావాదేవీలు సంస్థలోనే తేల్చబడును. మొదటిచేరిన ఎంట్రీకి రు. 100/ అదనం. ఉచిత పరిశీలకు అడగండి.

The Advertisement Manager
SANYO (I) CORPORATION
3197, Dassan Street, Delhi.6

శ్రీ చరణ్ చిత్ర వారి

డిశంబర్
14
విడుదల!

చరిత్రహీనులు

దర్శకత్వం
కె.బాపయ్య

నిర్మాత
డి.రాజశేఖరరెడ్డి

విజయా రిలీజ్ VIJAYA

గిలిబాబు సమర్పించు జయభేరి ఆర్ట్ పిక్చర్స్



డిసెంబర్
23
విడుదల!
ఉదయం
ఆటతో

వేపచెట్టుక్రింద

సినిమా సోగ్గు

కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: కొమ్మినేని నిర్మాతలు: మాగంటి వెంకటేశ్వరరావు, అన్నంగి నాగేశ్వరరావు

సంగీతం: చక్రవర్తి, కెమెరా: దేవరాజ్, మాటలు: జంధ్యాల, ఎడిటింగ్: కందస్వామి, ఆర్ట్: రాజారావు, నృత్యం: రాజు-శేషు, స్టంట్: సాంబశివరావు, స్టిల్స్: సి.హెచ్. భీమప్రసాద్

సహనిర్మాతలు: యర్రాశేషగిరిరావు, జి.జి. సత్యనారాయణ

ఆర్ట్: తారకరామ ఫొటో: నవ నారక్ సైలెంట్: శ్రీ తారకరామ మైసూరు: ప్రసాద్ మూవీస్

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ప్రింట్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: సి. రాఘవాచారి, ముద్రణ: విశాలాంధ్ర ప్రెస్ విజయవాడ R No. 3118/57

విదేశీ రాజులచే బౌద్ధ, బ్రాహ్మణ మతావలంబన

క్రీ. పూ. మూడవ శతాబ్దం నుంచి క్రీ. శ. మూడవ శతాబ్దం వరకు ఒక మహా సామ్రాజ్యాన్నేలిన శాతవాహనుల కాలంలో యవనులని పిలువబడే గ్రీకులూ, శకులని పిలవబడే ఎథ్నియన్లూ వంద యాత్రలు జరిపి, సొంత రాజ్యాలు స్థాపించుకొన్నారు. వారికి శాతవాహనులకూ మధ్య యుద్ధాలు జరుగుతూ ఉండేవి. ఒకరి ప్రాంతం మరొకరు స్వాధీనపరచుకొనేవారు. ఒకరిపై ఒకరు విజయాలు సాధించేవారు.

యవనులు, శకులు మతాలు వేరు; ఆచారాలు వేరు; సాంప్రదాయాలు వేరు. అయినా విదేశాలనుంచి వచ్చిన వీరు, మనం దేశంలో తమ స్థానాన్ని గట్టిపరచుకొనేందుకు, ఆక్రమించిన రాజ్యాన్ని రక్షించుకొనేందుకు ఒక సాహసోపేతమైన విధాన మవలంబించారు. అనాడు మన దేశ ప్రజలు అవలంబించే మతాలను వారవలంబించారు. ఉదాహరణకు, దేనుకాకట అనే నగరాన్ని కేంద్రంగా చేసుకొని రాజ్యమేలిన యవనులు బౌద్ధమతాన్ని అవలంబించారు. వారిలోకొందరు ఇంద్రాగ్ని దత్తుడనీ, ధర్మదేవుడనీ, ధర్మరక్షితుడనీ పేర్లు పెట్టుకున్నారు. ఇంటి పేర్లు సింహాధ్యాయ, ధర్మాధ్యాయ, యశోవర్ధన వగైరా. దేనుకాకటలో స్థిరనివాస మేర్పరచుకున్న గ్రీకు వర్తకులు, కార్లేపర్వతమున్న ఒక బౌద్ధారామానికి ప్రాకారంతో పాటు ఒక గ్రీకు పౌరాణికుని విగ్రహాన్ని దానం చేశారట. వారి బౌద్ధమతావలంబన ఎంత పరిపూర్ణమైనదంటే, అక్కడి బౌద్ధులు యవనులలో కలసి సంఘంగా బౌద్ధారామాలను దానధర్మాలు చేశారు.

శకుల విషయంకూడా అంతే. శకరాజులలో కొందరి పేర్లు సహాపాలుడు, వ్యవధదత్తుడు, రుద్రదమనుడు, యవనులు బౌద్ధాన్నే అవలంబించారుగాని, శకులు బౌద్ధంతోపాటు బ్రాహ్మణమతాన్నికూడా అవలంబించారు. వృషభదత్తుడుబ్రాహ్మణులనూ, బౌద్ధారామాలనూ కూడా దానాలుచేశారు. నాసిక్‌లో వున్నఒకశిలాశాసనాన్నిబట్టి మనకు లోపడేదేమంటె, వృషభదత్తుడుబ్రాహ్మణులనూ దేవతలనూ 16 గ్రామాలు దానం చేశారు. బ్రాహ్మణులకు 3 లక్షల గోవులిచ్చి, బంగారు నాణేలిచ్చి, ఒక యాత్రా స్థలాన్నీ దానం చేశారు. ఏనా ఒక లక్షమంది బ్రాహ్మణుల కతడు సంతర్పణలు చేసేవాడట. రుద్రదమనుడు శకరాజు లందరికీ అధిపతి. కొన్నాళ్ళు. తర్వాతి రాజైన లంబోదరుని తరవాత, అతని సామంతులూ తాము క్షత్రియులని నిలుచుకొనేవారు. మిగతావారు బ్రాహ్మణులు, వైశ్యులు. ఒక శక భక్తురు, అయిలు అనే పేరుగలవాడు, తాను బ్రాహ్మణుడని చెపుకొన్నాడు. రుద్ర దమనుడు తన కుమార్తెను వాకాటీపుత్ర శాతకర్ణి అనే శాతవాహన చక్రవర్తికిచ్చి పెండ్లి చేశాడు. మహా క్షత్రప అనే బిరుదుగల యీ రుద్ర దమనుడు తన కోశాధికారంలోని ధనాన్ని విశేషంగా ఖర్చుపెట్టి సుదర్శన సరస్సును బ్రహ్మాండమయిన తాము కట్టించాడు. దీని కయిన ఖర్చును పన్నుల ద్వారా గాని, నిర్బంధ పనుల ద్వారాగాని, పెట్టిచాకిరి ద్వారాగాని లభించలేదని అతడు గర్వంగా చెప్పుకొన్నాడు.

భారతదేశ సామాజిక వ్యవస్థలో యింత పరిపూర్ణంగా విలీనమైన విదేశీ రాజవంశం యిది ఉంది. అతనిపేరుగల నాణేలు నాసిక్, జున్నార్, కార్లే తోపులెంపి మొదలయిన చోట్ల కనుగొనబడ్డాయి.

వాకాటీపుత్ర శాతకర్ణి కాలంలో (క్రీ. శ 130 150) రుద్రదమనుడను శకరాజు మహాక్షత్రప బిరుదు దరించి తన రాజ్యాన్ని విస్తరించేందుకు ప్రయత్నించాడు. శాతవాహనులతో యుద్ధాలు నివారించడానికి అతడు తన కుమార్తెను శాతకర్ణికిచ్చి పెండ్లి చేశాడు.

26 వ చక్రవర్తి అయిన గౌతమీపుత్ర యజ్ఞశ్రీ (క్రీ. శ. 174-201) పరిపాలనం నుంచి చాలా ప్రాంతాలను తిరిగి వశపరచుకొన్నప్పటికీ, అతని తర్వాత రాజ్యమేలిన విజయ, చంద్రశ్రీ, మూడవ పులోమావి కాలంలో శక సేనలు మహారాష్ట్ర, అనంతపుర మొదలైన రాష్ట్రాలపై తిరిగి ఆధిపత్యం సంపాదించగలిగాయి.

ఉదాహరణకు ఇద్దరు మాదీ రాజమాతల సంగతే రీసుకుందాం. జైపూర్‌కు చెందిన విలాసవతి గాయత్రీదేవి, గ్వాలియర్‌కు చెందిన "దేవతా మూర్తి" విజయ రాజే సింధియా షా కమిషన్ ముందు సాక్ష్యమిస్తూ రీహార్ జైల్లో తాము పడ్డ బాధలను వర్ణించారు. భారత జైళ్ళ చిప్పగంజిని పోగొట్టి దానికి మరి వాళ్ళకర్హమైన ఫ్రెండ్ సువాసనం ద్రవ్యాలు లభించి పుంజుకోవాలనీ వాళ్ళ సాక్ష్యం ఇస్తుంటే గదిలో వున్న ప్రేక్షకులంతా పాపం పికపాటిగా కన్నీరు కరిపించారు.

పరమ పవిత్ర వంశానికి చెందిన ఈ ఇరువురు భద్రమహిళలు కాపీ పోసా మీరసు పోలులా కాదా అన్న విషయాన్ని కమిషన్ నిర్ణయిస్తుంది. దానిపై మేము వ్యాఖ్యానించవలసిన పనిలేదు. "తన ప్రజలయందు తన వైభవ సర్వస్వమైన దని రుజువైంది" (సరంజామా 15 టైట్స్ ఆఫ్ ఇండియా) అనే వ్యాఖ్యానించారు

"ఏ వైభవ" సర్వమ మైందనబడుతుందో శతాబ్దాల తరబడి సేవాకి ద్రోహం చేసి ప్రజలను నిలువుదోపిడీ చేసి సంస్థానాధిపతులు పోగుచేసుకున్న అపార సంపద పవిత్ర మైందన్న వైభవా దాన్ని ఎవరూ శాశ్వతమన్న వైభవా ఈ ప్రజాస్వామ్య భారతలో పైకం మాజీ రాజాలకు ఫ్యూడల్ అవశేషా శాశ్వతాలు ముట్టజెప్పడాన్ని అనుమతించాలన్న వైభవా ?

దేశంలోని మామూలు పట్టాలు తమ పవర్తించవు అన్న వైభవా లేకపోతజనాధారాలో 40 శాతం మంది దుర్భరదారిద్ర్యంతో క్రుంగుతుండగా మాజీ రాజాలను, రాజమాతలను అపార సంపద వారాశిలో ముంచి తేలించాలన్న వైభవా ?

ప్రజలు దేన్నైనా త్వరగా మరచిపోతారంటారు. కాబట్టి వీరికి పూసిన "అమరవీర పతకోగంతం"అనబడునంగు తేల్చడానికి కొన్ని వాస్తవాలను పరిశీలించి చెప్పవలసి వుంది.

బ్రిటిష్ వారిలో చేపలు రరిపిన వీరికి 1970 వరకు ఏమా వార్షిక రాజభరణాలు ఇచ్చారు. కీ॥ శే॥ సర్దార్‌పటేల్ చంపవల్ల అతి వారికి ఇవ్వడం జరిగింది. ఇతర పాలకులు లేని మరికొన్ని ఇతర విశేషసౌకర్యాలు కూడా వారికి కల్పించారు.

లక్షలు లక్షలు రాజభరణాలు

గ్వాలియర్‌కు చెందిన విజయవాజేసింధియా కుటుంబానికి ఏటా 25 లక్షలు చెల్లించారు. జైపూర్ గాయత్రీదేవికి 18 లక్షలు. పైగా ఈ డబ్బంతా పన్నులనుంచి మినహాయింపు బడింది.

ఈ దేశంలోని ఇతర పౌరులు లభ్యం కాని విశేష సౌకర్యాలు వీరికి కల్పించారు ఆ విశేష సౌకర్యా లేమిటంటే—

* ప్రభుత్వ ఖర్చుతో వారు సాయుధ రక్షక భటులను పుంచుకోవచ్చు.
* వారికి, వాళ్ళ సాకే జంతువులకూ ఉచిత వైద్య సౌకర్యాలు.
* వారు లైసెన్సు లేకుండా తుపాకి వగైరా ఆయుధాలు పుంచుకోవచ్చు.
* కోర్టులో వారిపై చట్టం మేరకు చర్యలు తీసుకోరాదు.
* వాళ్ళ ఆస్తులకు మునిసిపల్ పన్నులతో సహా అన్ని పన్నుల మినహాయింపు వుంటుంది.
* వారు సీటి పన్ను, విద్యుత్ ఛార్జీలు చెల్లించక్కర లేదు.
* కస్టమ్స్ డ్యూటీ చెల్లించవలసినదానికి వారు ఏ సెటిల్‌మెంటైనా దిగుమతి చేసుకోవచ్చు.

1970 వరకు వారు ఈ అన్ని విశేష సౌకర్యాలను అనుభవించారు. ప్రజల పన్నుడి మేరకు ఆ తర్వాత వాటిలో కొన్నిటిని తొలగించడం జరిగింది.

పోతే వాళ్ళ ఆస్తుల విలువ ఏ చూత్రము వుంటుంది? అచ్చితమయిన విలువ ఎవ్వరికీ తెలియదు. ఆ రహస్యాలు హోంమంత్రిత్వ శాఖ సొంతగుబలో భద్రపరచబడి వున్నాయి.

ఫ్యూడల్ దుర్గంధపు "దేవతా పుష్పాలు"

ఎమర్జెన్సీ ప్రకటించడం అత్యాచారమా? అయితే ఎమర్జెన్సీ హయాంలో జరిగిన అత్యాచారా లేమిటి? ఆ అత్యాచారాలు చేసిందెవరు? వగ్గ రాజకీయాలపై షా కమిషన్ వాస్తవాలు కనుగొనే కార్యక్రమంలో తేలుతున్నాయి. ఇది ప్రశంసనీయమైన కృషే అనడం నిస్సందేహం.

నిర్ణయాలు చేయడానికి కమిషన్‌కు కొంత వ్యవధి పడుతుంది ప్రతి ప్రజాతంత్రవాదీ ఆ నిర్ణయాల కోసం ఆత్రంగా ఎదురు చూస్తున్నాడు. అయినా యిప్పుడు ప్రజలను కలవరపరుస్తున్న విషయం ఏమిటంటే పవిత్రతలేని కొన్ని పాత్రలు కమిషన్ గదిలోనుంచి అమరవీర రజోగుణం పలుముకుని బయటకు వస్తున్నాయి

అయితే "న్యూస్‌టైమ్" పత్రికమాత్రం చాలా ఆస్తుల్లో కొంత దానాన్ని మాత్రమే మరా—మరుగు పెట్టగలిగింది. జైపూర్ రాజమాత గాయత్రీదేవి ఆస్తులలో కొంతదానాన్ని మాత్రమే బహుమతిగా ఇవ్వగలిగింది.

గాయత్రీదేవి ఆస్తి భాండారం

"జైపూర్ రాజు కీ॥ శే॥ సవాయిమాన్ సింగు నిధానికి తెలిపిచుంటే-సంస్థానాధీశుల అధ్రువ సంపాదనలను ప్రభుత్వము స్వాధీనం చేసుకోవాలన్న డిమాండు రాజ్యాంగాన్ని కూడా అయన ముందే ఊహించారు. కాబట్టి అయన తనవద్దవున్న విలువయిన కాగితాల విషయమై జాగ్రత్తపడ్డారు. గుప్త కాలాల్లో తమ యింటి నేలమాళిగ భద్రపరిచినట్లు తమ విలువైన విశేషాలలో ఒక భాగాన్ని దాచారట చేశారు.

ఇప్పుడా బ్రష్టు జైపూర్ వంశీయులకు విలేజ్ మారక ప్రత్యేకం కావలసినంత అందచేస్తుంది.

"ఆ ప్రత్యేకమంచి గరిష్ట లాభాలు ప్రకారం దానికి శ్రీమతి గాయత్రీదేవి తన బహుమతి యిన జగత్ సింగుకు లండన్ బ్యాంకిలో ఉద్యోగం ఇప్పించింది. బ్యాంకి స్ట్రీట్ వాణిజ్య దిట్టలకు ఈ పేజాని చేసే పేపరేమిటంటే:

"సర్దార్ పటేల్ పాదార్థ్యం వల్ల హోంమంత్రి త్వరితగతిలో తన అయిన అనుయాయులు బొచ్చాలం వల్ల జైపూర్‌లోని ప్రభుత్వ ఆస్తిలో కొంత భాగాన్ని రాత్రికి రాత్రే గబగబా మాన్ సింగ్ ప్రైవేటు ఆస్తిగా మార్చి వేయబడింది.

"జైపూర్ నగరంలో సంస్థాన ప్రభుల రాజభవనం నాలుగింట ఒక వంతు ఆక్రమించుకొని వుంది. అందులో దివాన్-ఏ-ఆమ్, మర్బుల్ పాల్రా, చంద్రమహల్, జై నివాస్.

"జిలేబి చౌక్‌లో జిలేబీలు కాదు వుంది. అలో పెద్ద భవన సముదాయం. అందులో 300 గదులున్నాయి. ఇప్పుడుదాన్ని రాజస్థాన్ ప్రభుత్వం ఉపయోగించుకుంటున్నది. కానీ కేవలం బాడుగ చెల్లింపు దానిని హోటలా మాత్రమే వినియోగించుకుంటున్నది.

"అసెంబ్లీ సమావేశాలు జరిగే సవాయ్ మాన్‌సింగ్ హాలు రాష్ట్ర పోలీస్ హెడ్‌క్వార్టర్స్, అఫీసువున్న రాజేంద్ర హజారీ గార్డెన్స్ ఇవి కూడా మాజీ రాజాలకు చెందినవే. వాటిని రాష్ట్ర ప్రభుత్వానికి అద్దెకిచ్చారు.

"జనానాదేవిరీ, బగ్గదాన, అతాస్-మహారాజు స్వాధీనంలోని ఆస్తుల్లో ఇవి కొన్ని. ప్రస్తుతం ఈ భవన సముదాయాన్ని రాజమాతగాయత్రీదేవి పేరిట మార్కెట్‌గా మార్చారు.

"ఒకప్పుడు మాన్‌సింగ్ నివసించిన రామ్‌బాగ్ రాజభవనం వుంది. దీన్ని తమ వాత విలాసవంతమైన హోటల్‌గా మార్చారు.

"యూనివర్సిటీ ఆవరణకు దగ్గరలో మోతీ దూంగ్రీ రాజభవనం ఉంది. అతిమహాభవన్ రాజ్‌మహల్, నాత్రికాబాగ్ ఇంకా ఇతర బంగళాలు ఎస్టేట్లు వున్నాయి. వారసునికి ఉద్దేశించిన రాజకుమార్ భవన్ ఉంది.

"జైపూర్ మహారాజుకు ఉన్నారి భవనాలు మాత్రమే కాదు సుమా! జైపూరుకు 20 మైళ్ళ దూరంలో జమ్యారామ్‌గర్ అనే ఒక పెద్ద సరస్సు వాళ్ళ ఆధీనంలో ఉంది. సవాయ్ మధోపూర్ ప్రాంతంలో విశాలమయిన అడవి వుంది. అడవిలోపల నిడివిగల ఆ అడవి పులుల వేటకు ఉద్దేశించబడింది.

"జైపూర్ మహారాజుగారు "రైతు" కూడా. అయన "దుర్గాపురక్షేత్రం" యజమాని. అయితే ఆ క్షేత్రంలో ధాన్యంగట్రాపండవు. మహారాజుగారి గుర్రాలకు మేతకుగాను 8 వేల బీగాల భూమిలో గడ్డి పండిస్తారు.

"వారికి పాలో అటలో ఉపయోగపడే 30 వేల జాతి గుర్రాలున్నాయి. వాటి మీద నెలకు ఒక్కొక్క దానికి రు. 2 వేలు ఖర్చవుతాయి.

అంతులేని ఆభరణ సంపద

జైపూర్ భవనంలో వున్న ఆభరణాల

(మిగతా 11 వ పేజీలో



స్వేచ్ఛగా స్వపరిపాలనలో" అన్నాట్ట. "నర్సీ తివార్డ్‌మెంటోడాన్ని మరిపించేటి చాలా దుడుకు మా మాటోడిది" అన్నాట్ట రెండ్యూ తివార్డ్‌మెంటోడాన్ని. "మీ ప్రత్యేక సుఖం కిలగాలని అడ్డివదనం దొంతుకు పీరుట్టుకే అంటుకోనం"అన్నాట్ట ప్రజాపతి. (అంటే ప్రభుత్వం అన్నమాట) అందుకని అన్నీ వాళ్ళ అజమాయిషీలో వుంటాయి.

పన్నుల వసూళ్ళనుంచి పంపిణీదారు పంపిణీదారా, ఎన్నికల నిర్వహణ దగ్గర్నుంచి ఎడుపుం పరుగుల్లదాకా అన్నీ అక్కడ్నుంచే అదుపు అవాలి అతికాలయంత్రాంగం అనేది అక్కడనే దట్టంగా వుండాలి. బ్రిటిష్ పాలనలో తమ ఏజర్ కాన్‌సిస్ట్రెమన్ సెంటరీగా యీ విధానాన్ని తయారుచేసుకున్నాడు. అన్నీ అక్కడ్నుంచే ఆ పరేట్ చెయ్య మొదలెట్టారు. 'రెడ్‌టేప్' అనే పదాన్ని తొలిసారిగా వాడినవారు మూడు వుప్పులూ, ఆరు కాయలుగా వర్ధిల్లడానికి కారణం దీన్నే.

"కుచ్చితమైన వ్యాపారస్తుడు కడుపు కోతకాడనీ, కుచ్చితమయిన వైద్యుడు రోగాలు కోరతాడనీ అన్నాడు శాస్త్రకారుడు. యేడి పార్టీమెంట్ దీన్ని ఆ ఎర్టామెంట్ అన్నట్టు అన్నతని కోసుకోవడం తప్పనిదిగా నిజమే మరి! గిరీశం చెప్పినట్టు విత్తోన్ లేకపోతే రీమరాజెస్ లేవు. విత్తోరి మారేజ్ లేకపోతే సివిలిజేషన్ లేదు. సంపు సంస్కరణలేమైపోనూ అందుచేత సంపు సంస్కరణ వుండాలంటే అందుకు ఛాన్స్ వుండాలి. అలాగే రోగాలుంటే వైద్య వన్నె కెక్కుతుంది.

"యేదో దేవుడి పుణ్యమా అని తుపాను ల్లాంటి ఆటంపోటులు సంభవించి యింతఅధారం చూపిస్తున్నాయి. లేకపోతే యెంత యిక్కట్టు? సహాయ కార్యక్రమాలు సాగించడమా? అవ్యక్షం కలనివస్తే అవతల వాడికి కష్టాలు వస్తాయి." అంతో యింతో మన కింత ఆధారం లభిస్తుంది.

అదేమంటే అంత అన్యాయంగా వుంటారు. అలోలక్ష్యణాలని జనం యేడుస్తూ వుండే అందులో బాధ్యతా వెదుక్కుంటారు, అంటే బాగుందంతోటే ఒకడి కష్టం యింకొకడి సుఖం అని పెద్దలు అన్నారు. ఎవడి బ్రాణికెవడు కర్తలు?

అడపిల్ల పెళ్ళిచేస్తే ఆర్నెల్లు గ్రాసం అని సామెత. సహాయ కార్యక్రమాలు సాగించే వాళ్ళు అలానే అనుకుంటారు. నూరు చెప్పి నెలగ అనడం రెవిన్యూ రికార్డుల రివాజు. శవాలమీద డబ్బులు పడేయ్యడం ఆచారం. అవి సంగ్రహించి కాలం గడిపుకునేవాళ్ళు విస్తు.

పూర్వం ఒక సినిమా వచ్చిందనుకుంటాను. 'ఎవిచావ్' అను కుంటాను దానిపేరు చాలారోజులయింది కాబట్టి స్పష్టంగా గుర్తు లేదు. కాని కొంచెం యించుమించుగా కథ యింతే. ఒక మహాపట్టణంలోదారి మధ్యలో ఒక శవం పడివుంటుంది. ఒకరాజకీయనాయకుడు దాన్నిచూసి మురిసిపోతాడు. "యీ ప్రభుత్వం ఎంత అధ్వాన్నంగా వుందో చూడండి. యిలావుంది. మనిషి ప్రాణాని కున్నవిలువయీశవంయెవరిదో, యెక్కడిదో. ఆలోచిస్తేలేదు. యీ శవమన్నదాన్ని యీసారదనా మరణాలన్నిటిలోకి నిస్తున్నట్లుగా వుంది యీప్రభుత్వానికి శవపరీక్షలు జరపడం అనేదాన్ని ఎలాగైనా ఆపుచేయాలి. అందుకు ఒక విద్యార్థి బృంద అది చూసి వెంటనే నరుడుంకట్టి దహన సంస్కారాలు జరిపిస్తుంది.

ఇలాగ తదుస్వాధీనికి సమస్యల్ని విని యోగించు కోవడానికిమరి మంచి "మనసు" అనేది అర్థం రాకపోవడం. జనాలా అలాంటి వరం పొందే యీ ఉద్యోగాలలో ప్రవేశిస్తారేమో!

మీకు తెలిసినఒక పూర్వో ఒక కలవారి అమ్మాయి అత్మ హత్య చేసుకుంది. ఏం కలకలంరేగిందో కాని ఎవికి ఒడిగట్టింది. వాళ్ళు పిల్లచేసినఅమాయిత్యాలకి మతిపోయే సమయంలో గ్రామాధికారి "పోస్టుమార్టెమ్" అని, పోలీసులుఅని కూడున్నాడు. అంత వున్న పిల్లతండ్రి "అయ్యో అనివినబడగి కడుపుకోతలోమేమేయేడుస్తున్నాం దయచేసి మమ్మల్ని యింకా అల్లరి పెట్టకండి అని ప్రాధేయపడి వక్కాకి రీయకెళ్ళాడు. మరి పలకకుండా వెళ్ళిపోయాడు ఆ గ్రామదికారి మరి నిజంగాఅమలు జరగాల్సిన రూలు అయితే యెందుకు అవశర్యం అయింది.

అవసరికి అవకాశం కూడా వుంటుంది. పరిపాలనావ్యవస్థలో అంతే నీటిలో వున్న జలగలం నీళ్ళు తాగుండా వుండటం యెలా సాధ్యం కాదో ప్రభుత్వ ఉద్యోగ అవిసరికి అలవాటు పడక పోవటం అంత అసాధ్యంఅన్నాడు కౌటిల్యుడు అంచేత అవకాశం లేకుండా చేసేబట్టు యంత్రాంగం తయారు చెయ్యాలి. అందుకే అజమాయిషీ వున్న ప్రజా తనిఖీ వ్యంధాన్నివుంచాలి.

తుపాని, ఉప్పెన బాధితకేంద్రాన్ని చూస్తే యీవిషయం తెలుస్తుంది. ఆప్రకృతి వైపరీత్యంలో అలమటిస్తున్న వాళ్ళు అదుక్కునే వాళ్ళు అనాథలు కాదు. నిన్నటి అంతో యింతోఅందరికిపెట్టకలిగేవాళ్ళే కాని యీ నాడు దమనీయంగా నుంచున్న వాళ్ళని అలుసుగా చూసి భిక్షకులుగా ట్రీట్ చేయడం మహాఘోరం. వాళ్ళకు జరుగుతున్న సహాయ కార్య క్రమాలు యేదో దర్మంగా చేస్తున్నట్టు ఆ పెత్తనం చేసే రెవిన్యూ వాళ్ళు భావిస్తున్నారంటే ఘోరం దీనికి తగ్గ యంత్రాంగం అంత ఒక్కళ్ళకేఅప్పగించడం అన్యాయం.

ప్రభుత్వ శాఖలు ప్రజాహిత సంఘాలుగా వుండాలి. అలా వుంటే యిక పేరే "స్వచ్ఛంద సేవా సంఘాలెందుకు" ప్రజల కోసం, ప్రజల చేత యెన్నుకోబడిన ప్రభుత్వంప్రజాస్వామ్యంఅంటే ఓర్డినే ఎలక్షన్ ప్రజాస్వామ్యంఅనికాదు. ప్రజలలో వ్యక్తికి కృషి చేసేదే ప్రజాస్వామ్యం. అంతేనే కాని యేవో కొన్ని శాఖల పెత్తనం కాదు,

వినోదాంధ్ర

ఆదివారం అనుబంధం

మృత సూర్యుని కథ

—శశికాంత్ శాతకర్ణి

జీవకళ చెరిపోయి నతీర గామాలమీద
ప్రాంతి భూముల సందనా రామాల మీద
కూలిపోయిన ఇళ్ళ మీద కుమిలిన కళ్ళ మీద
ముసిపోయిన పంటలమీద తగిలిన కండలమీద
మళ్ళీ పవర్ణం కురవకము దే-
కాలిబాటలా దీనంగా వ్యర్థంగా
దీప్తంగా శూన్యంగా సాగే-
మృత సూర్యుల కథ తప్పుకుందాం రండి!
అనాథ బాలల అస్త వ్యధ తీరుకుందాం రండి!
ముసుగు చీకటి ముసుగులోంచి
బ ధుజనులకోసం తలక్షిలె ఆ ర్థనాదాలు
దిక్కూ తెన్నూ ఈ చరిత్ర శాసనాలో
ఒంటరిగా నిలచిన ఆకొన్న బాటసారుల నైరాశ్యాలు
కూలిన చెట్టు కొమ్మమీద బిక్కూ బిక్కూ మంటూ
తూరుపు కోపపు శిరిల్ని చూసూ గుటకలు మింగుతున్న
ఒ ఆరిపక్షుల మూ గబోయిన కంఠరవాలు
పైశాచిక బలమ తాండవం చేసిన మృత్యువు
ర స్థలాన్ని ఒక్కుమ్మడిగా ఆక్రమించే జీవనవిన్యాసాలు
ఈ దా గు డా నే నడచి వెళ్ళాయిరండి...
సుడి తిరిగిన నీడలా వాయిన నక్కుతున్నాయి చూడండి!
ఇక్కడే ఇప్పుడే బతుకును చేరబిలిచి ఓదార్చాలి
అక్కు జేర్చి ఆదరించాలి ఆశలందించాలి
గలి చి భూమిమీంచి పాదాక్రాంతిలో
పైకి లేచే నిస్వనాలు నిరి తిర వేగవలను
సం భామ నిరసనవదించాలి రండి!
పిరికి పడుకుంటిల్ని అరికి చాలి రండి!
ప్రకృతి పట్టి బ్రతుకు ఒకగతి ఉటాయా
ప్రకృతి పట్టి పద్ధతి ఒకి తంతూ ఉంటాయా
మరి ఈ వాపగా మరిలిన మన ప్రజల బాధలను
అ తి చేసి కాల్చాచరణ కేదీ దారీ తెన్నూ !?
ఓ కారి రాజకీయ కారుల శవ కారాలు మాత్ర
ఎ గులో పాడానికిగా తిరుగుతున్నాయి గుడ్డంగ
ఉ గుకి పిలంగాళ్ళు నిగే రాళ్లను
ఒ క్క చేయ్యి వరిగడి లేదు
ప్రజలే నోళ్ళుగా డా ఆ దిపోతి పాంభూతి....
పడుపుటి ఇలలు నుల్ల సోకి అ దిస్తున్నాయి
మనశ్శాంతి
అ దేకు తా అంగ తి చే ముఖము కే అందిద్దా రండి
దారిన చే పళాకి గు బ్రుక్కల నటకాయిద్దా రండి

లాంగేవాలా - గుర్తుంచుకోదగిన దినము

"శత్రు వైమానిక దళం బీభత్సం సృష్టిస్తున్నది." ఒక విమానం వచ్చి వెళ్ళిపోకముందే మరో విమానం తలపై రణగొణ ధ్వనులతో 20 నిముషాల పాటు ఎగురుతున్నది. మన సైన్యం టాంకులలో 40 శాతం నాశనమయ్యాయి. ముందుకు పోగడం అసంభవంగా వుంది". తక్షణమే వైమానిక దళం సహాయం పడింది. లేనిచో మేము వెనక్కి కూడా తగ్గే స్థితిలో లేము"

ఇది 1971 డిసెంబరు 5 న లాంగేవాలా నుండి సరిహద్దుకు అటువైపునగల తన సైనికదారికి పాకిస్తాన్ టాంక్ కమాండర్ పంపిన పరమానం రామ్ పర్ మరియు జైసల్మీర్ దిశగా పొచ్చుకువస్తున్న శత్రు సైన్యంపై భారత వైమానికదళ హంటర్ విమానాలు జరిపిన దాడివల్ల సైన్యం కోల్పోయిన శత్రుశిబిరం పరిస్థితిని ఈ పరమానం తెలియజేస్తుంది. లాంగేవాలా కేంద్రంవద్ద మేజర్ కులదీప్‌సింగ్ చాండ్‌పురి నాయకత్వాన కావలా కాస్తున్న మన సైనికదళాన్ని శత్రుసైన్యం ముట్టడించినపుడు, జైసల్మీర్ వద్దగల మన హంటర్ విమాన పైలెట్లు అరోజు ఉదయం, మరుసటిరోజు సైర్య సాహసాలు ప్రదర్శించి చరిత్ర సృష్టించారు.

అందువల్ల యీ దినానికిగల ప్రాముఖ్యత దృష్ట్యా మన విమానాలు తుది విజయం సాధించిన రోజైన డిసెంబరు 6 న లాంగేవాలా దినాన్ని ప్రథమంగా యీ సంవత్సరం పాటిస్తున్నాం. ఈ దినం పాటింపును గుర్తుగా రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్ ఈ రోజు 6 న జైసల్మీర్ వైమానిక దళ కేంద్రంలో విజయ స్తంభాన్ని ఆవిష్కరించనున్నాడు.

డిసెంబరు 4 వ తేదీ రాత్రి లాంగేవాలా కేంద్రంపై శత్రు సైన్యం దాడిచేసింది. ఈ కేంద్రంపద్దే 23 వ పంజాబ్ రెజిమెంటుకు చెందిన ఎ కంపెనీ జవాన్లు, ఆఫీసర్లు వున్నారు. లాంగేవాలాకేంద్రంవద్దమాత్రంతా పిరంగుల మ్రోతలు వినిపించాయి. అక్కడ నుండి రామ్‌పుర్ దిశగా సాగుతున్నారని మన వైమానిక దళాధికారులకు డిసెంబరు 5 న సమాచారం అందింది శత్రు సైన్యంలో ఎస్-59 టాంగ రెజిమెంట్, రెండు టాంకు దళము, దాదాపు 4000 సైనికులు వున్నారు.

సమాచారం అందగానే మన వాయుసేన చురుగ్గా కదిలింది. అక్షణం నుండి బ్రహ్మాండమైన విమాన దళ పోరాటం ఏర్పడ్రారంభమైంది. జుగనిలో రామ్‌పుర్‌లో మధ్యాహ్నం భోజనము, జైసల్మీర్‌లో సాయంత్రం తీ అగి ఏ పాకిస్తాన్ సైన్యం తన్నులకు విజ తుండగా ప్రారంభమైంది. స్క్వాడ్రన్ లీడర్ డి. కె. దాస్, పైలట్ ఆఫీసర్ ఆర్. గోనేస్ రెండు హంటర్ విమానాలలో దారిత్రాత్మకమైన సేనతో బయలు దేరారు. రామ్‌పుర్ నుండి గల రోడ్డును పర్యవేక్షిస్తూ చాలా తక్కువ ఎత్తులో ఎగురుతూ ఈ విమానాలు వెళ్ళాయి. లక్ష్యాన్ని చేరుకోగానే, అక్కడి వారికి వాటుపక్కి పెట్టివున్న 30శత్రు టాంకులు కనిపించాయి. ధైర్యంతోవారు జరిపిన రాకెట్‌దాడుల పరంపరలో అరేడు టాంకులు ధ్వంసమయ్యాయి, హైజర్ విమానాలనుకూల్చి చేయడానికి టాంకులు వృత్తాకారంలో భూమిపై కదిలాయి. అంతేగాకుండా తమ కదలికవల్ల మేఘాలు మాదిరిగా ఆకాశాన్ని ఆవరించే దుమ్ములో రక్షణ పొందవచ్చునని ఆశించాయి.

అత్యధికంగా వున్న శత్రు బలాన్ని హంటర్ పైలెట్లు పనిగట్టి అదనపు విమానాలకై రేడియో సమాచారం పంపారు. వెంటనే స్క్వాడ్రన్ లీడర్ ఆర్. యన్. దారే, పైలట్ లెఫ్టినెంట్ డీపర్‌యాదవ్‌లు తమ విమానాలలో ఆ ప్రాంతంలోని ఆ కాశ మార్గాన్ని చుట్టుముట్టి మరికొన్ని టాంకులను ధ్వంసం చేశారు.

తదనంతర స్క్వాడ్రన్ లీడర్ ఎస్. డి. తుల్లి, పైలట్ లెఫ్టినెంట్ డి. యస్. సురేశ్‌లు తమ హంటర్ విమానాలతో ప్రవేశించారు. "అపుడు గురిచూచి దాడి చేయవలసిన అవసరం లేకపోయింది" అని పైలట్ లెఫ్టినెంట్ సురేశ్ అరోజు విషయాలను గుర్తుచేస్తూ చెప్పారు. "వాలా టాంకులు అంతకు ముందే ధ్వంసమయ్యాయి. కనీసం 40 టాంకులు ముమ్మరంగా విమానం పిధ్వంసక పిరంగులను జరిపించాయి. నేను వెనుకవరియు మంగల తెరవుండి పెళ్ళిపోయాను వీర విహారంలో మేము ఒక్కొక్కరం కనీసం రెండు టాంకులను నాశనంచేశాము. కనీసం ఒక్కొక్కరం రెండు టాంకులను నష్టపరిచాము. అని ఆయన అన్నారు. నిర్విఘ్నంగా జరిపిన దాడిలో పైలట్ లెఫ్టినెంట్ సురేశ్‌ను కొద్దిలో ప్రాణగండం తప్పింది. ఒకటాంకు తన ప్రధాన పిరంగిని అతనిపై పేల్చింది. పొగమంచు, దూళి, పొగపల్ల అతనికి ఏమీ కనిపించలేదు. బహుశ అతనికి దగ్గరగా పిరంగి ప్రేలటంవల్ల కలిగిన అదురువల్ల కూడా కావచ్చు. పరితంగా విమానం పూర్తిగా అదుపు తప్పింది.

దానివాలము ఇనుకదిబ్బకు కొట్టుకున్నది. విమానానికి జరిగిన నష్టమెంతో అయిన గుర్తించలేదు. ఎందుచేతనగా ఆ తదుపరి విమానాన్ని నడపుగానే నడపనగలిగాను. ఎటువంటి ధైర్యం చెయకుండా తన విమానంతో ఇటునటు టాంకులైన రెండుసార్లు

(మిగతా 11 వ పేజీలో)

"బోస్నియ"

పశ్చిమ జర్మనీలోని క్రెఫెల్డులో 1939లో జన్మించిన శిల్పి మైకేల్ ష్వార్జ్ తన తయారు చేసిన 2.8 మీటర్ల ఎత్తుగల "పాలియస్టరు" బొమ్మకు "బోస్నియ" అని పేరు పెట్టాడు. డుస్సెల్‌డార్ఫ్ కళాభవనములో, రీన్‌లాండు మరియు వెస్టుఫాలియాల కళాకేంద్రమువారు జరుపుచున్న శిల్పప్రదర్శనలో ష్వార్జ్ కళాఖండాలు— లేఖనములు, నీటిరంగులు, శిల్పములు—ఒక 70 ప్రదర్శింపబడుతున్నాయి. 1964 మొదలు స్వేచ్ఛా కళాకారుడుగా పని చేస్తున్న మైకేల్ ష్వార్జ్ క్రెఫెల్డులోనూ బెర్లిన్‌లోనూ విద్యాభ్యాసం చేశాడు. మారిన మానవాకారాలు ష్వార్జ్ కళలో ప్రధానాంశములుగ కనపడతా

జమాత్ భ్రమలు తొలిగాయా?

కుండబ్రద్దలు కొట్టినట్టుగా ఆర్. ఎస్. ఎస్. ప్రముఖుని ప్రసంగం

జైపూర్ ఇస్లామీ నాయకుల భ్రమలు చాలా మటుకు తొలగిపోయాయి. వారు తిరిగి ఆర్. ఎస్. ఎస్. లోని "ముస్లిం వ్యతిరేక ధోరణి"ని అన్వేషిస్తున్నారు. ఆర్. ఎస్. ఎస్. సాంస్కృతిక సేవ చేసే సంస్థగా మారిపోయింది" అని జనతాపార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి జమాత్ నాయకులు కితాబులివ్వటం ప్రారంభించారు. హిందూ ముస్లిం ఐక్యతకు ఆర్. ఎస్. ఎస్., జనసంఘ్ ఇస్లామీలు సమైక్యంగా కృషి చేస్తున్నాయని కూడా ప్రచారంలో పెట్టారు.

ఇందుకు ఈ రెండు సంస్థల నాయకులు వివిధ స్థాయిలో వర్షాలు జరిపారు. ఆర్. ఎస్. ఎస్. ద్వారాలను హిందూయేతరులకు కూడా తెరచి వుంచాలని, తన అనుచరులను ఒప్పించేందుకు ఆర్. ఎస్. ఎస్. అధినేత బాలాసాహెబ్ దేవర్స్ దేశంలో పర్యటించారు కూడా.

హిందూయేతరులకు ఆర్.ఎస్.ఎస్.ద్వారాలు తెరవడం అంతరేరికై నపనికాదని ఇపుడు శ్రీగోల్వాల్కర్‌కు శ్రీ దేవర్స్ చెబుతున్నారు. ఆర్. ఎస్. ఎస్. లో ముస్లింల ప్రవేశానికి వ్యతిరేకంగా ఇపుడు ఆర్. ఎస్. ఎస్. బాకా అయిన "ఆర్గనైజర్" ప్రచారం చేస్తున్నది.

ఆర్. ఎస్. ఎస్. నాయకులతో తాము జరిపిన చర్చల స్వభావాన్ని జమాత్ నాయకులు ఇప్పటికీ వెల్లడించలేదు. అయితే జమాత్ ఏర్పాటుచేసిన సమావేశంలో బాధ్యతగల ఆర్. ఎస్. ఎస్. రాష్ట్ర నాయకులు చేసిన అనౌక్తికరమైన ప్రసంగాన్ని జమాత్ పత్రిక "దావత్" తెరపైకి ఎక్కించింది.

ముస్లింలు, (జమాత్ త్రిశం పుచ్చుకున్న వారు) ముస్లిమేతరులు (ఆర్. ఎస్. ఎస్. సభకు) ఆ హాత్రైన సభలో ఆర్. ఎస్.ఎస్ నాయకులోకరు చేసిన ప్రసంగాన్ని నవంబరు ఒకటవ తేదీ "దావత్" సంచిక ప్రచురించింది. ఆర్. ఎస్. ఎస్. నాయకుని పేరు మాత్రం వెల్లడించలేదు. ఇక అయన దివ్యబోధనలను వినండి.

"ముస్లింలు మన దేశానికి దండయాత్రకు లుగా వచ్చారు. ఇది చారిత్రక సత్యం. కత్తి యుంపించి ప్రజలను నీవు ముస్లింలుగా మార్చావు మందిరాలను నిర్మూలించి నీవు మసీదులు నిర్మించావు. నీవు హిందువుల భార్యలను, కూతుళ్ళను ఎత్తుకెళ్ళావు.

"ఈ రాష్ట్రం ఇంకా జరగుతూనే వుంది. హిందువులు అమాయకులు. ముస్లింలు నీస లైన దగాకోర్లు. మనదేశానికి పాకిస్తాన్ ప్రకటన శత్రువు. ఈ కళంకాన్ని ముస్లింలు తుడిచి వేయాలి.

ముస్లింలను తమ యింట్లలోకి ఎవరూ రానీయవద్దు. వారు మీ భార్యలను, కూతుళ్ళను ఎత్తుకుపోతారు.

"మీరు వేరుగా నర్సనల్‌లా వుండాలని డిమాండ్ చేస్తున్నారు. మేము దానినిఅనుమతించము. జాతిరూపా వేరుగా వుండాలని కోరుకుంటున్నారు. అది అనుమతించము. మీరు సున్నతి చేయించుకుంటారు. మొత్తంగా తీసివారేయాలని మేమంటాము. మేము గోవును పూజిస్తాము. మీరు చేయరాదని కోరుకుంటే మానేయండి కానీ మీరు దానిని సహించలేరు. క్రిస్తవులు పాయసంలా భజనలలో మేమునీరే గింపుగా వెళ్తాం. మసీదులవద్ద ఆపని కూడదని మీరు అభ్యంతరం చెబుతారు. దీనిని మేము సహించబోము.....

"ఒకవేళ శివాజీ మహారాజే లేనిచో హిందువులందరికీ సున్నతి చేసేవారే. గాంధీజీకన్నా ముస్లిం వర్గానికు గొప్ప అని మీరు భావిస్తున్నారు. ఈ అలోచనను మీరు వదిలేయండి. ఈ టిపార్టీ: సమావేశాలవల్ల ప్రయోజనం వుందిబోదు. మీరు మీ హృదయాలను కుళ్ళం చేసుకోండి.

"మా హృదయాలు నిర్మలమైనవి. కక్ష లేదు, శత్రుత్వాన్ని ముస్లింలు పోషిస్తున్నారు. మీరు నికాయితీపరులని విశ్వసించుకోవలచుకుంటే మసీదులన్నీ నేలమట్టం చేసి ఆ తరువాత గుళ్ళు నిర్మించి మాకు అప్పగించండి. అప్పుడే మిమ్మల్ని నమ్ముతాం. గత కృత్యాలకు ముస్లింలు పశ్చాత్తాప పడుతున్నారని మేము విశ్వసిస్తాం. అపుడు మా హృదయాలలో ద్వేషం తొలగిపోతుంది.

"ఈ పని ముస్లింలు చేస్తే కొత్త మసీదుల నిర్మాణానికి మేము తోడ్పడుతాం. వాటిని పది మసీదుల వొప్పున నిర్మించుకున్నా మా అభ్యంతరమేమీ వుండబోదు.

"ఇదే సంఘ్ లక్ష్యం. ఈ లక్ష్య సాధనకే సంఘ్ అయత్నమౌతున్నది. సంఘ్ అభేద్యకుడ్యంగా రూపొందడానికి ప్రయత్నిస్తున్నది. ఎవరైనా దీనితో తీసివేయడానికి ప్రయత్నిస్తే వారి తల పగిలిపోతుంది.

"సంఘ్‌కు చెందిన ఒక బాధ్యతాయుతమైన వ్యక్తిగా నేను ఈ మాటలు చెప్తున్నాను. ముస్లింలు, క్రైస్తవులు సంఘ్‌లో చేరడానికి అనుమతి లభించదని నాకు గట్టి అభిప్రాయం ముంది. మతం మార్చుకోవాల్సిం దిగా బ్రువులకు ప్రజలపై ముస్లింలు, క్రైస్తవులు పన్నిడి చేస్తున్నారు. ఏ ఒక్క హిందువు కూడా క్రైస్తవ, ముస్లిం మతస్థుడుగా మారకూడదని నేను కోరుకుంటున్నాను. దీనికి విరుద్ధంగా క్రైస్తవులు, ముస్లింలు అందరూ హిందువులుగా మారవలసి బదారి.

ఈ ఉపన్యాసాన్ని దావత్ యదాతథంగా ప్రచురించింది. ముస్లింలపట్ల తమ వైఖరిని సుస్పష్టంగా చెప్పాలని ఆర్.ఎస్.ఎస్. ను ఈ పత్రిక కోరింది. పై ప్రసంగంలో ఏమీ అస్పష్టత వున్నట్టు!

* * *

ఇది మీరు విశ్వసిస్తారా? గాంధీజీ ఆర్. ఎస్. ఎస్. "ప్రియుల్లో" ఒకరట! ఆర్.ఎస్.ఎస్. ముఖ్యుడు శ్రీ మాధవరావ్‌మూలె ఒక ఇంటర్వ్యూలో ఇలా చెప్పారు.

"వార్ధాలో 1934 లో మా శిక్షాకాల శిబిరాన్ని, మొదటిసారి మహాత్మాగాంధీ సందర్శించినపుడు అయనకు మా సంస్థతో సంబంధం ఏర్పడింది. స్వయం సేవకులలో గల క్రమశిక్షణ, పౌరాత్మత్వాలను అయన బాగా మెచ్చుకున్నారు. అందులో హరిజనులతో సహా అన్ని కులాలవారున్నారు.

"అప్పటినుండి ఆర్.ఎస్.ఎస్ ప్రియుల్లో ఒకరుగా అయన ఎప్పుడూ వుంటూ వచ్చారు. హిందూ జీవన విలువలపై అయనకు గల తిరుగులేని విశ్వాసానికిగానూ అయనను మేము మహనీయుడుగా ఎప్పుడూ గౌరవించాం. దేశవిభజన సమయంలో అయనకు ప్రాణ హాని ఏర్పడి నందున ఢిల్లీలోగల భంగీకాలనీలోని అయన శిబిరంపై మా స్వయం సేవకులు రేయింబవళ్ళు మా వుంటారు."

స్వయం సేవకుల ప్రాతఃస్మరణ్‌కు (రోజువారీ ఉదయం స్మరణం) ఉద్దేశించిన మహానాయకుల జాబితాలో గాంధీజీ పేరును ఆర్. ఎస్. ఎస్. చేర్చకపోవడం విచిత్రమే మరి!

గాంధీజీకి ఆర్. ఎస్. ఎస్. కాలుష్యం

ఆర్. ఎస్. ఎస్. నాయకుల్లో గాంధీజీ జీవితాన్ని, 1934 లో ఆర్. ఎస్. ఎస్. శిబిరాన్ని సందర్శించారని ఆర్. ఎస్. ఎస్. సర్ కార్యవాహ మాదవరావు మూలె ఇటీవల చెప్పారు. దానిని సచిత్రంగా వివరించేందుకు కాబోలు, ఆర్. ఎస్. ఎస్. ఎలుకబడిక్రింద గల ఢిల్లీ అడ్మినిస్ట్రేషన్. దీపావళిసందర్భంగా పంపిణీ చేసిన క్రొవ్వొత్తులప్యాకెట్లపై ఆర్ ఎస్ ఎస్. వజాకానికి గాంధీజీ వందన సమర్పణ చేస్తున్నట్టు ముద్రించింది.

దీపావళి సందర్భంగా క్రొవ్వొత్తులకు ఏర్పాటే డిమాండ్‌ను "రాయితీరేట్లు"పై ఈ క్రొవ్వొత్తులను చౌకదుకాణాల ద్వారా కార్డులపై పంపిణీ చేశారు. ఈ క్రొవ్వొత్తులను ఢిల్లీలోని అమరజ్యోతి ఇండస్ట్రీస్ వారు తయారుచేశారు.

ఈ ప్యాకెట్లపై ఆర్. యస్. యస్. వజాకానికి గాంధీజీ వందనం చేస్తున్నట్లు (స్వయం సేవకుడు వందనం చేసే భంగిమలో) బొమ్మ ముద్రింపబడి వుంది. గాంధీజీ వెనుక ఆర్.యస్ యస్. నిర్మాత హెడ్గెవార్ నిలబడి వున్నారు. ఇంకా వెనుక నిక్కరు ధరించి లాఠీలు చేబూనిన స్వయం సేవకులు వారుతీరి నిలుచున్నారు.

ఆర్. యస్. యస్. ప్రచారకులు ఇంతటితోనే ఆగలేదు. గాంధీజీని హత్య చేసిన వ్యక్తి నాథూరామ్‌గాడ్సే పూనాకు చెందిన ఆర్. యస్. యస్. కార్యకర్త అని చెపుతున్నవారి నోళ్ళు నొక్కుతున్నారు. గాంధీ స్మృతిపద్ద గైడ్‌గా వున్న శ్రీ దామోదర్ సావర్కర్‌పై గత నెలలో ఆర్. యస్. యస్. కార్యకర్తలు రెండుసార్లు దాడి చేశారు. తన వాదనకు రుజువుగా గాంధీజీ హత్యకు సంబంధించిన విషయాలను శ్రీ మొరార్జీ దేశాయ్ ఆత్మ కథనుండి ఆయన ఉటంకించారు.

"నా జీవిత కథ" అనే తన ఆత్మ కథ మొదటి సంపుటి 248 పేజీలో అప్పుడు బొంబాయి హోంమంత్రిగా వున్న శ్రీమొరార్జీ ఈ విధంగా వ్రాశారు:

"హత్యకు బాధ్యుడు నాథూరామ్ గాడ్సే. ఆయన పూనాలో రిజిస్ట్రియ వ్యయం సేవక్ సంఘ్ నడుపుతూనూనూ, ఒక పత్రికకు సంపాదకులుగానూ వున్నారు."

వ్యక్తి గైడు ఈ వాక్యాలను ఉటంకించగానే అందని తీవ్రంగా కొట్టడమే కాకుండా "మొరార్జీ ఈ మాటలే అంటే అయనను కూడా ఎంపేస్తాం" అని బెదిరించారు.

తమపైకూడా వారు దాడిచేశారని, గాంధీ స్మారక స్మృతిని అపవిత్ర మొనర్చుతామని బెదరించారని "గాడ్సే జిందాబాద్, "గాడ్సే అమర్ రహే" అని నినాదాలిచ్చారని స్మృతి లోని యితర వర్గాల్లు చెప్పారు.

ఈ సందర్భంగా ఆర్. ఎస్. ఎస్. చేసిన ప్రకటన అనౌక్తికరంగా వుంది. ఈ ఘటన జరగలేదని ఆ ప్రకటన తిరస్కరించలేదు. స్వయం సేవక్‌ల "అహింసా" పైఖరినీ, "దాద్యకాయిన పౌరులు"గా వారు వ్యవహరించే తీరునూ, "దట్టాన్ని తమ చేతుల్లోకి" వారు తీసుకోనీ అందులో వర్ణించింది.

ఈ ప్రకటనను ఏడుగురు చేసిన ఢిల్లీ విభాగ ఆర్. ఎస్.ఎస్. అధిపతి ప్రకాశ్ దత్ భార్గవ ఇంకా అనౌక్తికరమైన విషయాలను పేర్కొన్నారు. "ప్రభుత్వం మారిపోయి ప్రజాస్వామ్యం పునరుద్ధరింపబడిన తరువాత కూడా, ప్రభుత్వ కాలాధినపతులు, ఆర్. ఎస్. ఎస్.పై తప్పుడుప్రచారం (అంటే ఆర్. ఎస్. ఎస్. అయిన గాడ్సే, గాంధీజీని హత్య చేశారని చెప్పడం) కొనసాగిస్తున్నందుకు బాధ, ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

శ్రీ మొరార్జీ ప్రాణానికి ముప్పు వస్తుందని బెదిరించిన ఆర్. ఎస్. ఎస్. దాలుర ప్రకటనను అయన ఏమాత్రం పట్టించుకోలేదు. ప్రభుత్వంలో వచ్చిన మార్పులతో చారిత్రక వాస్తవాలు కూడా మారిపోయినందుకు విచారం వ్యక్తం చేశారు.

శ్రీ చావన్ విమర్శ

పూనె, డిసెంబరు 7

మహాత్మాగాంధీ విషయంలో ప్రజలను ప్రక్కదారులు పట్టించేందుకు ఆర్. ఎస్. యస్. అప్రతిష్టకరమైన కుయుక్తులుకుపాల్పడుతోందని కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ నాయకుడు శ్రీ వై. బి. చావన్ విశదంగా విమర్శించారు.

ఆర్. యస్. యస్, కు చెందిన ఒక క్రొవ్వొత్తుల వ్యాపారి తన ఉత్పత్తుల ప్యాకెట్లపై "ఆర్. యస్. యస్. వజాకానికి గాంధీజీ వందనం చేస్తున్నట్లు, ఆర్.ఎస్.ఎస్. నిర్మాత హెడ్గెవార్ వజాకం వెనుక ఉండి గాంధీజీని ఆశీర్వదిస్తున్నట్లు చిత్రించడాన్ని ప్రస్తావించి "యిది శ్రీ రామచంద్రుడు వంటి వాడు రావణుని పాదాలపై పడినట్లు చిత్రించడమే"నని శ్రీ చావన్ అన్నారు.

నేడిక్కడ ఒక కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో అయన ప్రసంగించారు. మహాత్మాగాంధీ ఆర్. ఎస్. ఎస్. వజాకానికి ఆర్. ఎస్. ఎస్. స్వయంసేవకుడు వందనం చేసే భంగిమలో వందనం చేస్తున్నట్లుగా చిత్రించడం పట్ల అయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

మహాత్మాగాంధీని యిలా చిత్రిస్తున్నవారు దేనాన్ని వారిస్తే దేశం గతి ఏమౌతుందో ఎవరైనా గ్రహించవచ్చునని అయన అన్నారు.

సుఖసంసారం

నేను మాస్కోలో వున్న రోజుల్లో నన్నోమూరు వరాద్యా, ఆయన భార్య మరీనా తమ యింటికి భోజనానికి పిలిచారు. వరాద్యా పాత్రికేయుడు, ఒక మీటింగులో యిద్దరం పరిచయంఅయాం. అక్కడే అయన తన భార్యని పరిచయం చేశారు. ఆమె ఒక సెకండరీ పాఠశాలలో ఫిజిక్సు బోధించేది.

నేను వారు రమ్మన్నట్లు భోజనానికి వెళ్ళాను. అక్కడ అనేక విషయాలు మాట్లాడుకొన్నాం. మరీన ఇండియాలో మహిళలు, పిల్లలగురించి ప్రశ్నించింది. భోజనం చాలా సమృద్ధిగా సాదాసీదాగా వుంది. మన స్థాయినిబట్టే చూస్తే సాధారణ కుటుంబం అంత ఖరీదయిన విందు అతిథి వచ్చేదని కూడా చెయ్యగలిగేదం కొంచెం కష్టమే. అంచేత వీళ్ళఆదాయాలేమిటా, ఖర్చు వర్తనలేమిటా తెలుసుకోవాలనుకొన్నా, మరీనా నడిగా.

"సాధారణంగా టీచర్ల జీతాలు నెలకు 70 నుండి 220 రూబుళ్ళు దాకా వుంటాయి. నాకు 70 మాత్రమేవస్తాయి. కారణం వారానికి 9 గంటలే పనిచేస్తా. నాకు ముగ్గురుపిల్లలు, వాళ్ళతో నేనరిబోతుంది. తీసివంతలోనే చేస్తున్నా, అల్లా చెయ్యవద్దు. మాదేశంలో అవసరాన్నికి ఆ పౌకర్యం వుంది. నాభర్తనెలకి 350రూబుళ్ళు సంపాదిస్తాడు. అంటే యిద్దరికి నెలకి 420 రూబుళ్ళు, ఎక్కువ, లక్షువా" అని నవ్వింది.

"నిజమే కాని, పిల్లలున్నారు. బోలెడు ఖర్చు లుంటాయి కదా!" అన్నా.

"నిజమే. డబ్బు ఖర్చు చేసుకోడానికేగా. అందుచేతనే మాకేం లోటనిపించదు. మా ఆఫరివారు నర్సరీలో వున్నారు. వాని భోజనంఅక్కడే. నర్సరీకి నెలకి నే నిచ్చేది పన్నెండున్నర రూబుళ్ళు. వాళ్ళ ఖర్చు దానితో పైళ్ళిపోతుందా? ఉహు. ఒక్కొక్కరికి నర్సరీలూ, కిండర్ గార్టెన్‌లూ చేసే ఖర్చులో మేమిచ్చేది అయిదోవంతు వుంటుందేమో. మిగతా అంతా ప్రభుత్వమే పెట్టుకొంటుంది. మా పెద్దది యింటికి వస్తారు. ఆ పిల్లకి మేమేమీ ఇవ్వనక్కర్లేదు. నేనదుగుతాను కానుంచి పోయేరున్నా. కానీ ఖర్చుచెయ్యలేదు.

ప్రసవానికి ముందు 56 రోజులూ, తరువాత 56 రోజులూ ప్రసూతి సెలవు యిచ్చేరు. నా జీతం నాకిచ్చేశారన్నాడాయన.

నేను వాళ్లింటికి వెళ్ళింది జూలైలో అనుకుంటా. అంతా ఎక్కడికో ప్రయాణ సన్నాహాలు చేసుకుంటున్నట్లు కనిపించి అడిగేసాను.

"రేపు సెలవులకి ఏదో చోటికి పోతాం, ఇంట్లో వుండం. ఏ కానిబోరియములోనో, మోర ప్రాంతంలోనో గడిపేస్తాం. మాకక్కడ అద్దె ఖర్చులో మూడోవంతు మిందట మేముంటేచేసి. పిల్లలు చాలామంది వున్నా వాళ్ళకి ఆ మందిరాలలో ఉచితంగా వుండేందుకు వీలిస్తారు."

సోవియట్‌లో ప్రయాణపు ఖర్చులు అట్టే వుండవు. చాలా చవక. పట్టణంలో ఒక్కటాక్సీలకి తప్ప మిగతా దేని మీద ప్రయాణం చేసినా దూరంతో నిమిత్తం లేదు, ఒక్కటే రేటు. ట్రాలీ కారుకి 3 కోపెక్కులు బస్సుకి 5 కోపెక్కులు. నెలకు 6 రూబుళ్ళుంటే ఒక్కటాక్సీ మినహా మిగిలిన ఏ వాహనం మీదనయినా ప్రయాణం చెయ్యడానికి పాస్ యిస్తారు.

"బట్టలకి, కారిభోళ్ళకి వర్షాకి నెలా కనీసం మా అదాయంలో 10 వ వంతు పక్కన పడతాని. ఇంట్లో టి. వి. వుంది రేడియోలేదు వ్యాక్యూం క్లీనరు, వాషింగు మిషన్, వర్షింగరు అన్నీ వున్నాయి. చిన్న లైబ్రరీ వుంచుకున్నాం. చూసేరా!" అని లోనికి తీసుకెళ్లింది.

అన్నీ ముద్దుగా అనిపించేయి. అడవాళ్ళు కొడుకునౌకర్యాలన్నీవున్నాయి. మరి వాళ్ళకి సంతృప్తి కాకేం.

"దేవతాపుత్రులు"

(11 వ పేజీ తరువాయి)

విలువ ఎంతో ఎవరికీ తెలీదు. 39 భవనాల్లో అంతటేసి అక్షరధామాలున్నాయి. లండన్‌లో బంగాళాపుంది, బ్రిడన్‌లోని సంతోషాల్‌లో ఒక క్షేత్రంవుంది, న్యూస్ ఛాంకి.' ఎంత నగదు వుందో నరవమానవునికి తెలీదు,

"ఇక జైపూర్ రాజాగారి వాహన సంపద వర్ణింపిద్దాం. అసు కాడిలాక్ కార్లు, పదిరిల్స్ కార్లు, దురోపదిరోల్స్‌రాయిల్సు కార్లు అసు పోంటియాక్ కార్లు అయిదు చెవర్లెట్ ఇంపాలా కార్లు ఉన్నాయి. ఇవిగాక రాజకుమారులకు పదికార్లు, రాజమాతకు మరోపది కార్లు ప్రత్యేకంగా వున్నాయి. మహారాజా అతిథులు పుపహారించుకోడానికి 19 కార్లుప్రత్యేకంగా కేటాయించారు. ఇక ఎన్ని జీపులున్నాయో లేక్కపెట్టలేము.

కళ్ళు మిరిమిట్లు గొల్పే కాంచన ద్వీపం

1975 సంవత్సరంలో జైపూర్ కుటుంబానికి చెందిన వివిధ భవనాలలో జరిపిన సోదాలవల్ల వారికివిపరీతమైనసంపదవున్నట్టు వెల్లడయింది. అసందర్భంగా ప్రభుత్వరాజ్యసభలో చేసిన ప్రకటనపెరకుతఃక్రింద నంపద బయల్పడినట్లు తెలిసింది.

1. గాయత్రీదేవి నివసించే మోతీదుర్గా రాజ భవనంలో ఒక చిన్న అల్మేరాలో రెండు అాకం చెవులు దొరికాయి. వాటి సహాయంతో అాలాలు తీయగా రెండు గదులు కనిపించాయి. ఒక గదిలో 6 1/3 కిలో గ్రాముల బంగారం, రెండో గదిలో వజ్రాల నగలు కనిపించాయి. మరో గదిలో అనేక బంగారం ముద్దలు ముక్కలు బయటపడ్డాయి.

ఇంకా పటుచోట్ల పెద్దగా 5 కిలో గ్రాముల బంగారు నగలు, 130 బంగారు మొహరీలు, రత్నాలు, వైడూర్యాలు, ఇతర నగలు కూడా కనిపించాయి.

శ్రీమతి గాయత్రీదేవికి అమెరికా, స్విస్ బ్యాంకుల్లో అకౌంట్లు వున్నట్లు తెలిపే చెక్కు బుక్కులు కనిపించాయి.

ఆదేభవనంలో 871 కిలో గ్రాముల బంగారునాణేలు, బంగారంలో చేసిన ఇతర వస్తువులు పట్టుబడినాయి.

2. న్యూఢిల్లీలోని స్టేట్‌బ్యాంకి లాకర్‌లో గాయత్రీదేవి పేరిట 2 1/2లక్షల విలువగల నగలు దొరికాయి.

3. గాయత్రీదేవి నవతి కుమారుడయిన భవానీసింగునివాసగృహంలో [న్యూఢిల్లీలో] విదేశీ కరెన్సీ, భారత కరెన్సీ దొరికాయి. అమెరికాలో అతనిపేరిట అకౌంట్ వున్నట్లు తెలిపే చెక్కుబుక్కు కూడా బయటపడింది.

4. భవానీసింగ్ భార్య పద్మసీదేవి నివాసగృహం [న్యూఢిల్లీలోని శాంతి నికేతన్]లో సోదా చేయగా దాదాపు రు. 9 లక్షలు విలువచేసే ఆభరణాలు దొరికాయి.

రు. 3 లక్షల విలువగల పిక్నెట్ డిపాజిట్లతోపాటు లెక్కలేనన్ని పెండిపార్సిలు దొరికాయి.

ఆయుధాలు కూడా

జైగడ్ కోటలో 2 క్వింటాళ్ళ పెండి వస్తువులు, కొన్ని పగడాలు, 3 వేల విదేశీ తుపాకులు,రివాల్వర్లు దొరికాయి.

6. జైపూర్‌లోని సిటీపాలస్‌లో చాలా బంగారు, వెండిపాత్రలు, నగలు దొరికాయి. వాటి విలువ తెలీదు.

7. గాయత్రీదేవి నవతి కుమారుడు జైసింగ్ నివాస గృహంలో లక్ష రూపాయిల నగదు. రు. 6.18 లక్షల విలువగల నగలు దొరికాయి.

ఇంతేకాదు. జైపూర్ సంస్థానాధీశులకు చెందిన విస్తార క్షేత్రాలన్నిటికీ భూగరిష్ట పరిమితి చట్టాలు వర్తించవు.

గ్వాలియర్‌కు చెందిన సింధియా ఆస్తుల వివరాలు మన కాస్తేతెలీవు. ఆమె పేదరాలు కాబట్టి కాదు. జైపూర్ రాజమాత అయిన తనసోదరి కంటే ఆమె తెలివిగింది కాబట్టి ఆ వివరాలు పొక్కలేదు.

ఏది ఏమైనా సింధియా కుటుంబం గత చరిత్ర కాస్త ఎరిగిద్దాం.

బ్రిటిష్ వలసపాలకులతరం వలో సింధియాకు గ్వాలియర్ సంస్థానం దక్కింది.రాజామాన్‌సింగ్‌తోమర్ పాలన అంతపైన సందర్భంగా ఆ గ్వాలియర్ సంస్థానాన్ని వారికి వారాదత్తం చేశారు.

తమకు ఆ సంస్థానం దక్కగానే సింధియాలు చేసిన పని ఏమిటంటే, బ్రిటిష్ పాలకుల ముందు తలొంచ వలసిందిగా ఇతర సంస్థానాధీశులకు బోధించడం. విస్తార అయిన సంపదగల వలస సైన్యాన్ని సింధియాలు రెండు చేతులా ఆహ్వానించారు.

అంతేకాదు ఈ సింధియాలు జాతీయ సింగనను జహిష్కరించారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా యితర రాజాలను కూడా గట్టిదానికి ప్రయత్నించడమే ఆయన చేసిన "నేరం"

సింధియాల దేశద్రోహం

లక్ష్మీబాయి రూన్సీ రాణి కాగానే ఆమె అప్పటి గ్వాలియర్ మహారాజా ముంజేతిపై రాఖీబంధం కట్టింది. గ్వాలియర్ మహారాజా ఆమెకు నౌర్వార్ పట్టణంజహాగీరుగా ప్రకటించబోయారు. ఆమె ఆ బహుమతి వద్దని వారిస్తూ "సమయం వచ్చినప్పుడు నేనే అడుగుతా. అడిగింది ఇవ్వండి" అని కోరింది.

అన్నట్లే ఆ సమయం త్వరగా రానే వచ్చింది. 1857లో వలసపాలకులకు వ్యతిరేకంగా రూన్సీరాణి తిరుగుబాటు జెండా ఎగరేసింది. ఆమె సైన్యాన్ని బ్రిటిష్ సేవలవారి కాబేదార్ల సేనలు చుట్టుముట్టాయి. అపుడు రూన్సీరాణి గ్వాలియర్ రాజాకు వర్తమానం పంపుతూ తనకు సాయపడవలసిందిగా కోరింది. అయితే అందుకు అతను తిరస్కరిస్తూ రూన్సీరాణికి నమ్మకద్రోహం చేశాడు.

ఈ ద్రోహాన్ని రూన్సీ వ్యయాన అతని సైనికులే మండివేశారు. వారు గ్వాలియర్ రాజుపై తిరగబడి అతనిని అక్కణ్ణుంచి తరిమివేశారు. అప్పుడు బ్రిటిష్ స్వాధీనంలోని ఆగ్రా కోటలో గ్వాలియర్ రాజా గతిలేక తల దాచుకున్నాడు.

1857 స్వాతంత్ర్య యుద్ధం పూర్తిగా ముగిసాక మాత్రమే బ్రిటిషు వలస పాలకులు గ్వాలియర్ రాజాను ఆగ్రా కోటనుంచి గ్వాలియర్ తీసుకొచ్చి అధికారం తిరిగిఅప్పగించారు.

అంతేకాదు సింధియాలు పాసిస్టు, మత తత్వ, అర్ధ సైనిక తత్వంగల సంస్థఅయిన ఆర్.యస్.యస్.ను ఎర్పాటు చేయడంలో హెడ్గెవర్‌కు సాయపడ్డారు. ఆ సంస్థకు అప్పగించిన వలస కర్తవ్యాలలో ఒకటి సింధియాలే బ్రిటిష్ పాలకులకు సహాయ పడడం.

హెడ్గెవర్, ఆ తరువాత గోల్వాల్కర్ ఇద్దరూ కూడా గ్వాలియర్ రాజభవనం నుంచి పోషణ పొందినవారే. వివిధ సందర్భాల్లో ఆర్. ఎస్. ఎస్. కు పెద్ద మొత్తాల్లో డబ్బులు సింధియాలు ఇచ్చినవారే.

గాంధీని హత్య చేయడానికి నాథూరామ్‌గోడ్సే వుపయోగించిన రివాల్వర్ పై సింధియాల గుర్తులుండడం యాదృచ్ఛిక మేమీ కాదు, ఆహాహా ఏమి అమర వీరులు డి.

మాజీ రాజమాత విజయరాజెసింధియా చాలా కాలంగా జనసంఘ్‌కు మార్గదర్శకత్వం వహించే దేవతగా వుండడం కూడా కాకతాళీయంకాదు.

పరిచయం

చదరంగక్రీడాకారుడు సత్యనారాయణ

దక్షిణ భారతదేశంలో ప్రతి సంవత్సరం విద్యాసంస్థలలో జరుగు ముఖ్యమయిన అంతర పోటీలలో విజయవాడ ఆంధ్ర లయోలాకాలేజీ వారు నిర్వహించు పాదర్ దేవయ్య మెమోరియల్ పోటీ ఒకటి. 1976 లో ఈ పోటీలలో చదరంగం కలిపారు.

ఈ సంవత్సరం ఈ పోటీలలో ఆంధ్ర లయోలాకు చెందిన శ్రీ వి. సత్యనారాయణ, మద్రాసు లయోలా కాలేజి విద్యార్థి ఈ సం॥ యింటర్ యూనివర్సిటీ చదరంగ పోటీలలో రెండవస్థానం, తమిళనాడు జూనియర్ ఛాంపియన్‌షిప్, బెర్ట్రం ఛాంపియన్ షిప్, మద్రాసు పై.యం.సి.ఏ. పోటీలలో ప్రథమ స్థానం, మరియు మద్రాసు అంతర్ కళాశాలల ఛాంపియన్‌షిప్ పొందిన జాతీయ చదరంగ క్రీడాకారుడయిన జి. శేషశేఖర్‌ని నాల్గవ రౌండులో 45 ఎత్తులలో ఓడించి రోలింగ్ ట్రోఫీతోపాటు మంచి వ్యక్తిగత కప్పును గెలుచుకున్నారు.

ఈ సత్యనారాయణ 1960 ఫిప్రియర్ 24 న జన్మించాడు. 6 వ ఏటనుండి చదరంగం ఆడటం ప్రారంభించాడు. 1975 లో మొదటిసారిగా విశ్వేశ్వర గోదావరి జిల్లాలో నర్సాపూర్‌నుండి "సి" జోన్ చదరంగ పోటీలలో ఆడాడు.

1976 లో ఆంధ్రా లయోలా విజయవాడ నుండి ఆంధ్రా యూనివర్సిటీ జట్టుకి నాయకత్వం వహించి, నాగపూర్ అంతర్విశ్వవిద్యాలయ పోటీలలో ఆడాడు, 6పాయింట్లకు 3 1/2 సంపాదించాడు. 76 లోనే పాదర్ దేవయ్య మెమోరియల్ టోర్నమెంట్‌లో సహ క్రీడాకారుడు రమణూంతో కలిసి ద్వితీయ స్థానం పొందాడు. ఈ జట్టుకి కెప్టెన్ యితడే.

1977 లో మద్రాసు లయోలా వారు నిర్వహించు బెర్ట్రం టోర్నమెంట్స్‌కి ఆంధ్రా లయోలా జట్టుకి కెప్టెన్‌గా ఎన్నుకోబడ్డాడు. అనారోగ్యం వలన పోటీలో పాల్గొనలేదు.

77 నవంబరు 11 నుండి జరిగిన పాండే. మెం. పోటీలలో 5 పాయింట్లకు 4 1/2 పొంది ప్రథమ స్థానం పొందాడు. ఇతని తండ్రిగారు,తాతగారు మంచి చదరంగ క్రీడాకారులు.చదరంగంలోపేరుపొందుతున్నసత్యనారాయణ విజయవాడ లయోలాలో

ద్వితీయసం॥ఫిజిక్స్‌మెయిన్‌లో బి.యస్ సి. చదువుతున్నాడు. యితడుచదువులోనూ ఫస్టే. సెంట్రల్ గవర్నమెంట్‌వారి యన్. సి. యి. ఆర్.టి. స్కాలర్‌షిప్ పొందాడు. 1976మొదటిసం॥ పరీక్షలలో 829 మార్కులు యావరేజ్ వచ్చినవి. 99మార్కులు లెక్కలలో వచ్చినయి సూటికి. సత్యనారాయణ షటిల్‌బాడ్మింటన్ బాగా ఆడతాడు.ఆంధ్రా లయోలాకు ప్రథమస్థానం వచ్చినది ఒక్క చదరంగం పోటీలలోనే.

వెంపటి ఉమామహేశ్వరం

గొట్టంలో ప్రయాణం

ఇదొక పైప్ అనొచ్చు. కాని నిజానికి యిదొక కొత్తరకం రవాణా పద్ధతి.

లోపల లోహంపెట్టి తయారు చేసిన 2.5 మీటర్ల ప్లాస్టిక్ గొట్టం. 0.1 అట్మాస్ఫియరు వొత్తిడిలో నడుస్తుంది, పైప్ ఈ గొట్టం మొదలు మాస్కోలో ప్రారంభమవుతుంది. 600 కిలో మీటర్ల దూరాన వున్న లెనిన్ గ్రాడ్‌లో అంతమవుతుంది.

కాప్సూల్ దూదిరగా వుంటే రైలుపెట్టె ఆ గొట్టంలో దూసుకుపోతుంది. ఈ రైలు గంటకు 1500 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తుతుంది.

అయితే యీ రవాణా ఎర్పాటికి యింకా పేరు పెట్టలేదు. దానికి రూపొందించిన పైలెట్‌కి రీసెర్చ్ అండ్ డిజైను ఇన్‌స్టిట్యూట్ యింకా దీని ఏ పేరూ సూచించలేదు అనిలా ఇనుస్టిట్యూట్ ఏర్పాటే రెండేళ్ళలోపు.

మాస్కో నమీపంలో కొత్తకొత్త రవాణా సాధనాల పరీక్షల కోసం ఒక స్థలాన్ని కేటాయించేరు. ట్యుమెను లో కూడా పైలెరియా పెద్ద పరీక్షా స్థలం ఏర్పాటయిపోతున్నారు. రైలు పెట్టెలో గ్యాస్‌ను పంపిందైతే అతి వేగవంతమైన మార్గాలన్నీ అలక్షణ పరీక్షింపబడతాయి.

గ్యాస్‌ను పైప్ లైన్లద్వారా రవాణా చేస్తాని చెబుతుంటం. అదుగో మురుయిలో పైప్ లైన

అగ్నిశిఖలు

--- దాపూడి ప్రసాద్

అగ్ని శిఖలు గుండెల్లో మండుతున్నాయి
భీకర తుషాగ్ని విపంచులు మోగుతున్నాయి
వైప్లవజ్యోతులు పడగలెత్తి ఆడుతున్నాయి
దగాపడ్డ బ్రతుకులు తిరగబడుతున్నాయి

ఫ్యూడలిజం చీకటికోట బురుజుపై ఎర్రబావుటా ఎగరేశారు
ఉప్పొంగిన జనాలు ప్రచండ ఝంఝలా హోరెత్తారు
చెరసాలవాలైన నిర్దోషుల పంకెళ్ళు ఫెళఫెళా ఛేదిస్తున్నారు

ఎందరెందరో నిరుపేదలు కేకేసి మూటల్లో నడుస్తున్నారు

యుగాల ద్రోహులు కాలానికి కట్టిన చీకటి కట్లు
భూజానుల పదఘట్టనలో రక్తసిక్తమైన బ్రతుకు మెట్లు
గుండెల్లో "టక్...టక్..."స్పందించే సరాంతరబూట్లు
కాలం చరిత్ర పేజీలలో లిఖించిన రక్తాక్షరాల లైట్లు

కామంతో తాటిగుండలకుక్కలేసి శీలం దోచుకున్న రాజులు
నైలునదీ నాగరకతా కాలంనుంచి మహోజ్వలంగా వెలిగిన దేశాలు
శుకశాబ్దంలో గడపగడపకుఉరి తాడులా వేలాడే వేశ్యలు
పిచ్చెత్తిపోయి గొలుసులు తెంచుకున్న కోటానుకోట్ల బాగిలాలు

ఒక్కుమ్మడిగా తిరగబడుతున్నారు నిజమైన స్వాతంత్ర్యంకోసం
గుండెగుండెలో వెలిగిస్తున్నారు ఎన్నటికీ ఆరని మణిదీపం
నిద్రాణమైన జాతి జీవన పథాన కదిలింది చైతన్యరథం
నిప్పు లుమిసిన అవనిలో విరుస్తుంది చల్లని శాంతిపుష్పం



ఎడమవేపున కనిపిస్తున్నది ఐ ఎన్ ఎస్ నీలగిరినౌక:
ఇంధనం వగైరాలు తిరిగి నిలుపుకోడానికి మరో నౌకనైపు వస్తున్నది.

జలగర్భ వీరులకు జేజేలు

(నావికా దినోత్సవం సందర్భంగా ఈ వ్యాసం రాస్తున్నాం)

ప్రపంచంలోకెల్లా మిక్కిలి ప్రమాదకరమైన పనిని, చిన్న సంఖ్యలోగల అంకితమైన యువ నావికులు చక్కటి చప్పుడు లేకుండా మన దేశ మంతటా చేస్తున్నారు.

వారే నావికాదళ ఈతగాళ్ళు. వారు పలు రకాల వీర్యతలను నిర్వహించారు. నిర్వహిస్తునే వున్నారు. ఉదాహరణకు దేశంలోని ప్రధాన నదీ ప్రాజెక్టులయిన హీరాకుడ్, కొయ్నా, నంగల్ మరియు తుంగభద్రల వద్దనూ ఇంకా ఇటీవలి కొన్ని నెల్లు చెప్పవలసినవి గ్రీ, బియాస్, సట్లెజ్, లింక్ ప్రాజెక్టులలో కష్టతరమైన వీర్యతలను నిర్వహించారు. మునిగిపోయిన నౌకలను, కూలిపోయిన విమానాలను బయటికి తీశారు. టెంగార్, వంతాబులలోని నదులనుండి బస్సులను బయటికి తీసారు.

గుజరాత్ సముద్రతీరానికి దూరంగా సముద్రంలో పడవేసిన టొంగబంగారాన్ని, మహారాష్ట్రలో మానవపశువాలను, ఆంధ్రలో మారణాయుధాలను వెలికి తీశారు. దేశ మంతటా నౌకలు, పోర్టుట్రస్టులు, విద్యుత్ స్టేషన్లకు అవసరమైన జలగర్భ పరికరాలను నిర్వహించారు. అస్సాంలో ఇటీవల లేడ్ హూర్ ఎక్స్‌ప్రెస్‌కు ఘోరప్రమాదం జరిగిన సందర్భంగా నీట మునిగిపోయిన ఇంజిన్ నుండి ప్రయాణీకులను పస్తువులను బయటికి తీసి అమూల్యమైన సేవ చేశారు.

జలగర్భంలో పని చేసే ఈ యువ ఈతగాళ్ళ పని తేలికైనదేమీ కాదు. ఉదాహరణకు ఒక నీటిప్రాజెక్టువద్ద డామ్ పగుళ్లను పుష్కరిచే పని వీరికి అప్పగించబడిందనుకోండి. నీటిమట్టంనుండి క్రింది వైపుకు వెళ్ళే ఈ పగుళ్లు కాంక్రీట్ గడులను పోలివుంటాయి. వీనిలోని శిలలు, పంక్రు, రాతిముక్కలను వీరు తొలగించవలసి వుంటుంది. ఎనిమిది అడుగుల పొడవు, నాలుగు అడుగుల వెడల్పు వుంటే ఇరువైపున గడులను పోలిన ఈపగుళ్లు 100 అడుగుల లోతున కూడా వీరు పని చేయవలసి వుంటుంది.

ఈ జలగర్భవీరులు, కాంక్రీట్‌గడులలోని వెళ్ళనివుకు పగుళ్లు వుంటే చువ్వలు నిర్మాణాలను తడుముకుంటూ అడుగుకు చేరకోవలసివుంటుంది. పూర్తిగా చీకటిలో తడుముకుంటూ మాత్రమే పని చేయవలసి వుంటుంది. బయటికి వచ్చేవరకు తరచుగా అతని చేతులనిండా గాయాలే కనిపిస్తాయి. దారికి అడ్డంగా వున్న వానిని, మెరుగయిన సాధనాలతో పగులగొడుతాడు. అవుడుదానిని పైకెత్తాలని క్రెయిన్‌కు సూచనలిస్తాడు.

వ్యోమగామిని పోలిన రాక్షసాకారం

నీటిలో మునగడానికి సన్నద్ధమైన ఈతగాడు దుస్తులు, పరికరాలన్నీ తగిలించుకుని తరువాతవ్యోమగామి ఆకారాన్ని పోలి వుంటాడు. అతని ఈత దుస్తులు ప్రత్యేక రబ్బరుతో చేయబడతాయి. తగరము, రాగితో చేయబడిన శిరస్త్రాణమును ఇత్తడితో పట్టం చేస్తారు. దాని మొత్తం బరువు 52 పౌనులు వుంటుంది. చర్మముతో తయారు చేయబడి ఇత్తడి కవచాలు కల్గివున్న బూటు ఒక్కొక్కటి 18 పౌనులు వుంటుంది. ఇవి అతనిని నీటిలో నిలారుగా వుండడానికి దోహదపడతాయి. ఈ విధంగా నీటిలోకి వెళ్ళి పోవడానికి సిద్ధమయ్యేసరికి అతని శరీరంపై అదనంగా 200 పౌనుల బరువు చేరుతుంది. ఈతగాడు నీటిలో ప్రవేశించగానే నీటిలో మునిగిపోతాడు. జటిలమైన పనినంతా జలగర్భంలో కటిక చీకటిలో చేయాలిసిందే. బయటి ప్రపంచంలో అతనికి పోన్ సంబంధం మాత్రమే వుంటుంది. దాని ద్వారానే అతడు బ్రతికి వున్నట్లు తెలుసుకోగలం. పంపబడుగుల లోతునుండి అతని మాటలను బయటనున్న వారు స్పష్టంగా వినగలుగుతారు.

ఈ పనికై బయట నిలుచుండబడినవారు అప్రమత్తంగా వుంటారు. ఏదుచేసినంతసేపటిలో ఆ వ్యక్తి జీవితం పీకపైనదని అవగతపడి వుంటుంది. అతనికి గాలి సప్లయి చేసే గొట్టము, అత్యవసర పరిస్థితిలో గ్రాడులో బయటికి లాగడం. "మార్గదర్శకంగా" వుండే మంచి "సురక్షత్రాడు" ఇవన్నీ బయటనున్న వారే నిర్వహిస్తారు. వీని నిర్వహణ సరిగా లేనిచో ఈతగాడు అక్కడే మరణిస్తే ప్రమాదముంది. దీనికి రోజుగా అనుభవజ్ఞుడైన ఆఫీసర్ ఒకరు పెరిపోర్ వంటి పనులు, గాలి సప్లయిని అదుపులో వుంచుతారు.

ఆందోళన, ఉద్రిక్తతల సమ్మిళితం

ఈ ఈతగాళ్ళ బృందానికి నాయకత్వం వహించే అధికారి అర్థరాత్రులు ఎప్పుడూ ఆందోళన ఉద్రిక్తతల సమ్మిళితంగా వుంటాయి. ఎందుచేతనగా మొత్తం పని, తన బృందం ఈతగాళ్ళ ప్రాణాలకు బాధ్యత అయినప్పటికీ వుంటుంది. ఒక ఈతగాడు నీటిలోకి వేగంగా మెళ్ళిపోయినదో శరీరంపై అకస్మాత్తుగా పత్తిడిల మార్పు రావడంతో రక్తం అతని ఉపిరితిత్తులలోకి వేగంగా వెళ్ళుతుంది. ఈ విధంగా ఈతగాడు తన నెత్తురు మడుగులలోనే సమాధి అవుతాడు. పని సమయంలో క్రెయిన్ లేవనెత్తే దిమ్మె, అతనికి దీకొనే ప్రమాదం వుంది. ఎయిర్ లిఫ్టు గొట్టాలలో అతని చెయ్యి యిరుక్కునే ప్రమాదం కూడా వుంది. తన దుస్తులను తానే యాదృచ్ఛికంగా కోసుకొనే ప్రమాదం కూడాలేకపోలేదు. అపుడు నీరు శిరస్త్రాణములో ప్రవేశించి మునిగిపోతాడు. ఈతగాడు పైకి దళలవారీగా కాకుండా, వేగంగా వచ్చినచో రక్త ప్రసరణలోకి గాలి బుడగలు ప్రవేశించి నష్టతాతం వచ్చే ప్రమాదంవుంటుంది.

ఎప్పుడూ మందహాసము, సప్రభత, సాహసము, అప్రమత్తత, సద్దుబాటు పనస్థైర్యము, ధైర్యత, బాధ్యతలవల్ల మెలకువ, ఇవి వీరిలో కొట్టవచ్చేట్లు కనబడే స్వభావాలు. నీటిలోకు, పనిచేసే స్థలంలో ఇరుకు అనే భయం వీరికి వుండకూడదు. బాధ్యతల నిర్వహణలో సహకార భావం వీరిలో పెంపొందడం అవసరం. ఇవి యీ బృందానికి వుండాల్సిన ప్రధాన అర్హత.

ఇటువంటి ప్రమాదకరమైన ప్రతిపలాపేక్షలేని పనిని వారెందుకు చేపడుతారు. సాధారణమానవునికి తెలియనటువంటి సాహసయాత్ర కాబట్టి అని వారంటారు. జలగర్భంలో తనువునికి అడ్డంగానిలిచే పాములు, తాళ్ళేసు కర్రలతో హడలగొట్టి పనులను యితరనిరోధకాలను గురించి వీరు ఎంతో ముచ్చటగా చెపుతుంటారు. ఇంతకన్నా పెద్ద అవాంతరాలను ఎదుర్కొని అధిగమించాలని, కుతూహలాన్ని కనబరుస్తారు.

జలగర్భ యుద్ధవ్యూహాలలో భారత నావికాదళ ఈతగాళ్ళకు మందుపాతర్లను నాటడం లోనూ, మందుపాతర్లను తొలగించడంలోనూ శత్రు నౌకల అడుగున మందు పాతరలను పెట్టడంలోనూ ప్రత్యేక శిక్షణ యిస్తారు.

సోవియట్‌లో వైద్యసౌకర్యం

దేశంలోని పౌరులందరికీ సోవియట్ రాజ్యాంగం ఆరోగ్య రక్షణకు హామీ ఇస్తున్నది. ఈ హామీ దేశంలోని ప్రతి పౌరునికీ వర్తిస్తుంది. వైద్య సహాయం అంటే డాక్టర్‌తో కేవలం మామూలుగా ఆరోగ్య విషయమై సంప్రదించడం దగ్గర్నుంచీ అతి క్లిష్టమైన శస్త్ర చికిత్సదాకా అంతా ఉచితమే.

పౌరులు ఏటా కనీసం ఒక్కసారైనా క్షుణ్ణంగా వరీక్ష చేయించుకుంటారు. రోగ నివారణ ఉద్దేశ్యంతో ఆ విధంగా ఏటా పరీక్ష చేయించుకుంటారు.

తీవ్రమైన రక్తపోటు: గుండెజబ్బులు, క్షయతర యుగ్మతలు వున్న రోగుల పేర్లు నమోదు చేసుకుని క్రమబద్ధంగా వారి ఆరోగ్యాలను పరీక్షిస్తుంటారు. తీవ్రమైన రోగాలను నివారిందడానికి మొత్తం జనాభాకు సకాలంలో వ్యాక్సినేషన్ చేస్తారు.

వైద్యవిజ్ఞానం

మశూచి, ప్లేగు, టైఫాయిడ్ జ్వరం, క్షయ, పోలియో మెలిటస్, డిప్తీరియా లాటి ప్రమాదకరమైన అంటు రోగాలు ఇపుడు ఆ దేశంలో మచ్చుకి కూడా లేవు. ప్రపంచంలోని మొత్తం డాక్టర్లలో మూడింట ఒక వంతు మంది [8 లక్షల 60 వేలమంది] సోవియట్ యూనియన్‌లో వున్నారు. ప్రస్తుత సంవత్సరం ప్రణాళిక అంతం [1980]నాటికి డాక్టర్ల సంఖ్య 9 లక్షల 60 వేలకు చేరుకుంటుంది.

అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీ దేశాల్లోని మొత్తం డాక్టర్లకంటేనూ సోవియట్ యూనియన్‌లోని డాక్టర్ల సంఖ్య ఎక్కువ. దేశంలో దాదాపు 100 స్పెషలైజ్ చేయబడిన వైద్య పాఠశాలలు వున్నాయి. ఏటా ఇందులోనుంచి 35 వేల మంది స్పెషలిస్టులు తయారవుతారు. ఆసుపత్రులలో వుండే రోగులందరికీ ఉచితంగానే వైద్య సౌకర్యం కల్పిస్తున్నారు.

క్యాన్సర్, రక్తహీనత, క్షయ, కీళ్ళ నొప్పులు గల పేషెంట్లకు మందులు ఉచితంగా సరఫరా చేస్తారు. మందులు చాలా చౌక. సోవియట్‌లో ప్రతి 300 మంది పౌరులకు ఒక డాక్టర్ చొప్పున ఉన్నారు. ప్రతి 8+ మందికి ఒక పడక సౌకర్యం కల్పించారు. దేశంలో మొత్తం 30 లక్షల పడకలున్నాయి. అయినప్పటికీ డాక్టర్ల సంఖ్య చాలదని ప్రభుత్వం భావిస్తున్నది.

ఆసుపత్రులు సాధారణంగా నగరాలకు వట్టణాలకు దూరంగా వుంటాయి. ప్రతి ఆసుపత్రిలో న్యూరాలజీ, కార్డియాలజీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ, ఎండోక్రినాలజీ లాటి ప్రత్యేక విభాగాలుంటాయి. ఆసుపత్రి చుట్టుపక్కల పచ్చని ఎత్తైన చెట్లు వుంటాయి. దాతావరణం పరిశుభ్రంగా ప్రశాంతంగా వుంటుంది.

ఏర్ అంబులెన్స్ సౌకర్యాలు, ప్రథమ చికిత్స సౌకర్యాలు అద్భుతంగా వున్నాయి. మారుమూలల్లోని ప్రజలకు వైద్య సౌకర్యాలు కల్పించడానికి 200 ఏర్ అంబులెన్స్ కేంద్రాలున్నాయి. ప్రభుత్వ బడ్జెట్‌లో ఎక్కువ శాతం అలా కేటాయించడం జరుగుతున్నది. సోవియట్ పౌరులని సగటు ఆయుః ప్రమాణం పెరుగుతుంది.

అర్థమెటికంగా చూస్తే మనకు ఇప్పటికీ మనం పౌరులకు ఎలాంటి పని కలుగుతుందో వివారించడానికి ప్రభుత్వం కొన్ని దూరపు స్వయంగా వెల్లడించింది. కన్వలెస్సెంట్ వార్డులో వుంటే రోగి మొత్తం 3260 డాలర్లు చెల్లించుకోవాలి. అమెరికాలో మామూలు వార్డులు ఇంత మొత్తం భరించలేనన్నది నిస్సందేహం. కాబట్టి ఈ బహిరంగ ప్రపంచాన్ని పదలిపెట్టదలచే అతనికి మార్గం లేదు. అమెరికాలో మెడికల్ ఇన్సూరెన్సు పద్ధతులు కానీ ఆరోగ్య సహాయక సంస్థ పద్ధతులు కానీ అన్నివేళ్లా అందరకూ సమానంగా వర్తించేలా లేవు. అత్యవసరమైన వైద్య సౌకర్యాన్ని పొందడంలో ఆర్థిక సమస్యలు అసలు ఎందుకు అవరోధం కావాలని ఒక గుండెరోగి మదూదుకు జాన్ అలీ గ్రాంటీ రాస్తున్నాడు.

ఆరోగ్య రక్షణనుబట్టాక మౌలికమానవ హక్కుగా ఎందుకు పరిగణించ రాదని ఆయన ప్రశ్నిస్తున్నాడు.

అమెరికా ప్రభుత్వం దేశంలోని గుత్తపెట్టుబడిదార్లస్థితివల్ల సంతృప్తి ప్రకటిస్తున్నదే కానీ, ఏటా లక్షలాది పౌరులను దరిద్రస్థితికి నెట్టివేస్తున్న మెడికల్ బిల్లులవల్ల అంతోనన్న దెబ్బపడేదీ లేదని న్యూస్ అండ్ వర్ల్డ్ రిపోర్టు నష్టంగా రాసింది.

చిత్రం ఏమిటంటే దేశంలోని సాధారణ పౌరుని ఆరోగ్యం పరిమితంలో అధ్యక్షుడు కార్టర్‌ను ఎలాటి మానవ హక్కుల సమస్య గోచరించడంలేదు. ఈ రంగంలో దూరగుత్త పెట్టుబడిదార్లు ప్రయోజనాలు కలిగి వుండటం అదేనని అనుకోవలసి వస్తుంది. ఇలా అంటే పెట్టుబడిదారీ దేశాల్లో సాధారణ పౌరుల ఆరోగ్యం గతి ఎంతో?

1864 ఉప్పెన విషాదస్మృతులు

"త్రుంపాడు నీటిపారుదల పథకం గతంలోకన్నా బాగుపడుతుందని భావిస్తున్నారు. ఉప్పెన లోపు రాజమండ్రి ప్రభుత్వ సంభవించింది. దానిని పట్టించుకోవడానికి మాలలు చాలవు."

1864 నాటి బందరు ఉప్పెనను గురించి అప్పటి కృష్ణాజిల్లా కలెక్టర్ జి. చార్ల్టన్ ఆ నాటి రెవిన్యూబోర్డు సెక్రటరీ హామిల్టన్‌కు పంపిన నివేదికలో పై విధంగా పేర్కొన్నారు.

ఎమిలనాడు అర్కివ్స్ డిపార్టుమెంట్‌లో పాత రికార్డులు పరిశీలిస్తే ఈ విషాదం తాలూకు వివరాలెన్నో తెలుస్తాయి.

అది 1864 నవంబరు 1వ తేదీ. రాత్రి 8గంటలు. అర్ధరాత్రినుంచి వర్షం తెల్లవారుజామున 3గంటల వరకు దంచికొట్టేసింది. మరుసటి రోజు ప్రళయం తుంచు ప్రారంభమైంది. రెవిన్యూ సర్వేసూపరింటెండెంటు గుంటూరులోని రెవిన్యూ సర్వే ఆఫీసుకు పంపిన నివేదికలో ఇలా అన్నారు.

"తుపాను గాలుల తీవ్రత చండ ప్రచండంగా వుంది. నా జీవితంలో ఇలాంటిది నేను చూడలేదని ఆ అధికారి అన్నారు.

అనాటి రెవిన్యూ సెటిల్‌మెంట్ ఆఫీసుకి చెందిన ఒక అధికారి లేఖలో ఈ క్రింది విషయం వెల్లడైంది:

"దాదాపు పట్టణం [మచిలీపట్టణం] యావత్తూ తుడిచిపెట్టుకు పోయింది. ప్రతి యిల్లూ నేలమట్టమయింది. చేలూరి మంది మనుషులు, జంతువులు దుర్మరణం పాలయ్యారు. గట్టి భవనాలు మాత్రమే నడి పోకుండా మిగిలాయి"

తుపాను సంభవించిన తొమ్మిది రోజులకు కలెక్టర్ ధార్న్‌హిల్ వివరాలిస్తూ చనిపోయిన వారి సంఖ్యమాత్రంయివ్వడానికి సాహసించలేదు. ఇలా అన్నాడు:

"పట్టణం జనాభాలో నాలుగింట ఒక వంతు నాశనమైందంటే నేను అతిశయోక్తులు చెప్పినట్లుగాదు. దాదాపు నాలుగింట మూడు వంతుల ఆస్తి ధ్వంసమయి పోయింది."

కచ్చేరీకి రికార్డులను జరిగిన నష్టం గురించి మాత్రం కలెక్టర్ అచ్చితంగానే చెప్పాడు.

"కచ్చేరి అంతా నీట పూర్తిగా మునిగిపోయింది. స్టాంపులన్నీ నాశనమై పోయాయి. నేటివ్ రికార్డు రూములోపాటు ఇతానా చిన్నాభిన్నమై పోయింది"

కలెక్టర్ తన రిపోర్టులో ఇంకా ఇలా రాశాడు.

"కచ్చేరి వరండా లోకి కొట్టుకొచ్చిన గేదెలశవాలను తొలగించుకోవలసి వచ్చింది. కొన్నాళ్ళపాటు శవాలను పూడ్చడం తప్ప మరే పనీ చేయలేదు. ఇప్పటికీ వందలాది కళేబరాలు పూడ్చిపెట్టబడనివి వున్నాయి.

నా కాంపౌండు లోనే నాలుగు మానవ కళేబరాలను, 50 పశు కళేబరాలను పూడ్చి పెట్టడం జరిగింది. ప్రక్క కాంపౌండులో మరో 20 మానవ కళేబరాలు."

తరువాత ఒక మహానికి పునరావాస కార్యక్రమాలను ప్రభుత్వ సాయాన్ని ఉద్దేశిస్తూ అదున ఇలా అన్నాడు.

"బందరు తాలూకా లోని ప్రతి గ్రామమూ గుడివాడ, రేపల్లె తాలూకాల్లోని అనేక గ్రామాలు సముద్ర జలంలో మునిగిపోయాయి.

కొత్తపాలెంలో 100 మంది మరణించారని రేపల్లె తాహశీల్‌దారు తన నివేదికలో పెట్టాడు. పెట్ట వంటలకు కూడా భారీ నష్టం జరిగింది. పొగాకే సాంతం నీట మునిగిపోయింది.

పాచ్చాపురం, బంటుమిల్లి గ్రామాల్లో అనేక ఇళ్ళు నేల కూలిపోయాయి. దాదాపు 150 మంది మరణించారు. అనేక వళువులు చనిపోయాయి.

నిడాంపట్నంలోని రజిస్ట్రేషన్ అసిస్టెంట్ సూపరింటెండెంటు ఇలా రాశాడు:

"అనేక రోజుల అరమైలు నుండి ముక్కాలు మైలు దూరం దాకా భూమి మీదికి కొట్టుకొచ్చాయి.

ఉప్పు గుండలన్నీ సముద్రం నీటిలో నిండిపోయాయని, చినగంజాం సబ్ రిజిస్ట్రారింటెండెంట్ తెలిపారు. పోలీసు స్టేషన్‌తో సహా అనేక ఇళ్ళు కూలిపోయాయి.

పుంటసాల గ్రామ మునసబు యిలా రాశాడు. "ఈ గ్రామం పరిహద్దుల్లోనూ ప్రక్క గ్రామాల పరిహద్దుల్లోనూ అనేక శవాలు ఎక్కడికక్కడ పడివున్నాయి. గృహ నిర్మాణ పరికరాలన్నీ కొట్టుకు పోయాయి. వాటిని దొంగలు ఎత్తుకు పోతున్నారు."

రైతులకు రక్షణ సాయం కావాలని కోరుతూ కలెక్టర్ ధార్న్‌హిల్ యిలా రాశాడు:

"ప్రభుత్వ తక్కావీలు లేకుండా రైతులు వచ్చే సీజన్‌లో వ్యవసాయ కార్యక్రమాలు ప్రారంభించలేరు"

మొన్న నవంబరు 19 వ తేదీన సంభవించిన తుపాను, ఉప్పెన కూడా దాదాపు 1864 నాటి అంత తీవ్రమయిందే అని పాత రికార్డులు చూస్తే స్పష్టమవుతోంది.

సెక్సుహాస్పటల్

దురభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించలేనివారు వెంటనే సంప్రతించండి!

డా. A. పూర్ణచంద్రరావు
(సెక్సుస్పెషలిస్టు) M.D. F.N.F.U (CEYLON) R.A.M.P
గవర్నరుపేట మ్యూజియంరోడ్ విజయవాడ-2 (A.P)

అన్ని విధ వ్యాధులకు ఉత్తమ చికిత్స.

డాక్టర్ సిహెచ్. వెంకట్రామారావు



పిల్లలాగానే పైర్లు కూడా ఏపుగా పెరగాలంటే పుష్టికరమైన ఆహారం ఇవ్వాలి. అందుకై నత్రజని, భాస్వరం, పోటాష్‌లను అవసరమైనంతగా పైర్లకు వేయాలి. విజయ్ కాంప్లెక్స్ ఎరువుల్లో ఈ మూడు ముఖ్య పోషక పదార్థాలు సరియైన పాళ్ళలో వున్నాయి.

మీ భూముల, పంటల అవసరాన్ని గుర్తించి తయారు చేసిన కాంప్లెక్స్ ఎరువులే విజయ్ 17.17.17, విజయ్ 14.28.14, విజయ్ 24.24.0.

ఆసియాలో పెద్దది, అధునాతనమైనది అయిన మద్రాస్ ఫర్టిలైజర్స్‌వారి కర్మాగారంలో విజయ్ ఎరువులు మీకై తయారుచేయ బడుతున్నాయి.

విజయ్ ఎరువులనుగురించి ఇంకా వివరాలకు ఈ క్రింది వారిని సంప్రదించండి.

ఏరియా మేనేజర్
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, శాంతి నగర్ కాలనీ, హైదరాబాదు - 500 028

VIJAY MADRAS FERTILIZERS

'సీతామాలక్ష్మి' నూతనతార తాళ్ళూరి రాజేశ్వరితో శ్రీధర్

కె. విశ్వనాథ్ దర్శకత్వంలో శ్రీధర్, చంద్రమోహన్ సరసన నూతన తార రాజేశ్వరితో

"సీతామాలక్ష్మి"

నిండు మనిషి

సీతాలు వంట చేస్తోంది. సామాన్లు పెట్టుకోడానికి కట్టిన అటకమీద చిన్నిల్లా వంగా పడుకుని ఉన్నాడు కొండయ్య.

కొండ : ఆకలేస్తోంది తొరగా వానమ్మా.

సీతాలు : అవుతోంది గాని అది కట్టిన కమకోటానికాదు. సాయాన్నమైతేగానికి.

కొండ : ఏంటోయ్ అయికళాసీగా నిలబడి వంట చేసోడానికి అన్న అడగలు కడితే కింద కూర్చుని వంట చేస్తున్నావ్. నువ్వు నాకు చెప్తున్నావా?

రవి వచ్చాడు. వెనగ్గా ఓ కూలీ రెండు కేడుకుర్చీలు తెచ్చిపెట్టాడు.

రవి : హలో... సరితాదేవిగారూ...

ఆశ్చర్యంగా చూశారిద్దరూ.

కొండ : ఆ పేరేంటి బాబూ : దాని పేరు సీతాలు కేసు...

రవి : సీతాలన్న పేరు నిన్నటిదాకా... మీ తాతకి, మీకు తెలిసిన పేరు... సరితాదేవి అన్నది రేపటినుంచీ మా తాతకి, మాకూ తెలియాల్సిన పేరు... అవునూ...మీరే వంట చేస్తున్నారు... ఇవాళ వంటమనిషి రాలేదా?

సీతాలుకి అర్థంకాలేదు. ఆశ్చర్యపోయి అడిగింది.

సీతా : వంట మనిషేంటిరాబాబూ! మావంట కోసం మేమేగా చేసుకుంటాం.

రవి : ఆఁ... తీరిక వేళల్లో తీరు అడిగా వంటచెయ్యడం మీ హాబీ అన్నమాట కదా?

ఏమీ అర్థం కానట్టు వెర్రిమొహాలేసుకొని చూస్తున్నారిద్దరు.

రవి : ఏమిటాలోచిస్తున్నారు? రేపటినుంచీ వృత్రికలవాళ్ళు ఇలాంటి ప్రశ్నలేవేస్తారు. కాటికి స్టైలిష్‌గా జవాబిస్తూ వుండాలి.

కొండ : అబద్ధం చెప్పమంటావా

రవి : అదిగో ఆ ఆలోచనే వద్దు అసలు చూడు. బజార్లో అంగడిలో దొడితే బిళ్ళ అంటారు. దాని ఖరీదు రెండు రైసులు. దాన్ని రంగుకాగితాల్లో చుట్టి గాజుసీసాల్లో ఉంచితే "స్వీట్" అంటారు. దాని ఖరీదు పదిరైసులు. (నవ్వు) బిళ్ళకిరాదు. దాన్ని చుట్టిన కాగితానికి. అలాగే ఇక్కడ గౌరవం మనిషికి రాదు. అతడు చూపించేదర్శనానికి, దర్శనానికి. ఏదీ తుసారి సరిగా జవాబు చెప్పాలి. మీ అభిమాన రచయిత ఎవరు?

సీతా : నీకు గవిరి దాస్కో.

రవి : నీకు గవిరి దాస్కోడం ... కాదేమిటి?

సీతా : మీరేగా తమరుకోసంగా చెప్పమన్నారు. నీకు గవిరి దాస్కో.

ఈ సన్నివేశం యువచిత్ర వారదు క్రిందట యువనిర్మాత కె. మురారి నిర్మిస్తున్న "సీతామాలక్ష్మి" లోనిది. కె. విశ్వనాథ్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో సీతాలుగా తాళ్ళూరి రాజేశ్వరి, కొండయ్యగా చంద్రమోహన్, రవిగా శ్రీధర్ యిరవై ఉన్నారావు, జి. యస్ ఆర్ మూర్తి, మిల్ నారాయణ, కూరాడుల సత్యనారాయణ, అంకి నీడు, రమ, సాంబశివరావు పల్లవి, సుధ, తాన్సేన్, జయమాలిని, కృష్ణమోహన్ తులసీదాస్ మరియు అల్లు రామలింగయ్య, సాక్షిరంగారావు, పిలిప్రసాద్, దేవదాస్ నటిస్తున్నారు. మాటలు: జంధ్యాల పాటలు: సినారె, సంగీతం: కె. వి. మహదేవన్ కెమెరా: యం. రాజగోపాల్ కళ: తోట కూలూరు జి. జి. కృష్ణారావు, సహకార దర్శకత్వం: సుబ్బారావు నిర్వహిస్తున్నారు. కె. సుబ్రహ్మణ్యం నాయుడు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని లక్ష్మీ పిలిం‌స్‌వారు విడుదల చేస్తున్నారు.



రూతురా? కాదురా?

నిర్మాత శ్రీ వి. సుబ్బారావు అంబాల్ పుత్ర మూవీస్ పతాకం క్రింద నిర్మిస్తున్న సుందర చిత్రానికి రూతురా? కాదురా? అనే నామకరణాన్ని నిర్ణయించారు. పర్యావరణ పాప్లు నెంబరుమీద కథానుసారంగా పాటు కమనీయ నన్నాంచే బోన్నరసం ప్రధానంగానాల ఈ చిత్రానికి ప్రముఖ రచయిత శ్రీ సి. ఎస్. రావు, సి. ఎ. లిటి, ప్రేక్షక లోకాన్ని పరవశింపజేసేలా పాట్ల రచనం నిర్వహిస్తున్నారు. శ్రీ సి.యస్.రావు ఈ చిత్రానికి

శ్రీ చక్ర నిధివాసా-

- స్వామి జగదేలు చిన్నిలాసా

నా స్వామి శ్యామలా శ్రీనివాసా...

అనే ఓ ఎర్రని భక్తిపర గీతాన్నిరచిం ప్రేంచను మమిమంపజేసేలా వ్రాశారు.

శ్రీ కె. అప్పలాచార్య సంభాషణల రచన ఈ చిత్రానికి మరో హైలైట్ కానుంది. కొన రాజు, రాజశ్రీ గారు కూడా కొన్ని పాటలు ఈ చిత్రానికై రచించారు. గత మాసం ఎ.వి.ఎం స్టూడియోలో ఓ భ్రమ్మాండమయిన భవనము నిర్మించి ఈ చిత్రంలో నటిస్తున్న తారలందరికీ ఫోటోలు తీసారు. 13 రోజుల చిత్రం పూర్తిచేశారు. త్వరలోనే ఈ చిత్రం తొలిరీలు నెరవుపుతుంది. మరిన్ని ముగింపు,

"కన్న వారిల్లు"లో జయమాలిని

వంటకేటాలు, చిరంజీవి, సత్యనారాయణ, గుమ్మడి, రాజబాబు, మరియు విజయకుమార్, రవి ముఖ్యపాత్రధారులు పోషిస్తున్నారు.

జనవరిలో పూర్తి ద్వారా విడుదలయ్యే ఈ సెంటిమెంటల్ స్టంట్ చిత్రం శ్రీ యస్. డి. లాల్ దర్శకత్వంలో సర్వజనరంజకంగా రూపొందింది. గొల్లపూడిగారి మాటలు, సత్యంగారి సంభాషణలు, బాలకృష్ణ బోయగ్రీ, వాలిగారి కళ, కోదండరి గోపాలకృష్ణగారి కూర్పు చిత్రం యొక్క అందమును పెంచి క్రొత్త అందాలు తెచ్చిపెడుతున్నాయి.

"అందరూ! ఆగరూ! అదరరూ!" చిత్రం షూటింగ్ ప్రారంభోత్సవంలో జయచిత్ర, సత్యనారాయణలతో శ్రీ కామరాజు (పూర్ణా) శ్రీ హనుమంతరావు (నిర్మాత)

'అందరూ! ఆగరూ! అదరరూ!'

లోగడ 'నా పేరే భగవాన్' చిత్రాన్ని చేయడం జరిగింది.

ఆంధ్రప్రజలు అందరికీ విజయవంతం అయిన ఈ చిత్రం ప్రముఖ నిర్మాత శ్రీ లక్ష్మీనారాయణ ఎంటర్ ప్రైజెస్‌వారు తమ తదుపరి చిత్రంగా 'అందరూ! ఆగరూ! అదరరూ' అనే సామాజిక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దీనిలో ఒకటి రెండు పాటలు పాడినారు. స్టూడియోలో రామ్మోహన ఫిల్మ్స్‌లో ప్రత్యేకంగా రూపొందించబడిన ఓ భవనంలో రెండు సంవత్సరాలు సమగ్ర సంబంధపడిన సన్నివేశాన్ని తొలిగా చిత్రీకరించారు. హైదరాబాద్‌లో స్టూడియోస్ లో షూటింగ్ జరిపి నవంబరు 21, 22, 23 తేదీలలో రికార్డు చేయడం జరిగింది. కృష్ణ, సత్యనారాయణ, మోహన్‌బాబు, ప్రభాకరరెడ్డి, అల్లు రామలింగయ్య, అన్నపూర్ణ, అక్కినేని జానకి, జయచిత్ర, జయమాలిని, హంస మున్నగు తారలందరూ నటిస్తున్న ఈ సందేశ చిత్రాన్ని హైదరాబాద్ స్టూడియోస్‌వారు త్వరలో విడుదల చేయనున్నారు.

"ది నాటీపైర్" చిత్రంలో బాలు

"ది నాటీపైర్"

సుధీర్ ఎంటర్‌ప్రైజెస్, హైదరాబాద్ వారి తొలి ఆంగ్లచిత్రం "ది నాటీపైర్"

సంపన్న కుటుంబానికి చెందిన సుచి, సోనీ అక్కాచెల్లెళ్లు, వారాంతపు శెలవు దినాల్లో తాతగారింటికి వెళ్ళి తిరిగివచ్చే అంతాన్ని, మార్గమధ్యంలోను, తాతగారి ఇంట్లోనూ, వారి సరదాలను తీర్చుకొంటూ, వారుచేసిన సాహస కృత్యాల పర్యవసానం, సీరియస్‌గా, హాస్యరసభరితంగా శ్రీ కృష్ణరాజు నిర్వహించారు.

పసిపిల్లలు తాము కోరుకున్న వినోదాన్ని తమకున్న ఇష్టాన్ని ప్రదర్శించి - బాలలకు వికాసాన్ని కల్పించ తలపెట్టిన ఈ చిత్ర నిర్మాత శ్రీ భాస్కరరాజు.

ప్రధానంగా ఒక జానపదిని, జేబుదొంగలను, త్రాగుబోతులను తమ చిన్నతనపు చేష్టలలోను, ఈ దుష్ట లక్షణాల పర్యవసానాన్ని గానం చేస్తూ కనువిప్పు కలిగిస్తారు ప్రధాన పాత్రధారులైన సుచి—సోనీ లు.

పదునాలు ఉదయం క్షుద్ర దేవతకు బలి ఇవ్వ తీసుకెళుతున్న గ్రామస్థులలోపాటువెళ్ళి సమయోచితంగా అమాయక ప్రాణిని రక్షిస్తారు.

సుందరశైలిలో హత్తిన దైలాగులతో బాలలు వినోదం—పరామర్శ కల్పించడంలో నిర్మాతలు తలపెట్టిన తొలి ప్రయత్నం "ది నాటీపైర్" హైదరాబాదులో ఈ నెల 9 వ తేదీ విడుదల కానున్నది.

చిన్నారిపాపల తాతగా ప్రముఖ రంగస్థల కళాకారుడు శ్రీ ఎ.సైదప్పనాయుడు, ఆంటీగా భారతీ కృష్ణమూర్తి, స్థూలకాయులు శ్రీ నాగేశ్వరరావు, నాటి నాగ్ త్రాగుబోతుగా శ్రీ ఎస్. ఎస్. మూర్తి స్మాకర్‌గా శ్రీ వి.ఎస్. మూర్తిలు నటించారు.

తెలుగునాటి బాలలు - వారి క్రీడలను తెలుగు నటులు ఆంగ్ల సినిమాలో అనుకరణలో రూపొందించిన తొలి "ఇంగ్లీషు" చిత్రం "దినాటి పైర్".

—లక్ష్మణ్

అహోబిలం ఫారెస్ట్‌లో

"అడవి మనుషులు"

రణభేరి, లక్షణకుటుంబం, విప్లవకూర్పు, విజయం, మాయాజిత్రీంద్ర, సీతారామ వన వాసం— మున్నగు భ్రమ్మాండమైన చిత్రాలను నిర్మించి ఆంధ్ర ప్రజలకు సమర్పించిన పి. యస్. ఆర్. పిక్చర్స్ వారు ఈసారి మరో మహత్తర కానుకగా "అడవి మనుషులు" చిత్రాన్ని అహోబిలం ఫారెస్ట్‌లో శరవేగంగా చిత్రీకరిస్తున్నారు. భయంకరమైన అడవి లోయలో 150 మంది జానియర్ నటీనటులతో శస్త్రధారణ కంటర్‌లో నిర్మించబడుతున్న సాహసోపేతమైన ఈ చిత్రంలో దాంబే నటి అమిత, మనోహర్, ప్రభాకర్, రాజేశ్వరి మున్నగు ప్రముఖ తారలందరూ నటిస్తున్నారు. సరిగా 11 వ తేదీన షూటింగ్ ప్రారంభమైన ఈ చిత్రాన్ని షెడ్యూలు ప్రకారంగా డిసెంబరు 15 వ తేదీకల్లా పూర్తిచేసి, అతి త్వరలో విశాలాంధ్రంతటా విడుదల చేయనున్నారు నిర్మాత శ్రీ పిండి సుబ్బారావు సర్వసన్నాహాలతో సిద్ధమయ్యారు. అడవిలోని మనుషుల దుర్భరగతిని వగలు-పోరాటాలు, దగుకించే మెరుపు శృంగారం, వీరావేశాలు ఒకచేయి సంభ్రమాశ్చర్యాలు కలిగించే సన్నివేశాలు ఎన్నో నింపివున్న ఈ "అడవి మనుషులు" తెలుగు చిత్రం గాంధీలోపు, "పూనాపుణ్యం" నాదరణంలో ఒకేసారిగా రూపొందుతోంది. సరికొత్త పంథాలో నిర్మించబడుతున్న ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే దర్శకత్వం: జి. కె. మూర్తి, సంగీతం: సత్యం, కెమెరా: దేవరాజ్, కళ: కె. నాగేశ్వరరావు.

చిత్రసమీక్ష

"దిల్ దార్"

చదువు లేకపోయినా, సంస్కారం అత్యాధిక్యం ఉన్న ఓ వ్యవసాయదారుడు "దాంకె బాబు" (జితేంద్ర)ను పట్నంలో చదువుకున్న తన కూతురు నివ్వడానికి అంగీకరించడు గ్రామ ముఖియా. తన మీద మనసున్నప్పటికీ తండ్రికి భయపడి నోరు మెదపలేక పోయింది అరూతుడు. (నజీమా)

వాళ్ళమీద కోపంతో నజీమా కంటే అందమైన, చదువుకున్న అమ్మాయిని పెళ్ళి చేసుకుంటానని పట్నం వెళతాడు జితేంద్ర. పట్నంలో మేనమామతో ఇష్టంలేని పెళ్ళి జరిపించబోతుంటేపెళ్ళి పీటల పైనుండిపారిపోయివచ్చిన ఓ రేఖతో పరిచయమౌతుంది. పెళ్ళి చేసుకొని వాళ్ళింటికి వెళితే ఆమె మేనమామ రేఖను గదిలోపెట్టి జితేంద్రను పోలీసుల కప్పజెపుతారు.

రేఖ మేనమామ సంగ్రామ్‌సింగ్ (ప్రేమ్ చోప్రా) తన తండ్రిగా భావించిన హంతకుడే నని తల్లి తెలుపుతుంది. తర్వాత ప్రేమ్ చోప్రాను చిత్తు చేసి రేఖను మేలా దక్కించుకున్నాడన్నదే సురేష్ ప్రొడక్షన్స్‌వారి రంగుల హిందీ చిత్రం "దిల్‌దార్"

జితేంద్ర, ప్రేమ్‌చోప్రా, జగదీష్, నూతన తార నజీమాలు పాత్రోచితంగా సమర్థవంతంగా నటించారు. తెలుగు "సోగ్గాడు"లో జయసుధలాగే రేఖకూడా అతి సునాయాసంగా అందాల జల్లులు విరజిమ్ముతూ చలాకీగా నటించింది.

లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీత దర్శకత్వంలో కిశోర్‌కుమార్ ఆశాభోస్లే గళాల నుండి వెలువడిన గీతాలు మనోహరంగా వున్నాయి. అనేక తెలుగు హిట్ చిత్రాల నిర్మాత డి. రామానాయుడు నిర్మించిన ఈ చిత్రానికి కె. బాపయ్య దర్శకత్వం బాధ్యతను నిర్వహించారు. నవయుగ విడుదల.

—కుమార్

రేడియో

సోమవారం డిసెంబరు 12
శ 1899 *.* మార్గశీర్ష 21

హైదరాబాదు - ఎ

ప్రసారము-I

ఉ॥ 6.00 వందేమాతరం, 6.55 కాంతికిరణాలు, 7.45 చిత్రసీమ, 8.30 కె. హనుమంతప్ప వయోలిన్, 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము-II

11.30 ప్రాథమిక పాఠశాలలకు, 11.45 ఉన్నత పాఠశాలలకు, 12.40 చిత్రసీమ, 1.10 హిందీపాఠం, 2.10 ఉన్నత పాఠశాలలకు, 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము-III

5.30 కార్మికుల కార్యక్రమం, 8.00 మీరు కోరిన పాటలు, 9.30 నేతి శ్రీరామ శర్మ, డా॥ వి. గోవిందాచార్యులు గాన యుగళం, 10.30 ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము-I

ఉ॥ 5.55 వందేమాతరం, 6.55 కాంతి కిరణాలు, 7.15 ఫుల్ రేపిక, 7.45 చిత్రతరంగిణి, 8.30 ప్రయాగ లక్ష్మీకాంతమ్మ గానం, 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము-II

మ॥ 11.30 ప్రాథమిక పాఠశాలలకు, 11.45 ఉన్నత పాఠశాలలకు, 12.05 ప్రయాగ లక్ష్మీకాంతమ్మ గానం, 12.40 వెలుగుదారి, చిత్రతరంగిణి, 1.10 ఈ మాసపు పాట, 1.30 కల్పిత, 2.10 ఉన్నత పాఠశాలలకు 2.30 ప్రసార సమాప్తి

ప్రసారము-III

5.30 కార్మికుల కార్యక్రమం, 8.00 యువవాణి, 9.30 సంగీతశత (హైదరాబాదులో), 10.30 ప్రసార సమాప్తి.

యన్.టి.ఆర్-ఎ.ఎన్.ఆర్

ఆంధ్ర తుఫానుబాధితుల సహాయ నిధి

మానవసేవే మాధవసేవ

నిరాహారులై, నిరాశ్రయులై, నిరాధారులై, నిస్సహాయులై కష్టనష్టాలపాలైన సాటి తెలుగువారిని ఆదుకోడానికి

ఆంధ్రుల అభిమాన తారల భిక్షాయాత్ర సాంస్కృతిక కార్యక్రమాలు

డిసెంబర్ 14 తిరుపతి 15 కడప 16 కర్నూలు 17 హైదరాబాద్ 18 వరంగల్లు 19 ఖమ్మం 20 రాజమండ్రి 21 విశాఖపట్టణం 22 కాకినాడ

(పై కేంద్రాలలో ఉదయం నుంచి నిధి సేకరణ రాత్రి వేళల్లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు

సినిమాచాన్సు : (నాటిక) రచన: దాసరినారాయణరావు డాక్టర్ ఏ. నాగేశ్వరరావు, కుమారి జయసుధ, అల్లు రామలింగయ్య, కె. వి. చలం, మాడా వెంకటేశ్వరరావు.

ధ్వన్యనుకరణ : నేరెళ్ళ వేణుమాధవ్

లలితసంగీతం : సి. రామచంద్ర [బొంబాయి] 17-12-77నుండి

పోలీస్ వెంకటస్వామి : [నాటిక] రచన; గణేష్‌పాత్రో చలం, కాంచన, సి.హెచ్.కృష్ణమూర్తి, వీరభద్రరావు, తారాకృష్ణ, స్వాక్షిరంగారావు

నృత్య కార్యక్రమం : రాజసులోచన

సంగీత విభావరి : ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, వి. రామకృష్ణ, జి. విజయకుమార్, కుమారి రమణ వి. సుశీల [19 నుండి]

అమ్మాయి నీళ్లోసుకుంది : సూర్యకాంతం, చాయాదేవి.

ఏకపాత్రాభినయం : ధూళిపాళ.

శ్రీ కృష్ణతులాభారం : రచన : సముద్రాల జూనియర్. ఎస్. టి. రామారావు, జమున, జయప్రద, దీప, టి. ఎల్. కాంతారావు, పద్మనాభం, టి.చలపతిరావు, ఎస్.సాంబశివరావు, విజయభాను

ప్రవేశ రుసుము : రూ. 100/- 50/- 25/- 10/-

మిగతా వివరాలకు : స్థానిక కమిటీ సభ్యులను సంప్రతించగలరు.

ఎన్. టి రామారావు జయప్రద "మేలుకొలుపు"

'అడవి మనుషులు'లో మనోహర్, ప్రభాకర్, రాజేశ్వ